తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

## 58 ఏళ్ల అధోగతి VS 9 ఏళ్ల ప్రగతి

తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి.
ఇదంతా మనం కలసికట్టుగా సాధించుకున్నాం.



| 11 పర్యాయాలు అధికారంలో ఉన్న మిగతా పార్టీల పాలన ఫలితాలు - 2014లో | | 2 పర్యాయాల బీఆర్ఎస్ పాలన ఫలితాలు - 2023లో |
|---|---|---|
| 6 గం. | వ్యవసాయానికి విద్యుత్ సరఫరా | 24 గం. |
| 131 లక్షల ఎకరాలు | సాగు అవుతున్న భూమి | 268 లక్షల ఎకరాలు |
| 68 లక్షల టన్నులు | వరి ఉత్పత్తి | 3.5 కోట్ల టన్నులు |
| 150 లక్షల మెట్రిక్ టన్నులు | పంట ఉత్పత్తి | 362 లక్షల మెట్రిక్ టన్నులు |
| ₹1,24,104 | తలసరి ఆదాయం | ₹3,17,115 |
| ₹57,258 Cr. | ఐటి ఎగుమతులు | ₹2,41,275 Cr. |
| 3,23,396 | ఐటి ఉద్యోగాలు | 10,00,000 |
| 7,778 మెగా వాట్లు | విద్యుదుత్పత్తి | 18,567 మెగా వాట్లు |
| 41 | రిజర్వాయర్ల సంఖ్య | 157 |
| 6,762 కి.మీ. | రోడ్డు పొడవు (2 లేన్లు & 4 లేన్లు) | 13,214 కి.మీ. |
| 5 | వైద్య కళాశాలల సంఖ్య | 34 |
| 293 | ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్య | 1,022 |
| 18,400 | ఆసుపత్రులలో పడకల సంఖ్య | 68,000 |
| 92 | ప్రసూతి మరణాల రేటు | 43 |
| 39 | శిశు మరణాల రేటు | 21 |
| 13.18% | పేదరికంలో ఉన్న జనాభా | 5.8% |
| 967 | ఫ్లోరోసిస్ ప్రభావానికి గురైన ఆవాసాల సంఖ్య | సున్నా |

సాధించింది చాలా ఉంది
సాధించాల్సింది ఇంకా ఉంది

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

## కేసీఆర్ భరోసా

**రైతుబంధు**
ఎకరాకు ఏటా రూ.16,000కు పెంచబడుతుంది

**గ్యాస్ సిలిండర్**
అర్హులైన పేద కుటుంబాలకు రూ.400కే

**ఆసరా పింఛను**
నెలకు రూ.5,016కు పెంచబడుతుంది

**సౌభాగ్య లక్ష్మి**
పేద మహిళలకు నెలకు రూ.3,000

**అన్నపూర్ణ పథకం**
తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం

**కేసీఆర్ ఆరోగ్య రక్ష**
ఆరోగ్య భీమా కవరేజీ రూ.15 లక్షలకు పెంచబడుతుంది



సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మెగా రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీ హైదరాబాద్ రోడ్‌షో గ్రాండ్ సక్సెస్

## మూడు కిలోమీటర్ల మేర గంటన్నరపాటు సాగిన రోడ్‌షో
## అడుగడుగునా పూల వర్షం కురిపించిన అభిమానులు, బిజెపి కార్యకర్తలు
## ఎక్స్(ట్విట్టర్) వేదికగా ధన్యవాదాలు తెలిపిన మోడీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు వచ్చేసింది. మరికొన్ని గంటల్లో ప్రచార పర్వానికి తెరపడబోతోంది. దాంతో క్లైమాక్స్‌లో మెరుపులు మెరిపిస్తున్నారు నేతలు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరంలో సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి కాచిగూడ వరకు రెండుకిలోమీటర్ల మేర మెగా రోడ్‌షో నిర్వహించారు. కిలోమీటర్ల కొద్ది రోడ్‌షో చేస్తూ నగరంలోని చాలా ప్రాంతాలను చుట్టేశారు. నగరంలోని కీలక నియోజకవర్గాలైన ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల మీదుగా ఈ రోడ్‌షో సాగింది. ప్రధాని రోడ్‌షోకు జనం వేలాదిగా తరలివచ్చారు. రోడ్డుపొడవునా బారులు తీరినో మోదీ మోదీ', ' భారత్ మాతాకీ జై',' వందేమాతరం' అంటూ జేజేలు పలికారు. మోదీపై అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ డప్పులు, నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. చిక్కడపల్లి దారిపొడవునా ఉన్న చిన్నా, పెద్దా తేడా లేకుండా వేలాది మంది రోడ్‌షోను చూసేందుకు తరలివచ్చారు. ఈ రోడ్‌షో నగరంలోని ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి ప్రారంభమై నారాయణగూడ, వైఎంసిఏ, కాచిగూడలోని వీరసావర్కర్ విగ్రహం వరకు సాగింది. అనంతరం మోదీ ఎన్నికల ప్రచార రథం నుంచి దిగి వీర్‌సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోదీప్రచార వాహనంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఉన్నారు. గ్రేటర్ పరిధిలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో బిజెపి, జనసేన, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలఉు జనసమీకరణ చేశారు. ఇక మోదీ కాన్వాయి వెళ్లే దారి పొడవునా ప్రజలు బారులుతీరి నిల్చొని ఉండగా, 25 స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గ అభ్యర్థి ఉండి, మోదీ రోడ్‌షోకు తన మద్దతుదారులతో కలిసి స్వాగతం పలికారు. రోడ్డుకిరువైపు సందడి చేస్తూ కనిపించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధాని ముందుకు సాగారు.

### ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రధాని ధన్యవాదాలు

హైదరాబాద్ నగరం ఎల్లప్పుడు చాలా స్నేహపూర్వకంగా స్వాగతించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు రోడ్‌షోకు మినహాయింపు కాదు, ఈ రోజు రోడ్‌షోకు వచ్చిన అన్నివర్గాల ప్రజలకు కృతజ్ఞతలు అంటూ ట్వీట్ చేశారు.

---

తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే

# వరి ధాన్యానికి రూ.3,100 మద్దతు ధర

## అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ



మాట్లాడుతున్న అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ

**మెదక్ అర్బన్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే వరి ధాన్యానికి రూ.3,100 మద్దతు ధర చెల్లిస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ తెలంగాణలో పెట్రోల్ 110 రూపాయలు ఉండగా, అస్సాంలో 97 రూపాయలు మాత్రమే ఉందని, ఈ డబ్బులన్నీ కేసీఆర్ జేబులోకి వెళ్తున్నాయన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే రూ.100కు పెట్రోల్ ఇస్తామన్నారు. మహిళలకు 4 గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామన్నారు. ఇంట్లో బాలికలు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తామని, 20 ఏళ్లు నిండేసరికి రూ.20 లక్షలు వస్తాయన్నారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తామని, మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేస్తామన్నారు. మెదక్‌లోని వనదుర్గా మాతను సమయం లేని కారణంగా దర్శించుకోలేకపోయానని, మళ్లీ వచ్చినప్పుడు తప్పకుండా దర్శించుకుంటానన్నారు. అయోధ రామ మందిరం పూర్తి అయ్యాక తెలంగాణ ప్రభుత్వ ఖర్చులతో ప్రజలను దర్శింపజేస్తామన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధర రూ.3,100 ఇస్తామన్నారు. మెదక్ బీజేపీ అభ్యర్థి పంజా విజయ్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు నల్లాల విజయ్, నాయిని ప్రసాద్, నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# డిసెంబర్ 3 తర్వాత కెసిఆర్ సర్కార్ అదృశ్యం

## ● అవినీతిపరులను జైలుకు పంపుతాం ● బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే ● మానుకోట సభలో ప్రధాని మోడీ



మానుకోట సభలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:** కెసిఅర్ ప్రభుత్వంను ప్రజలు ఏ మాత్రం భరించే స్థితిలో లేరని ఈ ప్రభుత్వంను విసిరి పారేయడానికి సిద్దంగా ఉన్నారని డిసెంబరు 3తర్వాత ఈ ప్రభుత్వం కనపడదని ప్రదాని నరేంద్ర మోడి అన్నారు.సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ప్రదాని మాట్లాడుతూ తెలంగాణాను కాంగ్రెస్ బిఅర్ఎస్ కూడబలుకొని నాశం చేశారని తెలంగాణ ప్రజలు ఒకరోగాన్ని తగ్గించుకోవడం కోసం మరోరోగాన్ని తెచ్చుకోరని ఇది తెలంగాణ ప్రజల్లో కన్పిస్తుందని అందుకే ఈసారి ప్రజలు తెలంగాణాలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నారని నాకు నమ్మకం కూడా ఉందని అన్నారు.బిజెపి అదికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బిసి సియంను చేస్తామని అదేవిదంగా అన్నివర్గాలకు అన్నిప్రాంతాలకు మంత్రి వర్గంలో ప్రదాన్యత ఇస్తామని తెలిపారు. మెదటి సారి తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అన్నారు.అవినీతి చేసిన బిఅర్ఎస్ నేతలను జైలుకు పంపడం ఖామని అయితే తెంలగాణాలో బిజెపి ప్రభుత్వం వచ్చినవెంటనే కెసిఅర్ కుటుంబంను ఇరిగేషన్ కుంభకోణంలో భూమాఫీయాలో ఎడ్యూకేషన్‌లో పేపర్‌లీకులో అవినీతి చేసినవారందని విడిచిపెట్టమని అందుకు ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని కోరారు.బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈరెండు పార్టీలు మతరాజకీయాలు చేస్తూ అవినీతికి పాల్పడూతూ శాంతి భద్రలను నాశనం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలపట్ల ప్రజలు జాగురతతో ఉండాలని కోరారు.ఈరెండు పార్టీలు దళితులను బిసిలనుమోసం చేశారని అన్నారు. బిజెపి వనజాతి గౌరవం కోసం .స్వాతంత్ర సమరయోదుల కోసం రాంజీ,గోండు కొమరం బీమ్‌ల మ్యూజియంలను హైదరాబాద్‌లో తయారు అవుతందని సమ్మక్క సారలమ్మ సేడారం జాతరను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడం కోసం ములుగులో గిరిజన యూవర్సి టికి సమ్మక్క సారలమ్మ పేరును ఏర్పాటు చేశానని తెలిపారు. మాదిగ సముదాయం పట్ల అన్యాయం జరిగిందని దీనిని తాముగుర్తించామని అందుకే ప్రభుత్వం ఒక కమిటినీ ఏర్పాచేసిందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన పక్రియ పడుస్తుందని సామాజిక న్యాయం బిజెపితోనే సాద్యమన్నారు.సన్న చిన్నకారు రైతులకు నేరుగా తమ ప్రభుత్వం వారిఖాతాలోనే జమచేస్తుందన్నారు. పెట్రోలు డిజిల్ అహారదరలు పెరగినా ప్రజలమేలుకోసం తమ ప్రభుత్వం దరలను తగ్గించిందని యూరియాకు సంబందించి కూడా 300వందలు తగ్గించామన్నారు.కాని రాష్ట్రంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదని దీన్ని బట్టె అర్ధంచేనుకోచ్చు. ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఏలాంటి ప్రేమ ఉందో అర్దం చేసుకోచ్చు. నీళ్ల ,నిదులు ,నియామకాల విషయంలో మోసం చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఇవ్వాలని అప్పుడే న్యాయం జరుతుందని అబివృద్ది జరుతుంది పెట్టుబడులు వస్తాయి గ్రామాలు పట్టణాలు అబివృద్ది చెందుతాయి. ఆధునిక మౌళిక వసతులు కల్పించ బడుతాయి. మోస పోతే గోసపడు తరు. తెలంగాణ ప్రజలు ఈసారి బిజెపిని గెలిపించడం కోసం సిద్దంగా ఉన్నారనే దీమాను వ్యక్తం చేశారు, మానుకోటలో బిజెపి అభ్యర్థు లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు మోడి మాట్లాడటానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్ది హుస్సేన్‌నాయక్ మాట్లాడారు.ఈ సభకు ప్రజలు బారిగా తరలిరావడంతో బిజెపి నేతల్లో అనందం కనిపించింది.

---

# బిఆర్ఎస్ పార్టీకి మజ్లిస్ సంపూర్ణ మద్దతు

## హైదారాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త :** మైనార్టీల అభ్యున్నతి కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మజ్లిస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మజ్లిస్ అధినేత హైదారాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అసదుద్దీన్ ఓవైసి మాట్లాడుతూ.. త్వరలో పహాడి షరీఫ్‌లో ఐటి పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో ముస్లింలు 22780 మందికి మజ్లిస్ పార్టీ బిఆర్ఎస్‌తో కలిసి నూట అరువై రెండు కోట్ల ఇరువై లక్షల రూపాయలు మంజూ రు చేయించామన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలో మైనార్టీ విద్యార్థులు పీజురియంబర్స్ మెంట్, 6740లకు రెండున్నరా కోట్లు, 5585 విద్యార్థులకు స్కాలర్‌షిఫ్ కోసం రూ.6కోట్ల47 లక్షల, మంజూరు చేయించామన్నారు.

---

# పదేళ్ల పాలనలో బాగుపడింది కెసిఆర్ కుటుంబమే

## ఢిల్లీ లిక్కర్ కేసు పూర్తి కాలేదు.. కవితసహా అందరికి శిక్ష తప్పదు

## కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్



రోడ్డుషోలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఅర్ పాలన అవినీతి కూరుకు పోయిందని..రాష్ట్రంలో ఒక్కటే కుటుంబం బాగుపడిందని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం అయన రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఓ పక్క కెసిఅర్ మరో పక్కా మంత్రి హరీష్‌రావు దోచుకుతిన్నారని అరోపించారు. ఢిల్లీ లిక్కర్ కేసు పూర్తి కాలేదని కేసుతో సంబంధం ఉన్న అందరికి కవిత శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని పేదలకు తీరని మోసం చేసిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్కారు పూర్తిగా అవినీతికి పాల్పడిందన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన పథకాల్లో సైతం పూర్తిగా అవినీతి కూరుకు పోయిందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి నాయకుడే సిఎం అవుతారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట బిజెపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్యోగాలు ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు

## మార్పు కోసమే ప్రజలు ఓటేయబోతున్నారు

## సహకరించకపోగా రాజస్థాన్ సర్కారును ఇబ్బంది పెట్టిన కేంద్రం: కాంగ్రెస్ జాతీయనేత సచిన్‌పైలట్



సోమవారం గాంధీభవన్ మెట్లపై కూర్చొని విద్యార్థులు, నిరుద్యోగులతో చర్చావేదిక నిర్వహిస్తున్న కాంగ్రెస్ జాతీయ నేత సచిన్ పైలట్

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని ఇంటికో ఉద్యోగం అని ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని నిరుద్యోగభృతి హామి ఆచరణలో పెట్టలేదని కెసిఆర్ కుటుంబపై ప్రజలకు విశ్వాసం లేకుండా పోయిందని కాంగ్రెస్ జాతీయనాయకులు రాజస్థాన్ ఎమ్మెల్యే సచిన్‌పైలట్ అన్నారు. సోమవారం గాంధీభవన్ మెట్లపై కూర్చొని విద్యార్థులతో నిరుద్యోగులతో జాతీయ విద్యార్థి నాయకులు కన్నయ్యకుమార్,ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బలమూరి వెంకట్ తో కలిసి సచిన్ పైలట్ చర్చావేదిక నిర్వహించారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపరిచిన గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని సచిన్ భరోసా ఇచ్చారు. తెలంగాణలో యువత కాంగ్రెస్ పట్టంకట్టేందుకు సన్నద్ధమైనప్పుడే ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అర్థమైందని అన్నారు. రాహుల్,ప్రియాంక, మల్లికార్జున ఖర్గే పర్యటనలకు మంచి స్పందన తెలంగాణ ప్రజల నుంచి వస్తున్నది.కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. నిరుద్యోగం పెరిగింది. ప్రజల ఆత్మగౌరవంకు భంగం కలిగించాడు కెసిఆర్. ప్రజలు ఇక దొరల గడిల పాలన వద్దని భావిస్తున్నారు. కర్నాటక విజయం తెలంగాణ కార్యకర్తలకు మంచి ప్రేరణ ఇచ్చింది. దీనికి ముందు రాహుల్ భారత్ జోడో యాత్రతో తెలంగాణ ప్రజలలో నిద్రాణంగా ప్రభుత్వపై ఉన్న ఆవేశంను తట్టిలేపారు. చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. 30వతేదిలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటువేయాలని కోరారు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని అభ్యర్థించారు. మార్పుకోసం ఓటు వేయాలని ఓట్‌ఫర్ చేంజ్ అని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌కు తెలంగాణలో ప్రభుత్వంఏర్పాటుకు ప్రజలు బహుమతి ఇవ్వాలని కోరారు.

---

# ప్రధాని మోడీ రోడ్‌షో ఎఫెక్ట్..

# నగరంలో పలుచోట్ల వాహనాల మళ్లింపు.. భారీగా ట్రాఫిక్‌జాం

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోది సోమవారం సాయంత్రం నగరంలోని ఆర్టీసీ చౌరస్తా నుంచి కాచిగూడ చౌరస్తా వరకు నిర్వహించిన రోడ్ షో కారణంగా పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ప్రధాని నరేంద్ర మోది సహా బిజెపి ప్రముఖు లు పాల్గొన్న ఈ సభకు వేల సంఖ్యలో ప్రజలు తరలిరాగా ఈ నేపథ్యంలో పోలీసులు ఉత్తర, మధ్య మండలాలలో ట్రాఫిక్ ఆంక్షలు



విధించి వాహనాలను ఇతర మా ర్గాలలో మ ళ్లించారు. ఇదే సమయంలో మోది రోడ్ షో కోసం వచ్చిన బిజెపి నాయకులు, ఆయా ప్రాంతాల ప్రజల వాహనాలు రహదారులపై అడ్డదిడ్డంగా ఆపేయడం తో అనేక చోట్ల తీవ్ర ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ నరకాన్ని తలపించింది. ట్రాఫిక్ జాంను నివారించేందుకు పోలీసులు తమ వం తు ప్రయత్నాలు చేసినా ఒకేసారి, ఒకే సమయంలో వందల సంఖ్యలో వాహనాలు రోడ్లపై నుంచి పార్కింగ్ కేంద్రాలకు తరలించడం వారికి కూడా కష్టంగా మారింది. దీంతో ట్రాఫిక్ జాం నగరంలోని ఇతర మార్గాలపైనా తీవ్ర ప్రభావం చూపింది.

హైదరాబాద్ వాసులకు మరోసారి ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోది నగరంలో రోడ్ షో నిర్వహించగా దీని కారణంగా ప లుచోట్ల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి ఆయా ప్రాంతాలలోని సాధారణ ట్రాఫిక్‌ను ఇతర మార్గాల గుండా మళ్లించారు. కాగా ఈ రోడ్ షోకు భారీ సంఖ్యలో జన ం వస్తారని, వందల సంఖ్యలో వాహనాలు వస్తాయని తెలిసినా కూడా పోలీసు శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయక పోవడంతో వాహనదారులు నానాయాతనకు గురయా ్యరు. మోది రోడ్ షో కోసం మధ్యాహ్నం మూడు గంటల నుండే ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. తెలుగు తల్లి ఫ్లై ఓవర్ నుంచి ఇందిరా పార్క్ మార్గాన్ని మూసి వే యగా ఈ మార్గంలో వెళ్లే వాహనాలను లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి గోషాల వైపు మళ్లించారు. దీంతో తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై వేల సంఖ్యలో వాహనాలు నిలిచి పో వడం, ఇదే సమయంలో ఇందిరా పార్క్ నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు వచ్చే వాహనాల సంఖ్య కూడా భారీగా వుండడంతో రెండు వైపుల నుంచి వచ్చిన వాహనా లను లోయర్ ట్యాంక్‌బండ్ మార్గంలో మళ్లించడంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. గోషాల మార్గంతో పాటు ఇందిరా పార్క్ మార్గం కూడా వాహ నాలతో నిండిపోవడంతో ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులో పడింది.

మరోవైపు మోది రోడ్ షో నేపథ్యంలో ఆర్టీసీ చౌరస్తా నుంచి కాచిగూడ చౌరస్తా వరకు గల మార్గాన్ని పోలీసులు మధ్యాహ్నం నుంచే దిగ్బంధించడంతో ఈ మార్గాలకు రెండు వైపుల వున్న వారు బయటకు వెళ్లలేక పోయారు. ఆర్టీసీ చౌరస్తా, కాచి గూడ చౌరస్తాలకు దూరంగా వున్న ప్రాంతాలలోనూ మోది రోడ్ షో సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో అక్కడి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు లోన య్యారు. ఇక మోది రోడ్ షోకు వచ్చిన వారు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపివేయడంతో మొదలైన ట్రాఫిక్ కష్టాలు అంతకంతకూ తీవ్రమై వాహనదారుల కు ప్రత్యక్ష నరకాన్ని చూపాయి. పోలీసులు తెలిపిన దాని ప్రకారం రోడ్ షోక్‌కు వచ్చిన వారు తమ వాహనాలను వారికి సూచించిన ప్రాంతాలలోనే ఆపాల్సి వున్నా అ లా జరగలేదు. వందల సంఖ్యలో వాహనాలు ఏకకాలంలో రహదారులపై రెండు నుంచి మూడేసి లేన్లలో ఆపడంతో సాధారణ ట్రాఫిక్ ముందుకు కదలలేక పోయాయి . దీంతో ట్రాఫిక్ గజిబిజిగా మారింది. దీని కారణంగా లిబర్టి నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళ్లే మార్గం, గన్‌ఫౌండ్రీ వద్ద రెండు వైపుల వున్న మార్గాలు ట్రాఫిక్ జాం లో చిక్కుకున్నాయి. ఇదే సమయంలో లక్డికాపూల్ నుంచి ట్యాంక్‌బండ్ వెళ్లే మార్గం, ఖైరతాబాద్ వెళ్లే మార్గం, ట్యాంక్‌బండ్ నుంచి లిబర్టి నుంచి చిక్కడపల్లి వెళ్లే మా ర్గం, అబిడ్స్ నాంపల్లి మార్గాలలోనూ ట్రాఫిక్ ఇక్కట్లు తప్పలేదు. ట్రాఫిక్ జాంల కారణంగా వాహనదారుల ఇబ్బందులు ఇలావుంటే ఈ మార్గాల లో వెళ్లిన ఆర్టీసీ బ స్సులు గంటల తరబడి ఆలస్యంగా ప్రయాణాలను సాగించాయి. ట్రాఫిక్ జాంల కార ణంగా కొందరు వాహనదారులు తమ వాహనాలను సమీపంలోని మెట్రో లేదా ప్రైవేటు స్థలాలలో పార్క్ చేసి మెట్రో రైళ్లలో ప్రయాణాలు సాగించారు.

---

# తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## అవినీతి అక్రమాల కెసిఆర్ పాలనపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపాటు

**శివ్వంపేట, నవంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కేసీఆర్ పాలన అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని, 5 లక్షల 60 వేల కోట్ల అప్పులు చేసి ప్రజానికాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలువున మోసం చేస్తున్నారని అఃల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తరపున మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ శివారులో సోమవారం కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లు కేసీఆర్ దోచుకున్నారని ఆయన గుర్తు చేశారు. అటు దేశంలో నరేంద్ర మోడీ, ఇక్కడ తెలంగాణలో కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేయలేక నిరుద్యోగలను నమ్మిస్తూ పాలన సాగిస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. తెలంగాణలో ముఖ్య పరిశ్రమలైన బీహెచ్‌ఈఎల్, డీఆర్‌డీఏ వంటి అనేక పెద్ద పరిశ్రమలను తీసుకువచ్చింది ఇందిరాగాంధీ ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు దళితులను సీఎం చేస్తానని అంటూనే ఎన్నికలు ముగిశాక ముఖ్యమంత్రి కుర్చీలో కేసీఆర్ కూర్చోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రోజూ ప్రతిక్షణం అబద్ధాలు చెబుతూనే ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు కాలం గడుపుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా ఇందిరా గాంధీ కుటుంబానికి మంచి గుర్తింపు ఇచ్చిందని, ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా గెలుపొందిన విషయాన్ని ఖర్గే గుర్తు చేశారు. నేడు సోనియా గాంధీ కృషి వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ప్రజానికం ఈ విషయాన్ని గమనించి మళ్లీ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే తేవాలని, అప్పుడే ఇక్కడి ప్రాంతాలన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఖర్గే అన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు భూములు పంచితే బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రభుత్వం భూములను లాక్కుటుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకులు, పరీక్షల రద్దుతో తెలంగాణ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఖర్గే అన్నారు. కార్యక్రమంలో రాయ్‌పూర్ ఎమ్మెల్యే వికాస్ ఉపాధ్యాయ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా వంశీచంద్‌రెడ్డి, సోమన్నగారి రవీందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50

आर बी - आय ओ एस
RB - IOS
RESERVE BANK OF INDIA



## రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మ్యాన్ స్కీమ్

ఫిర్యాదు చేసేందుకు
**https://cms.rbi.org.in**
సందర్శించండి

## ఆర్‌బీఐ నియంత్రిత సంస్థలపై చేసే ఫిర్యాదుల పరిష్కారానికి ఏకైక సదుపాయం

ఆర్‌బీఐ ద్వారా నియంత్రించబడే బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు/క్రెడిట్ సమాచారం కంపెనీలు/చెల్లింపు వ్యవస్థలో పాల్గొనేవారి ద్వారా 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కారం జరగకపోయినా లేదా సంతృప్తికరమైన పరిష్కారం అందకపోయినా, వారి గురించి ఆర్‌బీఐ న్యాయాధికారికి (అంబుడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు


మినహాయింపు జాబితాలో ఉన్న వాటిపై తప్ప, అందించబడే సేవలలో లోపాల గురించి అన్ని ఫిర్యాదులు విచారించబడతాయి

ఫిర్యాదులను https://cms.rbi.org.in పై ఆన్‌లైన్ లేదా తపాలా ద్వారా కేంద్రీకృత స్వీకరణ మరియు ప్రవర్తనం కేంద్రం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), చండీగఢ్ -160017 కి నివేదించండి

ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థలో మీ ఫిర్యాదు యొక్క స్థితిని తెలుసుకోవచ్చు (https://cms.rbi.org.in)

**14448** కి కాల్ చేయండి, మరిన్ని వివరాల కొరకు.

మా యొక్క సమయాలు: జాతీయ సెలవు రోజులలో తప్ప వారంలో పని రోజులలో:
- ఉ 8:00 నుండి రా 10:00 వరకు, ఆంగ్లం మరియు హిందీ కోసం
- ఉ 9:30 నుండి సా 5:15 వరకు, 10 ప్రాంతీయ భాషల కోసం (అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పంజాబీ, తమిళం మరియు తెలుగు)




జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in** సందర్శించండి/
అభిప్రాయాలను తెలియజేయడానికి **rbikehtahai@rbi.org.in** కి వ్రాయండి

వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడడం కష్టం.

- బాల్జాక్

# విషమిస్తున్న విషసంస్కృతి!


ఆటపాటల్లో, విద్య, వైద్య, సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్ట లు సంపాదించింది. భారత్‌ను ప్రపంచ పటం లో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతో షిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. దేశంలో ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్ర యాలు, అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశప్రతిష్టను మంటగలుపుతున్నాయనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. అందులోనూ ఇటీవల పట్టుబడు తున్న భారీస్థాయి మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థుల, మరికొందరు సినీ, రాజకీయ ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈవ్యాపారం లో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్న ప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తు న్నాయి. అయితే సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించ లేకపోతున్నట్లు చెబుతున్నారు. మానవ సమాజాన్ని కాటే స్తున్న ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు. మరొకపక్క గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లో భారీగా జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, చెరస్ వంటి మాదకద్రవ్యాల వినియో గం అదుపు లేకుండా పెరిగిపోతున్నది. గతంలో ఎక్కడో మూలనో, సందు గొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తి పోయేవారు. పట్టుబడితే జీవిత కాలం జైలులోనే ముగిసి పోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం చట్టంలో లొసుగులతో తప్పించుకోవడంసుల భం అనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందారులను పెంచుకుంటున్నారు. ఈవ్యాపారం బాగా లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశి స్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతు న్నది యువతీయువకులే. అందులోనూ మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమా జంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ మద్యం, మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని పాలకులు నిరోధించడంలో విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ఈ అనర్థాలన్నింటికి మూలం మద్యం అనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యాదాయమే మహా ప్రసాదంగా మారిపోయింది. యేడాది యేడాదికి పెంచుకుంటూపోతున్నారు. సమాజం ఏమైనా ప్రజారోగ్యం ఏమైనా తమకేమి అన్నట్లు ఆదాయమే లక్ష్యంగా ప్రభు త్వాలు దిగజారిపోయాయి. మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకుంటున్నారు. దీంట్లో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకునేందుకు కొందరు వ్యాపా రులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు విని యోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగ రాల్లో రష్యా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల నుంచి అంద మైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధ నగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మద్యం, మాదకద్రవ్యా ల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. గతవారంలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశంజిల్లాలో ఒక మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఏర్పడిన వివా దం ఎంతటి తీవ్ర పరిస్థితులకు దారితీసిందో చూస్తుంటే ఆవేదన కలగకతప్పదు. మెడిసిన్ లాంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసు కున్న విడియోను టీవీల్లో చూసినవారంతా విస్తుపోతున్నా రు. అక్కడే కాదు ఆతర్వాత కర్నూలు జిల్లాలో ఒక కాలేజీ లో విద్యార్థుల వద్ద మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇక నక్షత్రాల హోటళ్లలో, క్లబ్‌ల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొ నడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరి కత అనిభావించి అందులో మునిగితేలుతున్నారు. పండు గల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్టగా చెప్పొచ్చు. మొత్తం మీద ఇదే మనసంస్కృతిగా భావించేదురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలుదాటి క్రమేపీ జిల్లాలు, మండలాలు, చివరకు గ్రామాలకుకూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం సోకుతుంది. గ్రామీణ జనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మనసంస్కృతి, సంప్ర దాయాలు నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. వాటి స్థానంలో డిస్కో, కేబరే, క్లబ్, రికార్డు డాన్సులు ప్రత్యక్ష మవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసు కుంటుండడంతో యువత బలైపోతున్నది. తెలుగు రాష్ట్రా ల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంస్కృతి అంతకంతకు మించిపోతున్నది. మరొకపక్క లైంగిక నేరాలు పెరిగిపో తున్నాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యల్లో సెక్సు వల్‌కు సంబంధించిన నేరాలు అధికశాతం ఉన్నట్లు పోలీ సుల రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలు పెరగడానికి ఈ విషసంస్కృతి కూడా ఒకకారణమని అధికారులుకూడా అంగీకరిస్తున్నారు. ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధా వులు నడుం కట్టాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### నాయకులు సర్దుకుపోవాలి

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు, అసమ్మతి అసంతృప్తి, అవగాహనారాహిత్యం వంటివిఎక్కువగా ఉంటాయి. ఎన్నికల్లో విజయం సాధించిపార్టీ అధికారంలోకివస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్టుకోవటం వలనఇవన్ని మరింత ఎక్కువ అవుతాయి. ఈకారణంగా ప్రభుత్వాలు కూడా పతనమవుతుం టాయి. ఆ మధ్య కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్‌రాష్ట్రాలలో అదే జరిగింది. అయితే తెలంగాణలో అలాజరగకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రం లో ఒకవేళ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్లాడుకోవడం, అసమ్మతినిరాజేయటం, అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేయడం వంటి పనులకు స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ఎవరైనా వారికి మద్దతు పలికి పాలనలో వారికి సహకారం అందించాలి. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాల ను పకడ్బందిగా అమలు చేయాలి. అవినీతికి తావులేని స్వచ్ఛ మైన పాలన అందించాలి. అలాఅయితేనే బట్టి విక్రమార్క చేసిన పాదయాత్రకి, రేవంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై చేసిన పోరాటాలకి, కొనుగోలు వ్యూహాలకు, కార్యకర్తలు పడ్డ శ్రమకి తగిన ఫలితం లభించినట్టు అవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### తారుమారైన అంచనాలు

భారత్ క్రికెట్ జట్టు 1983, 2011 వరల్డ్ కప్ మ్యాచ్‌లనే కాకుండా ఇంకా చాలా వన్డే మ్యాచ్‌లను శనివారం తేదీల్లో ఆడి గెలిచింది. టీమ్ ఇండియాకి శనివారం అచ్చొచ్చినరోజు. 2023 వరల్డ్ కప్‌ఫైనల్ మ్యాచ్‌ను కూడా శనివారం నిర్వహించి ఉంటే బాగుండేది. శనివారం సెంటిమెంట్‌తో భారత జట్టు వరల్డ్ కప్‌ను కచ్చితంగా గెలుచుకుని ఉండేది. అది జరగలేదు. టీమ్ ఇండియా కోట్లాది మంది భారతీయులను తీవ్ర నిరాశకు గురి చేసింది. స్వదేశంలో అదీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న మైదా నంలో టీమ్ ఇండియా ఓడిపోయింది. వరల్డ్‌కప్ ప్రారంభానికి చాలాముందునుంచే ఈమెగా టోర్నమెంటు విజేతలం మనమే వరల్డ్‌కప్ మనదే అంటూ ఎంతో నమ్మకంతో చెప్పుకుంటూ వచ్చారు. అయితే చివరికి ఏమైంది అంచనాలు తప్పయ్యాయి.

-మిథునం, హైదరాబాద్

### విచ్చలవిడిగా వీధికుక్కలు

విచ్చలవిడిగా వీధి కుక్కలు పట్టణాల్లో, గ్రామాల్లో విస్తరిం చి ఉన్నాయి. కావున వెంటనే అధికారులు, ప్రభుత్వం వాటిపై చర్యలుతీసుకోవాలి. పెద్దవాళ్లు, చిన్నపిల్లలు స్కూల్ నుండి వచ్చే వాళ్లకు చాలా భయంగా మారింది. కుక్కలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్ధిపేటజిల్లా

### మద్దతుగా నిలవాలి

భారత రాజ్యాంగం ప్రకారం 25 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా సరేఎన్నికల్ల పోటీ చేయవచ్చు. కానీ ఇప్పుడున్న సమా జంలో డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయడం కష్టం. అందువల్ల యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఒకవేళ స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిపై కొంత మంది రాజకీయ నాయకులు వారికున్న అధికారమదంతో దాడులు చేయించడం, వేధింపులకు గురి చేయడం వంటి నీచమైన పను లు చేస్తున్నారు. ప్రస్తుతమున్న అసమర్థ రాజకీయ నాయకుల పనితీరుకు ఇది నిదర్శనం. ఇందుకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న శిరీష అనే అమ్మాయే ఇందుకుఉదాహరణ. ప్రస్తుతం తనుఇలాంటి వేధింపులనే ఎదు ర్కొంటోంది. అందరి నాయకులవలె ఎన్నికల్లో గెలవడానికి అడ్డ దారులు తొక్కి, కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా ప్రజలు ఇచ్చి చందాలతో ఎన్నికల ప్రచారం చేస్తూ నేటి యువతికి ఆదర్శంగా నిలుస్తోంది. అసలు తను గెలుస్తుందో లేదో తనకే తెలీదు. కానీ ప్రచారంలో ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ వస్తుం డడంతో ఇతర పార్టీల అభ్యర్థులు తనకి అడ్డంకులు సృష్టిస్తు న్నారు. రాజకీయం అనేది వారసత్వం కాదు. అది పౌరసత్వం అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆశపోతుల ఆరాటం

అసెంబ్లీ ఎన్నికల్లో కాకుంటె లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందు కు అవకాశాలు ఉంటాయి. కాని అవకాశాల కోసం ఎవరూ ఎదు రు చూడడంలేదు. తమకంత ఓపిక లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నా రు. టికెట్ ఇవ్వలేదని తెలిసిన వెంటనే కోపోద్రేక్తులు అవుతు న్నారు. సొంత పార్టీ వారినే తిడుతూ నిన్నమొన్నటి వరకు విమర్శించిన పార్టీలోకి వెళ్లి చేరుతున్నారు. వీరు నిజంగా పార్టీ విధేయులై ఉంటే ఇలా ఎప్పటికీ చేయరు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ గెలుపుకోసం పనిచేస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కబ్జాలను అరికట్టండి

గత కొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటు న్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేప డుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహ దారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నా రు. స్థానిక అధికారులు సర్వేచేసి ఆక్రమణలను తొలగించా లి. భూ కబ్జాలు చేసి స్థిరనివాసం ఏర్పర్చుకుంటున్నవారిని కఠినంగా శిక్షించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తగ్గిపోతున్న గుణాత్మక రాజకీయాలు!

*నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.*

**డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్**

తెలంగాణలో నేటి పరిస్థితుల్లో రాజకీయాలు అనేక మలుపులకు దారి తీస్తున్నాయి. ఎందుకంటే 1980-90 సంవత్సరాలలో రాజకీయాలు చాలా గుణత్మాకంగా ఉన్నా యి. కానీ ఇప్పుడు అవి గుణాత్మకంగా కంటే 'పరిమాణాత్మకంగా' మారుతున్నటువంటి తరుణం నేడు కనిపిస్తుంది. సమాజమే దేవా లయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం నుండి ప్రజలు ఎన్నికలకు వాడుకునే ఓటు బ్యాంకుగా మారుతున్నటువంటి రాజకీయాలు నేడు తెలంగాణలో చూస్తున్నాం. రాజకీయాలంటే డబ్బు, మద్యం, పలు ప్రలోభాలకు గురి చేయడం, అమలు చేయని వాగ్దానాలు, హామీలు ఇవ్వడం, అవసరాల కోసం పార్టీలు మారడం వారి గెలు పుకై మరొక పార్టీని నిందించడం, కుల, మతాల విద్వేషాలను రెచ్చ గొట్టడం, అవసరమైనప్పుడు వాటిని మచ్చిక చేసుకోవడం లాంటి అనేక అంశాలు నేడు రాజకీయాల్లో చూస్తున్నాం. కానీ ఇలాంటి రాజకీయాలు దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రయోజనాలను ఇవ్వవు. సమాజంలో ఉన్నటువంటి నేటి యువత వీటిని గమనిస్తూ రాజ కీయాలు అంటే ఇదే అనే సందేహంలో కూడా ఉండే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ లాంటి రాష్ట్రంలో గత పదేళ్లలో జరుగుతున్నటువంటి రాజకీయాలు అనేక పరిణామాలకు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా గుణాత్మక రాజకీయాలు తెలంగాణలో తగ్గిపోతున్నాయని ప్రజలలో నేడు చర్చ జరుగు తుంది. సాధారణంగా చాలా కాలం నుండి రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎక్కువ శాతం మంది నేరచరిత నేపథ్యం ఉన్న అభ్యర్థులకు పార్టీలు టికెట్స్ కేటాయిస్తున్నాయి. ఇటీవల 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' ప్రకటించినటువంటి నివేదిక ప్రకారం 119 నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం ఈ నాలుగు పార్టీల నుండి మొత్తం 360 మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారిలో 226మందికి నేరచరిత్ర ఉంది అని పేర్కొన్నారు. బిఆర్ ఎస్‌లో 50 మందిపై 120కేసులు నమోదు అయితే, కాంగ్రెస్ పార్టీలో 84 మందిపై 540 కేసులు, బిజెపిలో 78 మందిపై 549 కేసులు, ఎంఐఎంలో ఆరుగురుపై 11 కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే నేరచరిత్ర ఉన్న అభ్యర్థులకు టికెట్లు ఇవ్వ డం వల్ల ప్రజల్లో నాయకులపై పార్టీలపై విశ్వాసం తగ్గిపోయే అవ కాశం ఉంది. సమాజంలో ఉన్న ప్రజలకు యువతకు పార్టీలపై అభ్యర్థులపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి రాజకీయ పార్టీలు మంచి అభ్యర్థులను తమ అభ్యర్థులుగా ప్రకటిస్తే మంచిదని ప్రజలు చాలారోజుల నుంచి అభిప్రాయపడు తున్నారు. ఎన్నికలంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం అని పోటీ చేయడానికి అభ్యర్థులలో లక్షల్లో కాకుండా కోట్లలో ఆదాయం ఆస్తులు ఉండాలనే భావన నేటి యువతలో, ప్రజల్లో కూడా ప్రస్తుత పార్టీలు ఒక అభిప్రాయాన్ని ఏర్పరుస్తున్నాయి. ఎందు కంటే ఒకప్పుడు తక్కువ ఖర్చుతో పోటీచేసి అభ్యర్థి గుణగణాలు, వెనుక ఉన్న పార్టీ బట్టి గెలిచేవారు. కానీ ఇప్పుడు ఓటర్లకు డబ్బు, మద్యం, పలు, అవసరాలు తీర్చి ఓటు బ్యాంకులు సాధించుకోవాలని పలు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి ఎన్నికల్లో ఖర్చుచేసే డబ్బు కూడా విపరీతంగా పెరిగింది. ముఖ్యం గా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ఒక ఎమ్మెల్యే కావడానికి లక్షల్లో మాత్రమే ఖర్చుచేస్తే సరిపోతుంది. కానీ తెలం గాణ లాంటి రాష్ట్రంలో లక్షల్లో ఖర్చు చేసినా కనీసం కార్పొరేట్ కూడా అవ్వలేరని ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఈపరిస్థితి ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఈ మధ్య కాలంలో ఎన్నికల సంఘం ఐదురాష్ట్రాలు ఎన్నికల కోడ్ సందర్భం గా తనిఖీల్లో విలువైన వస్తువులు, నగదు, మద్యం, డ్రగ్స్, ఆభరణ ాలు స్వాధీనం చేసినట్టు పేర్కొంది. అందులో అత్యధికంగా తెలం



గాణలోనే దాదాపు 659 కోట్ల నగదును పట్టుకున్నారని తెలి సింది. అంటే దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పట్టుకున్న నగదు కానీ, ఖర్చుపెట్టే డబ్బు కానీ ఎక్కువ ఉందని అర్థమవుతుంది. ఇలా కొనసాగితే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకుండాపోతుంది. ప్రజాస్వామ్యంలో సాధా రణ మనిషి కూడా పోటీ చేసేస్థాయికి ఎదిగినప్పుడే ఆ రాజకీ యాలు గుణాత్మకంగా సాగినట్టుకానీ ఆ పరిస్థితులు నేడు తెలం గాణలో కనిపించడం లేదు. అమలు కానీ హామీలు, వాగ్దానాలు ఈ మధ్య అన్నిపార్టీలు ఒక పార్టీనిచూసి మరొకటి ప్రజలకు అధికా రంలోకి వస్తే అమలు కానీ ఉచిత హామీలు, వాగ్దానాలు చేస్తూ ప్రజలను సోమరులుగా చేసే తప్పుడు హామీలను కూడా ఇస్తున్నా యి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, దేశఆర్థిక, సామాజిక పరిస్థితులను మార్చడానికి కావలసినటువంటి కొన్ని పథకాలు, ప్రజాసంక్షేమం కోసం కొన్ని విధానాలను ప్రజలు కోరుకుంటున్నా రు అవి కాకుండా కులాలవారీగా, మతాలవారీగా, సంఘాల వారీగా పలువాగ్దానాలు అన్ని పార్టీలు ఇస్తున్నాయి. వాటి అమలు సాధ్యాసాధ్యాలని పట్టించుకోవడం లేదనే విమర్శ అన్ని పార్టీలకు ఉంది. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు కానీ పార్టీ ముఖ్య నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది? ఎలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లుతుంది? అని ఒక దూరదృష్టితో కూడిన విజన్‌ని ప్రజల్లో చెప్పకుండా ఇతర పార్టీలను దూషిస్తూ, ఇతర పార్టీలకు సంబంధించినటువంటి అంశాలను ఎక్కువగా ఫోకస్ చేస్తూ వ్యక్తిగత విమర్శలు, దూషణలు తోటే ప్రచారాన్ని చేస్తున్నాయి. ప్రజలకు చేయాల్సినటువంటి పనులను గాలికి వది లేసి ఎక్కువ మంది నాయకులు పక్కపార్టీలను నిందిస్తూ ప్రచా రాన్ని సాగిస్తున్నాయి. దీనివల్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి ఏంచేయాలనే ఒక లక్ష్యం పూర్తిగా అందరికి చేరదు. ఎందు కంటే రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకంటే సామాజిక సంక్షేమం కోసం చెప్పే మాటలే ప్రజల్ని ఆలోచింపచేస్తాయి. ఎన్నికలంటే ప్రచారాలు ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకునే విధంగా చేసే వాగ్దానాలు, హామీలు డిక్లరేషన్లు ఉంటాయి. ప్రజలు కూడా వీటిని తమ ప్రాంతాలకు సంబంధించినటువంటి అభివృద్ధి కోణం లోనే చూడాలేతప్ప కుల, మత, సంఘాలవారీగా తమ అవసరా లు తీర్చేవిధంగా గానీ, డబ్బు కోసం, మద్యం కోసం ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు బాధపడాల్సివస్తుంది. పోటీచేసే వ్యక్తి బలమైన వ్యక్తి లేకపోతే బలమైన పార్టీ నుండి వచ్చాడా అనే విషయాన్ని ఆలోచించకుండా గెలిపిస్తే మంచి చేస్తాడా? మన సమస్యలపై పోరాడుతాడా అనే విషయాన్ని గమనించి డబ్బు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేసే చైతన్యం ఓటర్లలో మరింత రావాల్సిన అవసరం ఉంది. కొంతమంది ప్రలోభాలకు లొంగి డబ్బు తీసు కొని ఓటు వేస్తే ఆ ప్రభావం మీద ప్రజలందరిపై కూడా పడే ప్రమాదం ఉంది. చివరగా పది సంవత్సరాలకు ముందు ఉన్న రాజకీయాలకు నేటి రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారు. ఎందుకంటే అప్పుడు, ఇప్పుడు జరుగుతున్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించా రు. రాజకీయాలంటే కేవలం ప్రజలని ఐదేళ్లకోసారి తప్పుడు వాగ్దానాలు ఇస్తూ ఓట్లుపడే వరకు వారికి కావలసిన హామీలు ఇస్తూ తర్వాత గాలికి వదిలేసే రాజకీయ వ్యవస్థ ఉన్నంతకాలం ఈ సమాజంలో రాజకీయాల పట్ల అందరికీ మంచి అభిప్రాయం ఏర్పడదు. అదే విధంగా పనిచేయని సంక్షేమం కోసం పోరాడని, అమలు కానీ హామీలను ఇస్తున్న రాజకీయ నాయకులను, పార్టీ లను చిత్తుగా ఓడించాల్సినటువంటి బాధ్యత ఓటర్లపై కూడాఉంది. నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీ యాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# అక్షరాస్యత శాతాన్ని పెంచడం ఆవశ్యకం

**డి.జె.మోహన్**


ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. ఇది వ్యక్తికే కాకుండా కుటుంబానికి, ప్రాంతా నికి, దేశానికి, ప్రపంచానికి ఆపాదించవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉండే ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసించే ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కు వగానే ఉంటుంది. అక్షరాస్యతా శాతాన్ని లెక్కించడానికి అక్కడ ఉండే ప్రజలలో చదవడం, రాయడం వచ్చే వారిని అక్షరాస్యులు గా పరిగణిస్తున్నారు. ఇది ఒకకోణం మాత్రమే. మరో కోణంలో చూస్తే ఇప్పుడున్న ప్రపంచ ప్రజల ఆలోచనా సరళిలో విప్లవా త్మకమైన ఆధునిక పోకడలు వచ్చిచేరాయి. అందువలన అక్షరా స్యులు నిర్వచనాన్ని మార్చవలసిన అవసరం ఉంది. కానీ ఇప్పు డున్న గణాంకాలన్నీ కూడా కేవలం పై రెండు అంశాల ప్రాతి పదికనే లెక్కించబడ్డాయి. ముందుగా ఈ గణాంకాలు ఎలా ఉన్నాయో చూస్తే ప్రపంచవ్యాప్తంగా 2020 సంవత్సరం ప్రాతి పదికగా సుమారు 763 మిలియన్ల మంది యువకులు, పెద్దలకు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేవు. 15 సంవత్సరాలపైబడి ఉండే పురుషుల అక్షరాస్యతా రేటు 90 శాతం కాగా, స్త్రీలు 82.7 శాతంతో పురుషుల కంటె కొంచెం తక్కువ శాతంతో వెనుకబడి ఉన్నారు. దేశానికి, దేశానికి ఈ గణాంకాలలో కొంత తేడా ఉండడం మనం గమనించవచ్చు. ఈ గందరగోళానికి కార ణం చాలా దేశాలు ప్రతిసంవత్సరం తమ అక్షరాస్యతను నివే దించవు. అలాగే చాలా దేశాలు అక్షరాస్యతగా అర్హత పొందే వాటిపై సరిపోలని నిర్వచనాలను కలిగి ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు దాదాపు ఎల్లప్పుడూ 96శాతం లేదా అంత కంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును నమోదు చేస్తుంటే దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటు అక్ష రాస్యత రేటు 65శాతం మాత్రమే నమోదు చేశాయి. నేషనల్ స్టాటస్టికల్ ఆఫీస్(ఎన్.ఎస్.ఒ)వారు విడుదల చేసిన డేటా ప్రకా రం 2021 నాటికి భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 77.70 శాతంగా నమోదయింది. ఇందులో పురుషులు 84.70శాతం స్త్రీలు70.30శాతంగా ఉన్నారు. అలాగే 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.హెచ్.ఎఫ్.ఎస్)-5 విడుదల చేసిన గణాంకాల ప్రకారం 15 నుండి 49 సంవత్సరాల వయస్సుగల పురుషులలో 87.4 శాతం, మహిళల్లో 71.5శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్ల మంది అక్షరాస్యులు ఉన్నారు. వీరిలో పురుషులు 43.46 కోట్లు కాగా మహిళల 32.8 కోట్ల మంది ఉన్నారు. దేశం మొత్తం అక్షరాస్యత శాతం 72.9 శాతం. ఇందు లో పురుషుల అక్షరాస్యత రేటు 80.89 శాతం, స్త్రీల అక్షరా స్యతరేటు 64.64శాతం జాతీయస్థాయిలో 16.25శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని ఇదిసూచిస్తుంది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే కేరళ 96.2 శాతంతో అత్యధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రంగానూ, ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరనఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలం గాణలో సగటు అక్షరాస్యతరేటు 72.8 శాతం వీరిలో పురుషుల అక్షరాస్యతా రేటు 80.5శాతం, మహిళల అక్షరాస్యతరేటు 65.1 శాతంగా ఉంది. మనదేశంలో మొత్తం అక్షరా స్యత రేటు 77.7 శాతం. ఇందులో గ్రామీణ ప్రాంతాల రేటు 73.5 శాతంగానూ, పట్టణ ప్రాంతాలరేటు 87.7శాతంగా ఉంది. గ్రామీణప్రాంతంలో ప్రాథమిక స్థాయివరకు 20.9శాతం, అప్పర్ ప్రైమరీవరకు 17.2 శాతం సెకండరీ, హైయర్ సెకండరీ వరకు 24.9శాతం, గ్రాడ్యు యేషన్ వరకు 5.7శాతం చదివిన వారు ఉన్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయివరకు 14.7శాతంఉన్న తస్థాయి వరకు 14శాతం, సెకండరీ స్థాయి వరకు 35.8శాతం, గ్రాడ్యుయేషన్ స్థాయివరకు 21.7శాతం మంది చదివినవారు ఉన్నారు. మనదేశం వందశాతం అక్షరాస్యత రేటు సాధించడానికి ఎన్నోసవాళ్లు ఎదుర్కోవాలి. అన్నిటికన్నా పెద్దసవాళ్లు పేదరికం, ఆర్థిక అసమానత. పేదలు కేవలం పొట్ట పోషించుకోవడం పైనే దృష్టి పెడతారు. అలాగే గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజలు, సామాజికంగా కట్టు బాట్లు, మూఢనమ్మకాలు ఎక్కువగల కొన్ని వర్గాలలో బాలికలను బడికి పంపించరు. అధిక జనాభా కూడా ఒక అడ్డంకిగా నిలుస్తుంది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్న కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ బడ్జెట్‌ని కేటాయిస్తున్నాయి. అందరికి పాఠశాలను అందుబాటు లోకి తెచ్చింది. అయినా ప్రజలలో అవగాహన, చైతన్యం లేనంత వరకూ వందశాతం అక్షరాస్యత సాధించడం కష్టం. ●

# ఆర్థిక విధానాల్లో లోపంవల్లే పెరుగుతున్న పేదరికం!



సిహెచ్ వి ప్రభాకర్‌రావు

ఎన్నికలు రాగానే అన్ని పార్టీలకు, నాయకులకు ప్రజల పేదరికం, సమస్యలు గుర్తు కొస్తాయి. అన్ని రోజులు ఒకేలా ఉండయని, ప్రజలు కూడా ఎంతో కొంత తమ బాగోగుల గురించి ఆలోచిస్తారనే ఇంగితజ్ఞానం లేని రాజకీయ పార్టీలు, ఓట్లు దండుకో వడానికి ఎన్ని పాట్లుపడాలో అన్నీ ఫీట్లు వేస్తారు. ప్రతి మనిషికి కావాల్సిన కూడు, గుడ్డ, నీడ కల్పించడంలో విఫలం అయిన ప్రభుత్వాలు, మళ్లీ ఎన్నికల్లో అవే హామీలను కొత్త పేర్లతో గుప్పిస్తూ ప్రజలను మోసం చేయడానికి ధైర్యంగా ముందుకు వస్తున్నాయి. పింఛన్లు, రైతుబంధు, దళిత బంధు, బిసిబంధు, మరో బందు అనే పేర్లతో ప్రజలకు వ్యక్తిగత సహాయం చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేక పోవడంతో, దేశ ప్రగతి తిరోగమన దిశలో సాగుతుందనే ప్రచారం జరుగుతుంది. ఆర్థిక విధానాలలో ముందుచూపులేని ఉపాధి కల్పన విధానాలు లేకపోవడమే యువతకు, నిరుద్యోగులకు శాపంలా మారింది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు గత 75సంవత్సరాలుగా కేం ద్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్‌ఎస్, డిఎంకె, సమాజ్‌వాది పార్టీ, ఆర్‌జెడి, కమ్యూనిస్టుపార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా, రోజురోజుకూ దేశంలో పేదరికం పెరిగిపోతుంది. గతంలో ఇందిరా గాంధీ పేదరికాన్ని నిర్మూలించాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చినా, ఆ తరువాత కాలంలో మారిన ప్రపంచ పరిస్థితుల నేప థ్యంలో ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రచారం పెరిగిం ది. ప్రసార, సమాచార మాధ్యమాల పెరుగుదలతో ప్రపంచమం తా ఒక కుగ్రామంలా మారిందనే ప్రచారం జరుగుతుంది. కానీ అదే కాలంలో పేదరికం కూడా అంతకంటే వేగంగా పెరుగుతుంది. భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనులను చేసి, ప్రజలకు మరింత ఉన్నతమైన జీవితాన్ని అందిస్తాననే హామీతో అధికారంలోకి వచ్చిన బిజెపి పాలనలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో దేశంలో పేదరికం పెరిగింది. కానీ తగ్గలేదు. అంకెల గారడీతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినా, ఇటీవల దేశప్రధానే స్వయంగా 80కోట్ల మంది ప్రజలకు ఉచితంగా మరో ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఇస్తామని చేసిన ప్రకటనే దేశ ప్రజల ఆర్థిక స్థితికి అద్దంపడుతుంది. అధికారంలో ఉన్నవారు ఎవరైనా క్షేత్రస్థాయిలో జరుగుతుంది మాత్రం ఒకటే. పేదవారి



జీవితాలు మరింత పేదరికంలో మగ్గిపోవడమే. భారతదేశ ఆర్థిక ప్రగతి శరవేగంతో పరిగెడుతుందని, ప్రపంచంలో ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఏదిగామని, మరో రెండేళ్లలో ఐదు ట్రిలియన్లకు ఎదుగు తామని, ఇదో గొప్ప విజయమని బిజెపి ప్రభుత్వం, నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు. అలాగేరాష్ట్రాలలో ఉన్న ఆయా పార్టీల ప్రభుత్వాలు కూడా తమహయాంలో రాష్ట్ర ప్రగతి మూడుపువ్వు లు, ఆరుకాయలుగా ఎదిగిందని ప్రజలు ఎంతో అభివృద్ధి చెందా రని ప్రకటించుకొంటున్నాయి. దేశం ప్రపంచంలోనే గొప్పగా అభి వృద్ధి చెందుతుందనే ప్రచారం జరుగుతున్నా వాస్తవానికి దేశంలో ప్రజల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఐఎంఎఫ్ కానీ దేశంలోని గణాం కశాఖ విడుదల చేస్తున్న వివరాలను పరిశీలించినా ఈ విషయం స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఐదురాష్ట్రాల ఎన్ని కల్లో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. తెలంగాణలో మరో రెండు, మూడు రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని మిజోరాం మినహా మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపి, కాంగ్రెస్ పోటీ చేస్తుంది. తెలంగాణలో మాత్రం బిఆర్‌ఎస్ అధికారంలో ఉండి, కాంగ్రెస్‌తో పోటీ ఇస్తుంది. అన్ని పార్టీల ఎన్నికల మేనిఫె స్టోలుచూస్తే, పేర్లు మారి పథకాలు ప్రకటించారే కానీ మూల సమస్యలైన నిరుద్యోగం, పేదరికం విషయంలో ఎలాంటి ప్రయోజ నాత్మక కార్యక్రమాలు చేపడతామనే అంశాన్ని మాత్రం దాటవేస్తు న్నాయి. మహిళలకు వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మరింత పెంచుతామనే హామీ తప్ప యువతకు, నిరుద్యోగులకు శాశ్వత సంపాదన కలిగించే పథ కాలు ఏవీ ఈ ఎన్నికల ప్రణాళికలో లేకపోవడం, ఆయా పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేవని, తాత్కాలికంగా కొన్నివర్గాలకు లం చంగా, సంక్షేమ పథకాల పేర ఇచ్చి, అధికారంలోకి రావడమే పార్టీల పరమావధిగా కనబడుతుంది. పేదల దుస్థితిని ఆర్థిక దృష్టి తో కాకుండా, మత, జాతుల పేర కూడా కొన్ని పార్టీలు విభజించి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఒక పార్టీని బూచిగా చూపి మరోపార్టీ అల్పసంఖ్యాకులను, దళితులను, విడదీసి, ఎన్ని కల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యంలో కూడా పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. పేదరికానికి విద్య ప్రధానం అన్నమాట కూడా నిజమే. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా, ఇంకా వీరికి సరైన విద్యావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలో ఎన్ని హామీలు ఇచ్చినా, నిజాయితీతో ప్రజలలోని పేదరికాన్ని తొలగించిన రోజే దేశ, రాష్ట్ర ప్రగతికి అవకాశం ఉంటుంది. సరైన ఆర్థిక విధానాలు లేక రోజురోజుకూ సంక్షేమ పథకాల వ్యయం పెరిగిపోయి, ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి, దేశమే పేద దేశంగా మారి, మళ్లీ యాభై దశకంలోని పరిస్థితి రాకుండా చూడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50


సోమవారం తిరుమలేశుని దర్శించుకున్న ప్రధాని మోడీ


సోమవారం షాద్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్, హాజరైన జనసందోహం

## పదేళ్ల అభివృద్ధికి మళ్లీ పట్టం కట్టండి

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆగమైపోతాం
ఆలోచించి ఓట్లు వేయాలి
షాద్‌నగర్ దాకా మెట్రో రైలు పొడిగిస్తాం
వచ్చే ఐదేళ్లలో మరింత అభివృద్ధి
ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**షాద్‌నగర్/సంగారెడ్డి నవంబర్ 27, (ప్రభాతవార్త) :** 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా ఆగమైపోయిందని, మళ్లీ వారికి ఓట్లేస్తే ఎనకటి దరిద్రపు రోజులే వస్తాయని ఒక్కసారి ఆలోచించి 10యేళ్లలో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. గడిచిన 10యేళ్లలో షాద్‌నగర్ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, వచ్చే 5 ఏళ్లలో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం నాబాధ్యత అని ఎమ్మెల్యే ≫7


సోమవారం కరీంనగర్ సభలో ప్రధాని మోడీ

## అవినీతి పార్టీలను తరిమి కొట్టండి

కాంగ్రెస్‌కు గ్యారంటీ లేదు..
ఆ సభ్యులు బిఆర్ఎస్‌లోకి ఫిరాయిస్తారు..
సుస్థిర అభివృద్ధికోసం బిజెపిని గెలిపించండి
తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారు
కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రధాని మోడీ

**కరీంనగర్ బ్యూరో, నవంబరు 27, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ డబుల్ ఇంజిన్ సర్కార్ తెలంగాణను ప్రగతిపథంపై వేగంగా దూసుకెళ్లేలా చేస్తుందని భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికి శుభాభినందనలు .. అంటూ మోడీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. శాతవాహన, కాకతీయులు, మౌర్యుల కర్మభూమి అయిన కరీంనగర్ గడ్డకు నమస్కారాలు అంటూ కరీంనగర్ చరిత్రను గుర్తు చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రస్తుతం తెలంగాణలో నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాన ≫7


సోమవారం కరీంనగర్‌లో ప్రధాని మోడీ సభకు హాజరైన జనసందోహం

## రైతుబంధుకు మళ్లీ బ్రేక్

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనతో అనుమతి నిలిపివేశామన్న ఇసి

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను నిమిత్తం రైతు బంధు పథకంలో రైతులకు ఆర్థిక సహాయం అందించే విషయమై మరోసారి బ్రేక్ పడింది. రైతు బంధు సొమ్ములను పంపిణీ చేసేందుకు రెండు రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి నిచ్చింది. దీంతో శని, ఆదివారం, సోమవారం మూడు రోజులు బ్యాంకులకు సెలవు కావడంతో మంగళవారం సాయంత్రం వరకూ ఒక్క రోజునే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే ఎన్నికల ముందు ఈ విధంగా రైతు బంధు సొమ్ములను రైతులకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పలు రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈవిధంగా ఎన్నికల పోలింగ్‌కు రెండు రోజుల ముందు రైతులకు ఆర్థిక సహాయం చేయడం అంటే ఓటర్లను ప్రలోభానికి గురి చేయడమేనని తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బంధు నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంది. నియమాలను ఉల్లంఘించారని, అందువల్లే ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ఎన్నికల ప్రచార సభలపై రైతు బంధు ≫7

## మోడీ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

స్కాంల పార్టీలు మనకొద్దు..
కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే
పెద్దపల్లి సభలో అమిత్‌షా

**పెద్దపల్లి, నవంబరు 27, ప్రభాతవార్త:** మోడీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. బిజెపి ప్రజా సంకల్ప సభ యాత్రలో భాగంగా సోమవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం శాఖ మంత్రి స్థానిక జెండా చౌరస్తా కూడలి వద్ద రోడ్ షో స్ట్రీట్ కార్నర్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, లక్షలాది మంది యువత నిరుద్యోగ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, ఆ పార్టీలను నమ్మి ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లేనని అమిత్ షా అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల సిఎం కెసిఆర్ కుటుంబ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలకోసం తెలంగాణ యువత, ప్రజలు విసిగిపోతున్నా ≫7


సోమవారం పెద్దపల్లి సభలో ఈటలతో అమిత్‌షా

## 6 గ్యారంటీల అమలు చూడండి


సోమవారం కోస్గీ సభలో మాట్లాడుతున్న ప్రియాంక గాంధీ

దొరల తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేంలేదు: కోస్గి సభలో ప్రియాంక గాంధీ

**కొడంగల్ నవంబర్ 27ప్రభాతవార్త:** ప్రజల ఆకాంక్షలను గౌరవించి మేరకు సోనియమ్మ తెలంగాణ ఏర్పాటు చేయగా అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 10యేళ్ళ కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని ఎఐసిసి జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గం కోస్గీలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరై ప్రసంగించారు. జై బోలో తెలంగాణ అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రియాంక గాంధీ మీ అందరిపై రేవంత్‌రెడ్డికి ఎంత ప్రేమ ఉందో వారిని కలిసినప్పుడు అర్థమైందన్నారు. దొరల తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు.

కెసిర్ పాలనలో స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కరువయ్యాయని విమర్శించారు. ఉద్యమ సూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతున్నదని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన చూస్తే దోపిడి తప్ప మరేం లేదన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణా ప్రజలసొమ్మును దోచుకుందని పేర్కొన్నారు. తెలంగాణాలో పేదలు, నిరుద్యోగుల సమస్యలు తీరకపోగా రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని చెప్పారు. పదేళ్లు గడిచాయి.. నిరుద్యోగుల సమస్యలు తీరాయా.. రైతుల కష్టాలుతీర్చారా అని ప్రశ్నించారు. ≫7

## నేడు కోదాడ, హుజూర్‌నగర్‌లో ఏచూరి ప్రచారం



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున జాతీయ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. సోమవారం ఆయన భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్లలో జరిగిన సభల్లో పాల్గొన్నారు. నేడు ప్రచారానికి చివరి రోజు కావడంతో.. సీతారాం ఏచూరి ప్రచారంలో పాల్గొం ≫7

## కరెంటా! కాంగ్రెస్సా?


సోమవారం ఏటూరునాగారం రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

ఏది కావాలో ప్రజలే తేల్చుకోవాలి
డిసెంబర్ 3 తర్వాత సౌభాగ్యలక్ష్మి అమలు
ఏటూరునాగారం రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

**ఏటూర్‌నాగారం, నవంబరు 27,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు సోమవారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు రోడ్డు షోలో పాల్గొన్నారు. రోడ్డుషోలో భాగంగా బస్టాండ్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. డిసెంబర్ 3 వ తేదీ తరువాత కోడళ్లకు కేసీఆర్ శుభవార్త చెబుతానని 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరికీ కొత్త పథకాన్ని అమలు చేస్తామని దాని పేరే సౌభాగ్య లక్ష్మీ అని నెలకు రూ. 3 వేలు వారి ఖాతాలో వేస్తామని కేటీఆర్ అన్నారు. ములుగు నియోజకవర్గం నిజమైన అభివృద్ధి జరగాలంటే బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. దుర్మార్గపు కాంగ్రెస్‌ను ప్రజలు శిక్షించాలని, కాంగ్రెస్ ఒక చెత్త పార్టీ అని దుయ్యబట్టారు. 24 గంటల కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు ≫7

## ఆగని ఐటి సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులపై ఐటి దాడుల పరంపర కొనసాగుతున్నాయి. ఇంతకు ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వినోద్‌ల ఇళ్లపై దాడులు నిర్వహించిన విషయం మరువక ముందే ఆలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ ఇంట్లో ఆదివారం అర్థరాత్రి సమయంలో ఐటి అధికారులు సోదాలు చేబట్టారు. ఆలంపూర్ లోని వడ్డపల్లి మండలం శాంతినగర్‌లోని సంపత్ కుమార్ ఇంట్లో ఐటి అధికారులు సోదాలు చేబట్టిన సమయంలో విజిలెన్స్ అధికారులు కూడా వారి వెంటవున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ≫7

## నేడు కూకట్‌పల్లిలో పవన్ రోడ్‌షో



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాత వార్త:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జనసేన పోటీ చేస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గంలో నేడు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రచారం నిర్వహించనున్నారు. జనసేన, బిజెపి పొత్తులో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో జన ≫7

## 4 నుంచి పార్లమెంటు 2న అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, నవంబరు 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. డిసెంబర్ 4వ తేదీన సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 2వ తేదీన అఖిలపక్ష సమావేశానికి కేంద్రం పిలుపునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాధారణంగా పార్లమెంట్ సమావేశాలకు ఒకరోజు ముందు అఖిల పక్ష సమావేశం జరుగుతుంది. అయితే ఈసారి డిసెంబర్ 3వ తేదీన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలకు రెండు రోజుల ముందు అన్ని పార్టీలలతో సమావేశం నిర్వహించారు. తృణమూల్ ఎంపి మహువా మొయిత్రాపై క్యాష్ ఫర్ క్వారీ ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను కూడా ఈ సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశ పెట్టనున్నారు. ప్యానెల్ సిఫార్సు చేసిన బహిష్కరణ అమలులోకి రాకముందే సభ నివేదికను ఆమోదించాల్సి ఉంటుంది. డిసెంబర్ 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కీక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశంఉంది.

ఐపిసి, సిఆర్‌పిసి ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదేవిధంగా పార్లమెం ≫7

## ప్రచార హోరుకు నేడే తెర

● ఇక పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించనున్న పార్టీలు ● పతాక స్థాయికి చేరిన డబ్బు,మద్యం పంపిణీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు 27:** అసెంబ్లీ ఎన్నికల రణక్షేత్రం తుది అంకానికి చేరుకొంది. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం మరికొన్ని గంటల్లో ముగియనుంది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు మైకులన్నీ బందు కానున్నాయి. సాయంత్రం ప్రచార హోరు ఆగిపోనుంది. 30న జరగనున్న పోలింగ్‌లో అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు. ఈ నేపథ్యంలో ఈలోగా ఇక మిగిలిన వ్యూహాలపై పార్టీలు దృష్టి సారించాయి. అధికారమే పరమావధిగా రాజకీయ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. హ్యాట్రిక్‌పై బిఆర్ఎస్ కన్నేస్తే... మార్పు కోసం కాంగ్రెస్... డబుల్ ఇంజిన్ భరోసా అంటూ బిజెపి శ్రమిస్తున్నాయి. ఎన్నికల కదనరంగంలో పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఎలాగైనా మెజారిటీ స్థానాల్లో విజయం సాధించి అధికార పీఠాన్ని దక్కించుకోవాలన్న ధ్యేయంగా ఆహోరాత్రులు శ్రమించాయి. ఆకర్షణీయమైన పథకాలు,హామీలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని రకాల వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేశాయి. మేనిఫెస్టోలు,గ్యారంటీలు,భరోసా అంటూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. ప్రచార పర్వం తారా స్థాయికి చేరింది. అభ్యర్థులు, పార్టీ నేతలు,కార్యకర్తలు,శ్రేణులతో పాటు ముఖ్యనేతలు,అగ్రనేతలు ప్రచారాన్ని హోరెత్తించారు. నేతలు పరస్పర ఆరోపణలతో ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించారు.సవాళ్లు,ప్రతిసవాళ్లతో రాజకీయాన్ని రంజుగామార్చారు. ఎత్తులు, పైఎత్తు ≫6



# కోటి దీపోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నా

- ఉత్తరాఖండ్ టన్నెల్‌లో చిక్కుకున్నవారు సురక్షితంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ దీపాలు వెలిగిద్దాం: ప్రధాని నరేంద్రమోడీ



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి రోజున కోటి దిపోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్రమోడి అన్నారు. సోమవారం ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించిన కోటి దిపోత్సవానికి విశిష్ట అతిథిగా ప్రధాని మోడి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడికి వేదపండితులు ఆశీర్వచనం అందించారు. భక్తులతో పాటు గోవింద నామస్మరణ ప్రధాని మోడి చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణమంతా గోవిందనామ స్మరణతో ప్రాంగణం మార్మోగింది. అనంతరం ప్రధాని తొలి కార్తీక దీపాన్ని వెలిగించారు. ఇల కైలాసాన ఆదిదేవుడికి మోడి హారతి ఇచ్చారు. ఈసందర్భంగా మోడి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజు కోటి దిపోత్సవంలో పాల్గొనడం అదృష్టం అని, ఆ దేవుడి దీవెనలతో ఈ రోజు ఇక్కడ ఉన్నానన్నారు. ఈ రోజు కాశీలో దీపోతవ్సం జరుగుతోందని, తాను ఇక్కడ దిపోత్సవంలో పాల్గొంటున్నాని చెప్పారు. ఈ రోజు తిరుమల శ్రీనివాసుడి దర్శనభాగ్యం కలిగిందన్నారు. శ్రీనివాసుడి దర్శనభాగ్యం మాటల్లో చెప్పలేదనిందన్నారు. కానీ ఇది చాలా ప్రత్యేకమైంద న్నారు. కోటి దిపోత్సవం నిర్వహిస్తున్న వారిని ఈ సందర్భంగా అభినందించారు. శ్రీశైలం నుంచి వేములవాడ వరకు భద్రాద్రి నుంచి అలంపూర్ వరకు ఆధ్యాత్మిక వెల్లివిరుస్తుందన్నారు.
పోతన, నన్నయ్య, తిక్కన, ఎర్రాప్రగడ తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశారని ప్రధాని మోడి పేర్కొన్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మ స్వరూపం అతి శ్లోకానుసారం దీపమే దైవమని ప్రధాని తెలిపారు. దీపజ్యోతి మనకు వెలుగు రేఖలను అందిస్తుందన్నారు. చీకట్లను తొలగిస్తుందన్నారు. ఈ రోజు అయోధ్యకు రాముడు తిరిగి వచ్చినందుకు, శివుడు భూమిపైకి వచ్చిన గుర్తుగా మనం దీపం వెలిగిస్తామన్నారు. ఈ రోజు దీపాలకు మరో ప్రత్యేక ఉందన్నారు. ఈ దీపాలు ఆత్మనిర్భన్ భారత్‌ను సూచిస్తాయని, వికసిత భారత్‌ను ప్రతిబింబిస్తాయన్నారు. కాశీ, ఉజ్జయినీ ఆలయాలను అద్భుతంగా తీర్చిదిదాదమన్నారు. త్వరలోనే అయోధ్యలో ఆలయాన్ని ప్రారంభించుకోనున్నామన్నారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కోటి దీపోత్సవంతో ప్రతి ఒక్కరు సురక్షితంగా బయటకు రావాలని ఆకాక్షిస్తూ దీపాలు వెలిగిద్దామని భక్తులకు సూచించారు. బతుకమ్మ, బోనాల పండగను జాతీయ పండుగగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

# పురాతన రామమందిరంలో వైభవంగా ముగిసిన యజ్ఞ పూజలు



కొంపెల్ల మాధవీలత ద్వారా సత్కారం అందుకుంటున్న గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్ (గోషామహాల్), నవంబరు 27,ప్రభాతవార్త:** చారిత్రాత్మకమైన సీతారాంబాగ్‌లో ఉన్న పురాతన రామమందిరంలో 45 రోజులపాటు నిర్వహించిన భారత భాగ్యసమృద్ధి యజ్ఞం పూర్ణాహుతి పూజ కార్యక్రమం లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మం కేవలం ఆధ్యాత్మికతతో నిండినదే కాదు.. శాస్త్రబద్ధంగా నిరూపించబడింద న్నారు. తెలంగాణ తో బలమైన ఆధ్మాతిక్మకత బంధం ఉందనే భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారు. భారతీయ ఆధ్యాత్మికత ప్రభావం, మానవ శరీరం,మెదడుపై ప్రభావితం చూపుతుందని, చిన్నారులకు ఆద్మాత్మికత మార్గం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. భారత భాగ్య సమృద్ధి యజ్ఞ నిర్వాహన ఎంతో మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన మాధవిలతను అభినందించారు. అంతకు ముందు యాగశాలకు చేరుకున్న గవర్నర్ తమిళిసై ప్రదక్షణాలు చేసి భగవంతునికి నమస్సుమాంజలులు అర్పించారు. అనంతరం యాజ్ఞికుల ద్వారా వేదాశీస్సులు అందుకున్నారు. వేదపండితులు నాలుగు వేదముల ఆధారంగా అందించిన భగవంతున్ని ఆశీర్వచనాలు తీసుకున్నారు. యజ్ఞ నిర్వాహకులు కొంపెల్ల మాధవీలత ద్వారా గవర్నర్ సత్కారం చేసి తీర్థప్రసాదాలు అందచేశారు.

# కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి

రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు : మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేయలేదా? అని ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో రైతుబంధు ఆపేశారని విమర్శించారు.
ఇక్కడ కూడా రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవగానే రైతుబంధు రద్దయ్యిందని, తెలంగాణలోనూ అదే కుట్ర చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రైతులకు రైతుబంధు దక్కకూడదన్నదే కాంగ్రెస్ ఆలోచన. అందుకే అక్టోబర్ 23న కాంగ్రెస్ నేతలు ఈసీకి పిర్యాదు చేశారు.
అయితే,రైతుబంధు కొత్త పథకం కాదని, ఇప్పటి వరకు 11 సార్లు ఇచ్చామని, మరోసారి పంపిణీ చేసేందుకు అనుమతివ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వం కోరితే... కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. దీనికి బిఆర్ఎస్, బిజెపి, ఎన్నికల కుమ్మకక్కయ్యాయని రేవంత్ ఆరోపించారు. పోలింగ్‌కు 4 రోజుల ముందు రైతుబంధు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. రైతులపై ప్రేమే ఉంటే... ఈసీ నిర్ణయాన్ని స్వాగతించొచ్చు కదా? అని హరీశ్ అన్నారు. ఈసీ అనుమతిని రద్దు చేసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ మరోసారి ఎన్నికల సంఘానికి లేఖ రాసిన సంగతి వాస్తవం కాదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతుల నోటి దగ్గర ముద్దను లాక్కున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు

# మన రాష్ట్రంలో పాలన ఢిల్లీదా? మనదా!

మీరే నిర్ణయం తీసుకోవాలి: మంత్రి కెటిఆర్



అంబర్‌పేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ నవంబరు 27, ప్రభాతవార్త:** ఢిల్లీ పెద్దల కనుసన్నల్లో మన పాలన ఉండాలా? మన పాలన మన చేతుల్లో ఉండాల్లో మనమే నిర్ణయం తీసుకోవాలని రాష్రస్ట మంత్రి కెటిఆర్ ఓటర్లను కోరారు. ఓవైపు ప్రధానీ, మరోవైపు రాహుల్‌గాంధీ వంటి వారు గుంపులు గుంపులు ఒక్క కెసిఆర్‌ను ఎదుఋ్కవడానికి వస్తున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌నగరం ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని కాపాడుతుందని, వారందరికి గౌరవం దక్కేలా బిఆర్ఎస్ పార్టీ చొరవ తీసుకుంటోందన్నారు. సోమవారం రాత్రి అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల బిఆర్ఎస్‌అభ్యర్థులు కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్‌కు మద్దతుగా కెటిఆర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రసంగించారు. నగరానికి వరదలు వస్తే ప్రధానమంత్రి ఒక్క పైసా ఇవ్వలేదని, గుజరాత్‌లో వరదలు వస్తే మాత్రం రూ.1000కోట్లు ఇచ్చారని విమర్శించారు. ఇదీ ఈ ప్రాంతం నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగాప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి ఇక్కడపైసా పని చేసింది లేదన్నారు. తమ పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి కాలేవు వెంకటేశ్ భారీ మెజారిటీతో గెలిపిస్తే అంబర్‌పేట సెంటర్‌లో మెట్రోరైల్, హిందూ, క్రిస్టియన్‌లకు శ్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# కెసిఆర్ నం. వన్ పాలకుడైతే ఎందుకు డబ్బులు పంచుడు?

పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్



**హైదరాబాద్,నవంబరు 27,ప్రభాతవార్త:** కెసిఆర్ నెంబర్ వన్ పాలకుడైతే ఎందుకు డబ్బులు పంచుతున్నారు? ప్రజలు కాంగ్రెస్ వైపు మల్లుతున్నారు దీనితో కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది బిఆర్ఎస్ విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్నది అని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు డబ్బులు తీసుకొని ఓటు మాత్రం కాంగ్రెస్‌కు వేయాలని ఆయన కోరారు. గజ్వేల్ వదలి కామారెడ్డి పోయినప్పుడే ప్రజలకు బిఆర్ఎస్ ఓటమి పాలవుతోందని అర్థమైందని అన్నారు.

# ప్రచార హోరుకు నేడే తెర

ఎ(న్నిక)లతో రాజకీయ పార్టీలు పోరును రక్తికట్టించాయి. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అధికార బిఆర్ఎస్ తీవ్రంగా యత్నిస్తోంది. 2014,2018 ఎన్నికల్లో ఘన విజయంతో రాష్ట్ర పాలనా పగ్గాలు దక్కించుకొన్న కెసిఆర్ నేతృత్వంలోని గులాబీ దళం.., హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. పదేళ్లుగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్న నినాదంతో ఎన్నికలు ఎదుర్కొంటోంది. పార్టీ అధినేత కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కెటిఆర్,హరీశ్‌రావు మంత్రులు,అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రెండు ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్... ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని శ్రమిస్తోంది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల గెలుపు స్ఫూర్తితో రాష్ట్రంలోనూ అదే తరహా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఆయా వర్గాలే లక్ష్యంగా గ్యారంటీలు ప్రకటించి... గతానికి భిన్నంగా దూకుడుగానే వెళ్తోందని చెప్పవచ్చు. పొత్తులో భాగంగా సిపిఐకి ఓ స్థానాన్ని కేటాయించిన కాంగ్రెస్ పార్టీ... కోదండరాం నేతృత్వంలోని జన సమితి మద్దతు పొందింది. షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్‌టీపీ సంఘీభావం ప్రకటించింది. కెసిఆర్ సర్కార్ వైఫల్యాలు ప్రధానంగా ఎత్తిచూపుతూ పదేళ్ల హయాంలో అమలు చేయని హామీలు ప్రస్తావిస్తూ వెళ్తోంది. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి అంటూ ప్రజల్లోకి వెళ్లింది. అభ్యర్థిత్వాల విషయంలో సుదీర్ఘ కసరత్తు చేసిన పార్టీ సర్వేల ఆధారంగా ఎంపిక చేసింది. బిఆర్ఎస్‌లో అవకాశం రాని సీనియర్ నేతలు,బిజెపిలో అసంతృప్తిగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకొని వారికి ఎన్నికల్లో అవకాశం ఇచ్చింది. ఆర్థికంగా,ఇతర రకాలుగా బలంగా ఉన్న నేతలకు టిక్కెట్లు ఇచ్చి బరిలో దింపింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో బిజెపి ఎన్నికలపై కమలం అధినాయకత్వం దృష్టి సారించింది. రెండు చోట్లా బిజెపి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందంటూ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది.

# ఉద్యమ ముసుగులో రాష్ట్రాన్ని దోపిడి చేసిన కెసిఆర్

హరీశ్‌రావు దురుసు మాటలతో రైతుబంధు ఆగిపోయింది
దొరల ప్రభుత్వాన్ని గద్దె దించుదాం
మరిపెడ బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**మరిపెడ, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల దశాబ్దాల కల సోనియాగాంధి నేరరేర్చారని నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి దగా చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హరీష్‌రావు దురుసు ప్రవర్తనతోనే రైతులకు రైతుబంధు రాకుండా పోయిందన్నారు. కేంద్రంలో అధికారం పోయిరా పర్వాలేదని 1200మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలు, తెలంగాణ తల్లుల కడుపుకోత చూడలేక సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే రాష్ట్రం కెసిఆర్ కుటుంబ కబంధ హస్తాల్లో బంధీ అయిపోయిందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాదించుకుంటే నీళ్ల, నిధులు, నియామకాలు, దక్కుతాయని పోరాడి సాదించుకోవడం జరిగిందన్నారు. సాదించుకున్న తెలంగాణలో ఒక్క కేసిఆర్ కుటుంబానికి మాత్రమే ప్రయోజనం దక్కిందన్నారు. నిధులు వారికే దక్కాయని నియామకాల ఊసే లేదని, నీళ్ల వారి పంటపొలాలకు దక్కాయని ఆరోపించారు. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దీనికి నైతిక బాధ్యత కేసిఆర్ కుటుంబం వహించాలన్నారు. డబుల్‌బెడ్‌రూం అన్న కేసిఆర్ ఎక్కడ ఇచ్చారో చూపాలన్నారు. 100తప్పులు జరిగాయని ఇక శిశుపాలునికి పట్టిన గతి పడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కేసిఆర్ నమ్ముకున్నది మద్యం, డబ్బు పంపిణీ అన్నారు. ఇలాంటి మత్తులో ప్రజలు మునగవద్దని, గడీల దొరల పాలన బొంద పెట్టాలన్నారు. మరిపెడ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని హామి ఇచ్చారు.

# కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణలో కర్ణాటక సర్కార్ ప్రకటనలు ఇవ్వడాన్ని ఈసీ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎస్‌కు... కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. ప్రకటనల జారీ ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుందని... ఈసీ తన లేఖలో పేర్కొంది. మంగళవారం సాయంత్రం 5లోపు వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ప్రకటనలు ఆపివేయాలని సూచించింది. ప్రకటనల జారీపై సంబంధిత శాఖ కార్యదర్శిపై చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలపాలని లేఖలో పేర్కొంది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు ఈసీ సమాచారం పంపింది. తెలంగాణలో కర్ణాటక ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్నారంటూ... బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. రాష్ట్రంలో ఎన్నికల వేళ స్థానిక మీడియాలో... కర్ణాటక ప్రభుత్వ ప్రచారాలను తప్పుబడుతూ తమ ఫిర్యాదులో పేర్కొన్నాయి. బిజెపి,బిఆర్ఎస్ ఫిర్యాదులపై స్పందించిన ఈసీ.. ప్రకటనల కోసం కర్ణాటక ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని తెలిపింది. కర్ణాటక సర్కార్ కనీసం దరఖాస్తు చేయలేదని పేర్కొంది.



ప్రచారంలో జెపి నడ్డా మాట్లాడుతున్న దృశ్యం

# తెలంగాణలో అవినీతి పాలన

బిజెపి పాలిత రాష్ట్రాల్లో విద్య, వైద్యం ఎంతో అభివృద్ధి: జెపి నడ్డా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణలో 10 సంవత్సరాలు అవినీతి పాలన జరిగిందని అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిజెపి జగిత్యాల అభ్యర్థి భోగ శ్రావణికి మద్దతుగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జగిత్యాలలో రోడ్‌షో నిర్వహించి అంగడి బజార్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా మాట్లాడుతూ ఎందరో ప్రాణాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలు పరిపాలించాలన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు జూట పార్టీలని ఈ పార్టీలను ప్రజలు నమ్మొద్దని బిజెపి పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తామని దేశంలో బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో మేం పెట్టిన మేనిఫెస్టో ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణలో కూడా మా అధికారం వచ్చిన వెంటనే అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే మళ్లీ దగాపడతారు

కాంగ్రెస్‌కు ఓటేసి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసుకోండి: ప్రియాంక గాంధీ



సోమవారం భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడుతున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ

**భువనగిరి, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతన్న ఎన్నికలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు, తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు మధ్య జరుగుతున్న యుద్ధమని, ప్రజలు దీర్ఘంగా ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని ప్రియాంక గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మరోసారి దగా పడి మోసానికి గురవుతారని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అములు చేసి రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలో భాగంగా యాద్రాద్రి జిల్లా భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార సభకు వేలాదిమంది తరలివచ్చారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వారి ఉద్దేశించి ప్రసంగించారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు . రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ రెండు పార్టీల ఒప్పదంతోటే అటు దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల తప్పా కొత్త ప్రాజెక్టులు నిర్మించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే అవినీతి కుంభకోణంలో పేరుకుపోయిందని ఆమె అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే నాథుడే లేడని ఆయన అన్నారు.

# పంట పెట్టుబడి ఇస్తే కాంగ్రెస్‌కు కడుపు మంట ఎందుకు?

మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** రైతుల పంటకు పెట్టుబడి ఇస్తే కాంగ్రెస్ వాళ్లకు కడుపుమంట ఎందుకు అంటూ ఎక్స్ (ట్విట్టర్)లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. ఎరువులకు, విత్తనాలకు పైసలిచ్చే... రైతుబంధును బంద్ పెట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.
వ్యవసాయం చేసే రైతులపైన పగ ఎందుకని అడిగారు. అన్నదాతకు సాయం అందకుండా అడ్డుపుల్లలు వేసి వికృతానందం పొందుతున్నారెందుకని కాంగ్రెస్ పార్టీపై కెటిఆర్ ధ్వజమెత్తారు.
దుక్కిదున్నే రైతులపై ద్వేషం ఎందుకని... అన్నంపెట్టే రైతుల మీద అక్కసు ఎందుకంటూ మంత్రి ఆరోపించారు. కర్షకుడికి కడుపునిండా కరెంట్ ఇస్తుంటే చూసి ఓర్వలేని బుద్ధి ఎందుకు అంటూ విమర్శించారు.

# తెలంగాణ అభివృద్ధి బాధ్యత కూడా కాంగ్రెస్‌దే

మాజీ కేంద్రమంత్రి జైరాం రమేష్



**హైదరాబాద్, నవంబరు 27,ప్రభావార్త:** తెలంగాణ ప్రజలను కెసిఆర్ నమ్మించి మోసం చేశారని రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర అభివృద్ధి బాధ్యత కూడా తీసుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి జైరాం రవమేష్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజల భవిష్యత్ నిర్ణయించబడుతుందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని అయినప్పటికీ కెసిఆర్ మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కెసిఆర్ మోసాన్ని గుర్తించి కాంగ్రెస్‌కు పట్టం కడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారెంటి స్కీంలను ప్రకటించిందని. దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన స్కీంలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసేందుకు తమపార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అప్పులను కట్టడి చేస్తే ..ఆరుగ్యారెంటీ స్కీమ్‌లతోపాటు మరిన్ని స్కీమ్‌లను ప్రజలకు అందించే వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. ధనికరాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చిన కెసిఆర్ దేశంలోనే ఫర్‌క్యాప్ట ఆదాయంలో నెంబర్ వన్ అని మాయమాటలు చెబుతున్నారని దేశంలో ఫర్‌క్యాప్ట ఆదాయంలో హర్యానా, కర్ణాటక రాష్ట్రాలు ముందజంలో ఉన్నాయన్నారు.

# కెసిఆర్ పాలనలో అభివృద్ధి శూన్యం

త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్
ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే



ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్

**ఇబ్రహీంపట్నం, నవంబరు 27, ప్రభాతవార్త:** పదేండ్ల పాలనలో తెలంగాణలో కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ విమర్శించారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పోల్కంపల్లి, దండుమైలారం, ఆరుట్ల, గ్రామల్లో సిపిఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... బిజెపి,బిఆర్ఎస్ ఒక్కటేనని బిఆర్ఎస్‌కు ఓటేస్తె బిజెపికి ఓటేసినట్లేనని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కయ్యి దేశాన్ని ఖూని చేస్తుందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాది కల్పించడానికి ఉపాధి హామీ పథకాన్ని సిపిఐ(ఎం) పోరాడి తీసుకవచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పెరిగిన ధరలకు అనుగూణంగా ఉపాధి హామీ పథకాన్ని 200ల రోజులకు పెంచి రూ.600వేతనం ఇవ్వాలని ప్రభుత్వన్ని సిపిఐ(ఎం) పార్టీనే డిమాండ్ చేస్తుందని పెర్కొన్నారు.
బిఆర్ఎస్ తన అధికారాన్ని తప్ప ప్రజాసమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. దేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యంగాన్ని నిర్వీర్యం చేసి దళిత, గిరిజన, పేదల హక్కులను కాలరాసే కుట్రలు చేస్తుందని అదే ప్రయత్నం తెలంగాణలోను జరుగుతుందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ శత్రువులని ప్రజలను నమ్మించి కేంద్రంలో దోస్తీ చేస్తుందని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో నిరుద్యోగుల, ఉద్యోగుల, రైతాంగ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. నూతన పెన్షన్ విదానంతో రిటైర్డ్ ఉద్యోగుల బ్రతుకు భరోస లేకుండా పోయిందని ఈ విధానాన్ని సిపిఐ(ఎం) పాలిత రాష్ట్రాల్లో నివారించగలిగామని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్ముడం సిగ్గుచేటన్నారు.



సోమవారం ఉదయం తిరుమలేశుని ధ్వజస్తంభంవద్ద మొక్కుతున్న ప్రధాని మోడీ

# తరిమి కొట్టండి

>> మంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు. హుజూర్‌బాద్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఫాంహౌస్ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ట్రైలర్ చూపించిన గడ్డ కరీంనగర్ అని తెలిపారు. తెలంగాణలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ఖేల్ ఖతం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణకు చేకూరిన ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు. యావత్ తెలంగాణ .. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా .. నేను ఎక్కడకు పోయినా తెలంగాణ అంతా ఒక్కటే మాట చెప్తోందని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వంలో తొలి సిఎం బిసి వర్గం నుంచే ఉంటారని బిజెపి హామీ ఇస్తుందన్నారు.

రాబోయే 5 సంవత్సరాలు తెలంగాణ ప్రగతి కోసం చాలా ముఖ్యమైనవని, ఎందుకంటే తెలంగాణ ప్రస్తుత వయస్సు 10 సంవత్సరాలు అని చెప్పారు. తెలంగాణకు బిజెపి ప్రభుత్వం చాలా అవసరమన్నారు. దేశ అభివృద్ధిలో బిజెపి మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఎవరైనా దేశం కోసం ఓటు వేసామంటే, అది బిజెపికే అని అర్థమవుతుందన్నారు. తెలంగాణలో పరివర్తన కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో మార్పు నిశ్చయమని, ప్రజలు బీఆర్‌ఎస్‌ను పరుగెత్తించి, కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం కేసిఆర్ ప్రజలను మోసం చేసేందుకు ఎలాంటి అవకాశం వదిలిపెట్టరని ఆరోపించారు. అవినీతి, కుటుంబ రాజకీయాలు అంటేనే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ గుర్తొస్తాయన్నారు. కాంగ్రెస్ సభ్యులకు గ్యారెంటీ లేదు, వాళ్ళు ఎప్పుడైనా బీఆర్‌ఎస్‌లో చేరుతారని, అందుకే ఎవరూ కాంగ్రెస్‌కు ఓటు వేయరని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మళ్ళీ కేసిఆర్‌ను గద్దె ఎక్కించడమేనని, అందుకే పొరబాటున కూడా కాంగ్రెస్‌ను ఓటు వేయవద్దన్నారు. మార్పునకు ఒకటే ముందు, కమలం బటన్ నొక్కి బిజెపిని గెలిపించాలని కోరారు.

బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం మోడీ సర్కారు నిధులు ఇచ్చిందని, కానీ కెసిఆర్ సర్కారు అడ్డుకుందని కెసిఆర్ కరీంనగర్‌ను లండన్ చేస్తానని తప్పుడు వాగ్దానం చేశారని, కానీ బిజెపితోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కెసిఆర్ సాగునీటి పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి గురించి తెలంగాణ ప్రజలకే కాదు, యావత్ దేశ ప్రజలకు తెలుసునని తెలిపారు. అవినీతికి పాల్పడిన బీఆర్‌ఎస్‌కు తగిన శిక్ష పడాలా, వద్దా అని ప్రజలను ప్రశ్నించారు. తెలంగాణకు బిఆర్‌ఎస్ సర్కారు కాదు, కాంగ్రెస్ సర్కారు కాదు, గడిచిన పదేండ్ల పాలనలో గ్యారెంటీలను పూర్తి చేసే బిజెపి సర్కారు తెలంగాణకు కావాలన్నారు. అందరికి ఉచిత రేషన్ ఇవ్వడం, ఉచిత వైద్యం అందించడం, చవక ధరకు మందులు అందించడం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కేసిఆర్ పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని, కానీ కేంద్ర ప్రభుత్వం పేదలకు లక్షల ఇండ్లు కట్టిస్తే వాటిని తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందకుండా చేసిందని విమర్శించారు.

బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్కువగా ఉన్నాయని, కానీ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్ రూపంలో ప్రజల నుండి డబ్బులు లూటీ చేస్తుందన్నారు. బిజెపి సర్కారు ఇచ్చిన తొలిరోజే పెట్రోల్ బంకులో ప్రజలకు తేడా చూస్తారని తెలిపారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ నావ మునిగిపోతుందని ఆ విషయం బీఆర్‌ఎస్‌కు కూడా అర్థమయ్యిందన్నారు. డిసెంబర్ 3న వాళ్ళ కరెంటు కట్ అవుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక లిక్కర్ స్కాం దర్యాప్తు వేగవంతమవుతుందన్నారు. పొరబాటున రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే వాళ్ళకు తెలంగాణ ఏటీఎం అవుతుందన్నారు.ఒక రోగాన్ని తగ్గించేందుకు మరొక రోగాన్ని తెచ్చుకోవద్దన్నారు.తెలంగాణ అభివృద్ధికి నాకు సపోర్టు చేస్తూ బీజేపీని గెలిపించండి అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ బీజేపీ పార్టీ సూపర్ ఫాస్ట్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ఒక్క ఛాన్స్ ఇవ్వండి .. బండి సంజయ్**

ప్రజల కోసం ఇన్నాళ్ళు పోరాడిన .. నాకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి కరీంనగర్‌కు రక్షణ కవచంగా నిలుస్తా అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ ఎస్ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ సిటీ నిధులు, గ్రామీణ సడక్ యోజన నిధులు, జాతీయ రహదారులిచ్చిందెవరు? ఈ దేశ అభివృద్ధికి నిధులిచ్చిందెవరో ప్రజలు గమనించాలన్నారు. డబ్బు సంపాదన ఉంటే బండి సంజయ్ 2 సార్లు జైలుకు వెళ్ళేవాడా అని వ్యాఖ్యనించారు. దయ చేసి కరీంనగర్‌లో పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండన్నారు. ఎవరు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఎవరి కష్టార్జితంతో కరీంనగర్‌లో ఇట్లాంటి వాతావరణం చేశారో ఆలోచించండి అని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అప్పులు తీరి సుస్థిర పాలనతో అభివృద్ధి చేయడం సాధ్యమన్నారు.



ఆదివారం ఒడిశాలోని పరదీప్‌లో బోయితాబంధన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# పట్టం కట్టండి

>> అంజయ్య యాదవ్‌ను గెలిపించే బాధ్యత మీదే నని ఆయన సభకు హాజరైన ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలు తెలిపారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపుకు మద్దతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ వాళ్లు ఎన్నికల్లో గెలవాలనే లక్ష్యంతో అభాండాలు, అబద్ధాలు ఆడుతున్నారని, వారు ఎన్ని కుట్రలు చేసిన వచ్చేది మాత్రం మన ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రైతు బంధు పైసలు పడకుండా చేసింది వారే, 3 గంటల కరెంటు చాలు అంటుంది వారే, పటిష్టంగా తయారు చేసిన ధరణిని తీసేస్తామంటుంది వారే అంటూ ఆయన తనదైన శైలిలో కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడ్డారు. ఎన్నికల కమీషన్ రైతు బంధుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన మళ్లీ ఆపింది ఈ కాంగ్రెసోళ్లే అని ఆయన మండి పడ్డారు. రైతు నోటికాడి బుక్కను గుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మళ్లీ ఎనకటి దరిద్రపు రోజులే వస్తాయని విమర్శించారు. వచ్చే 5 ఏళ్లను ఉజ్వల భవిష్యత్తును అందించే ఆయుధం మీ చేతుల్లో ఉందని, ఆలోచించి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ కుట్రలను పసిగట్టి వారికి ఓట్లు వేయొద్దని, మళ్లీ ఆ పొరపాటు చేయొద్దని ఆయన ప్రజలకు తెలిపారు.

**షాద్‌నగర్‌కు మెట్రో రైలు....**

అంతర్జాతీయ విమానాశ్రాయనికి అత్యంత సమీపంలో ఉన్న మీ షాద్‌నగర్ ప్రాంతానికి మెట్రో రైలు తీసుకువచ్చే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. షాద్‌నగర్ వరకు మెట్రో వస్తే ఇక్కడి భూములు మూడింతలు పెరుగుతాయని ఆయన స్పష్టంచేశారు. అదేవిధంగా ఇక్కడి ప్రాంతానికి సాగు,తాగునీరు అందించే బాధ్యత సహితం నాదేనని, మీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును కచ్చితంగా ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సాగునీరు కోసం ఉద్దండపూర్ నుంచి సహితం నీరు అందిస్తామని ఆయన తెలిపారు.

**వజ్రతునక లాంటి మీ అంజన్నను గెలిపించాలి...**

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజన్న మొదటి నుంచి నా వెంటే ఉన్నాడు. తను చీమకు కూడా అన్యాయం చేయని గొప్ప మనిషి అని ఇలాంటి వారు చాలా తక్కువగా ఉంటారని, ఆయనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మీదేనని సీఎం అన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే ఇలాంటి ఎమ్మెల్యే మీకు ఉండటం మీ అదృష్టమని, ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటాడని ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి కేసీఆర్ కొనియాడారు.

**'రేషన్ కార్డు దారులకు 5లక్షల బీమా సౌకర్యం'**

రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికి 5లక్షల భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు రౌండ్‌ద క్లాక్‌గా తాగు నీరు అందించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించినా నేను నియోజకవర్గ ప్రజలపై అలగలేదని, సంగారెడ్డికి మెడిక్ కళాశాల, నర్సింగ్ కళాశాలలు మంజూరు చేశామన్నారు. గత కాంగ్రెస్ పాలనను, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను ప్రజలు బేరీజు వేసకుని ఓట్లు వేయాలని సూచించారు.

## కరెంటా! కాంగ్రెస్సా?

>> వేయాలని అన్నారు. సిఎం కెసిఆర్ అడగకుండానే ములుగు జిల్లాను ఏటూర్‌నాగారం రెవెన్యూ డివిజన్‌ను, ములుగు మెడికల్ కళాశాలను మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించిన తరువాత ఏటూర్‌నాగారంలో బస్ డిపో, కమలాపూర్‌లో బిల్ట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. బిజెపి ప్రభుత్వ పాలనలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, మోడీ ప్రియమైన ప్రధాని కాదని, పిరమైన ప్రధని అని ఎద్దేవా చేశారు. జనవరిలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లను అందజేస్తామని అన్నారు.

## ఆగని ఐటి సోదాలు

>> ఇంకా రెండు రోజుల గడువు మాత్రమే వున్న సమయంలో ప్ర చారంలో బిజీగా వున్న వేళ సంపత్‌కుమార్ ఇంట్లో ఐటి అధికారులు అర్ధరాత్రి వేళ దాడులు నిర్వహించడంతో ఆయన సతీమణి ఒక్కసారిగా అనారోగ్యం పాలయ్యారు. దీంతో ఆమెను ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందించడంతో కోలుకున్నారు. దాడుల సమయంలో సంపత్‌కుమార్ ఇంట్లో లేరని తెలుస్తోంది.

## 4 నుంచి పార్లమెంటు

>> ట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది.ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

## పవన్ రోడ్‌షో

>> సేన పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే కూకట్‌పల్లిలో ఆదివారం నియోజకవర్గంలో అమిత్‌షాతో కలిసి పవన్ కల్యాణ్ ప్రచారంలో పాల్గొన్నారు. నేడు ప్రచారానికి చివరి రోజు కావడంతో పవన్ సొంతంగా రోడ్ షోను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటకు బాలానగర్ నుంచి హస్మత్‌పేట అంబేద్కర్ విగ్రహం వరకు సాగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. బాలానగర్ చౌరస్తా నుంచి మొదలు కానున్న రోడ్ షో న్యూబోయిన్‌పల్లి సిగ్నల్ క్రాస్ నుంచి వయా బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ మీదుగా ఓల్డ్ బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్, హస్మత్‌పేట బస్టాప్, అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ షో కొనసాగున్నట్టు పార్టీ నేతలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా ప్రేమకుమార్ బరిలో ఉన్నారు.

## ఏచూరి ప్రచారం

>> టున్నారు. రెండు నియోజకవర్గాల్లో కూడా ఆయన నేడు మధ్యాహ్నం జరిగే రోడ్‌షోలో ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం 19 స్థానాల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఇప్పటికే విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల ప్రచారంతోపాటు .. సిపిఎం పార్టీ అభ్యర్థుల తరఫున పార్టీ కేంద్ర నాయకత్వం ప్రచారంలో పాల్గొంటుంది. సిపిఎం పార్టీ ఎవరితో పొత్తు లేకుండానే ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. సిపిఐ పార్టీ కాంగ్రెస్‌తో ఉన్న పొత్తు మూలంగా కొత్తగూడెంలో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. మిగిలిన 118 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:27/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 527263
2nd Prize Rs.7000/- 59726
3rd Prize Rs.3500/-
13017 27563 27986 40187 49783
54602 54753 58242 74033 89035
4th Prize Rs.200/-
1098 1496 2288 3196 5183 5472 6127
6340 8193 8639
5th Prize Rs.100/-
0308 0711 0946 3453 4537 5961 6811
7223 7319 7404
6th Prize Rs.50/-
0034 0745 2063 4410 5955 7028 8273
0081 0765 2323 4524 5978 7087 8486
0110 0786 2450 4549 6043 7155 8616
0155 0811 2457 4666 6170 7290 8712
0166 0984 2601 4700 6334 7538 8930
0209 1089 2715 4852 6400 7890 8951
0294 1338 2755 4980 6421 7916 9283
0346 1342 3382 5002 6500 7926 9797
0360 1404 3502 5202 6568 7951 9898
0378 1493 3545 5341 6621 7960 9915
0398 1569 3569 5390 6723 8059
0451 1574 3592 5451 6739 8067
0518 1767 4333 5679 6806 8124
0579 1953 4395 5748 6823 8231
0663 2032 4409 5849 6864 8263

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 651138
2nd Prize Rs.7000/- 73976
3rd Prize Rs.3500/-
00898 02570 17407 36854 46305
58086 66259 66554 81214 94309
4th Prize Rs.200/-
1506 1739 2380 4239 5085 6831 9740
9805 9830 9887
5th Prize Rs.100/-
0962 2103 2150 4829 5851 5865 6186
7347 8352 8847
6th Prize Rs.50/-
0024 1863 3118 4352 5591 7415 8839
0042 1865 3124 4376 5817 7416 8864
0222 1976 3172 4538 5844 7582 8954
0257 2135 3236 4572 5888 7759 8995
0295 2289 3331 4613 6075 7965 9118
0343 2329 3399 4704 6276 8007 9233
0733 2527 3415 4726 6605 8062 9404
1093 2594 3489 4859 6619 8104 9628
1288 2689 3506 4882 6629 8145 9899
1313 2744 3511 5098 6642 8174 9917
1455 2749 3717 5124 6946 8212
1540 2880 3757 5185 7110 8271
1560 2888 3818 5285 7192 8370
1736 2927 4145 5452 7292 8415
1850 3062 4314 5582 7397 8456

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:27/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 841390
2nd Prize Rs.7000/- 36079
3rd Prize Rs.3500/-
00508 04882 11037 13116 16210
21113 24307 46911 65442 86757
4th Prize Rs.200/-
3020 3936 3976 4456 5479 5610 6168
6600 7693 8565
5th Prize Rs.100/-
0038 1945 2810 3553 5216 5831 6328
6916 7160 7456
6th Prize Rs.50/-
0009 1648 2703 4375 5749 7167 8489
0120 1686 2963 4461 5794 7351 8677
0162 1730 3295 4488 5796 7374 8751
0236 1775 3310 4732 6094 7447 8955
0311 1883 3348 4908 6098 7478 9109
0525 1933 3467 4999 6113 7728 9450
0951 2032 3567 5042 6115 7811 9456
1128 2036 3702 5090 6202 8015 9523
1152 2099 3767 5104 6323 8093 9568
1264 2162 3988 5187 6347 8178 9769
1271 2460 4002 5240 6423 8259
1301 2498 4010 5441 6476 8352
1421 2629 4082 5519 6543 8409
1467 2665 4087 5742 6763 8440
1596 2674 4157 5744 6867 8444

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 972625
2nd Prize Rs.7000/- 48436
3rd Prize Rs.3500/-
08970 11105 13267 15370 27894
47536 47754 55673 60088 90487
4th Prize Rs.200/-
0410 0993 2045 3880 4647 5690 6381
7720 7849 8757
5th Prize Rs.100/-
1528 1766 2519 3014 3946 3988 5698
5702 7270 7663
6th Prize Rs.50/-
0060 1618 2655 4730 5786 7295 8885
0111 1648 2667 5228 5903 7306 8926
0118 1703 3099 5232 6026 7463 9173
0136 1876 3442 5287 6093 7511 9278
0142 2014 3572 5294 6195 7709 9503
0185 2128 3643 5353 6332 7816 9514
0397 2171 3743 5413 6506 7828 9540
0522 2190 3812 5561 6515 7880 9543
0671 2232 3845 5629 6550 8129 9705
0912 2330 3999 5641 6688 8166 9993
0965 2344 4013 5716 6701 8352
0969 2441 4310 5746 6953 8597
1248 2443 4522 5755 7152 8600
1300 2603 4595 5759 7195 8606
1522 2645 4660 5765 7274 8822

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:27/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 216649
2nd Prize Rs.7000/- 81628
3rd Prize Rs.3500/-
00906 10778 12089 23122 28516
32064 67485 68179 79924 80910
4th Prize Rs.200/-
1401 3256 4941 5135 6054 6279 6582
6966 7443 8051
5th Prize Rs.100/-
1092 1204 1266 2158 2405 4150 4905
5130 5390 6884
6th Prize Rs.50/-
0029 1723 3606 5359 6625 7692 8984
0189 1872 3884 5415 6676 7729 9018
0369 1878 4012 5464 6772 7766 9041
0459 1972 4134 5510 6801 7801 9259
0612 2027 4314 5758 6862 8067 9268
0689 2093 4573 5881 7046 8138 9337
0791 2130 4666 5945 7073 8148 9398
1005 2500 4700 6107 7154 8183 9454
1184 2634 4779 6238 7155 8235 9497
1371 2807 4933 6268 7383 8388 9705
1374 2895 4985 6301 7420 8685
1391 3114 4996 6307 7428 8710
1550 3155 5046 6510 7453 8875
1636 3257 5054 6538 7467 8921
1658 3457 5121 6562 7505 8947

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 768251
2nd Prize Rs.7000/- 65789
3rd Prize Rs.3500/-
00091 14331 14990 31211 48514
50206 56027 70744 80300 84519
4th Prize Rs.200/-
0190 2521 2817 3672 5463 6997 7534
9230 9621 9763
5th Prize Rs.100/-
0317 1627 1642 2728 3796 3964 7053
8139 8367 9475
6th Prize Rs.50/-
0120 1051 2435 4185 5404 7302 9013
0196 1096 2522 4227 5412 7328 9161
0221 1100 2580 4319 5713 7480 9170
0276 1107 2684 4326 5830 7557 9231
0298 1138 2938 4334 5999 7686 9268
0382 1348 3042 4418 6183 7700 9500
0479 1531 3112 4421 6311 7962 9593
0488 1534 3134 4426 6482 8104 9651
0588 1574 3416 4595 6533 8186 9708
0677 1591 3425 4755 6608 8372 9941
0735 1727 3431 4765 6674 8416
0845 1986 3475 4796 6722 8419
0857 2303 3570 5200 7198 8528
0944 2360 3716 5267 7269 8566
0988 2398 3918 5351 7281 8992

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:27/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 526145
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
00814 02432 13098 17554 18510
20848 27349 35806 41460 98689
4th Prize Rs.200/-
0393 0758 1054 1479 3453 4112 6338
7867 9247 9573
5th Prize Rs.100/-
1916 1924 2000 3216 3320 4157 4889
5570 6357 9081
6th Prize Rs.50/-
0038 1811 3621 4999 6879 7967 8948
0200 1910 3718 5088 6920 8068 9129
0205 1956 3766 5165 6962 8143 9219
0305 1992 3870 5184 7068 8177 9382
0506 2001 3874 5457 7072 8212 9471
0509 2490 4225 5508 7193 8245 9474
0604 2631 4230 5611 7239 8403 9500
0720 2632 4349 5689 7305 8462 9534
0749 2758 4380 5814 7376 8463 9854
0908 2946 4412 6029 7441 8489 9863
0978 3118 4423 6159 7688 8560
1067 3250 4482 6295 7732 8602
1746 3280 4549 6482 7791 8658
1774 3292 4717 6663 7932 8896
1804 3525 4834 6706 7942 8943

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 965550
2nd Prize Rs.7000/- 85596
3rd Prize Rs.3500/-
12756 49313 59511 61503 70994
80859 86520 89636 91274 96073
4th Prize Rs.200/-
0557 0708 3323 3375 3938 4883 6566
8292 8470 8957
5th Prize Rs.100/-
0881 2182 3657 5994 6917 7175 7824
7854 9243 9877
6th Prize Rs.50/-
0000 1087 2814 4010 5661 7978 9046
0060 1104 2870 4059 5701 8004 9103
0099 1189 3000 4204 5918 8105 9179
0100 1413 3055 4388 6132 8155 9197
0108 1416 3066 4672 6180 8203 9207
0122 1431 3093 4740 6342 8224 9229
0176 1485 3163 4772 6824 8322 9323
0186 1487 3272 4846 6947 8351 9447
0189 1641 3355 4854 7034 8403 9553
0222 1800 3518 4936 7348 8510 9781
0296 1889 3575 5000 7390 8568
0401 2197 3703 5024 7693 8683
0629 2206 3806 5386 7768 8905
0742 2713 3967 5569 7835 8955
0940 2743 3978 5577 7913 8994

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:27/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 955717
2nd Prize Rs.7000/- 46264
3rd Prize Rs.3500/-
00629 04119 05100 16727 24713
54554 67780 74935 85201 88983
4th Prize Rs.200/-
1927 2002 2106 2959 4606 5217 5537
8009 9817 9873
5th Prize Rs.100/-
1680 1790 1849 3260 3974 4843 5652
9013 9758 9959
6th Prize Rs.50/-
0142 2130 3759 5331 6920 7954 9259
0176 2169 3813 5340 7066 7998 9397
0407 2176 4030 5399 7079 8253 9446
0415 2185 4149 5410 7101 8476 9492
0786 2314 4287 5416 7208 8628 9497
0897 2362 4293 5523 7238 8680 9616
1025 2376 4324 6045 7367 8684 9678
1031 2510 4359 6096 7369 8761 9942
1232 2627 4377 6132 7410 8812 9960
1336 3007 4398 6191 7450 8973 9995
1414 3017 4416 6218 7484 9063
1460 3126 4418 6330 7526 9102
1807 3145 4614 6338 7680 9116
1959 3186 4891 6674 7755 9185
2036 3347 5218 6771 7787 9235

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 836633
2nd Prize Rs.7000/- 52305
3rd Prize Rs.3500/-
14438 26303 28244 32629 36336
39832 43442 60986 66519 73192
4th Prize Rs.200/-
0462 1937 3863 4473 6822 7545 8022
8114 8846 9359
5th Prize Rs.100/-
0180 0408 1179 1809 6028 8193 8312
8879 9757 9992
6th Prize Rs.50/-
0007 1806 3038 4601 6268 7764 9197
0148 1928 3146 4624 6329 7910 9198
0528 1943 3219 4876 6355 7944 9278
0839 1962 3282 4886 6478 8202 9316
0993 2019 3396 5029 6578 8252 9550
1087 2066 3488 5089 6594 8335 9595
1195 2170 3553 5471 6763 8427 9735
1241 2292 3875 5704 6871 8689 9834
1296 2363 3879 5820 6901 8750 9889
1458 2657 3910 5876 6963 8850 9929
1461 2799 4026 5986 7250 8853
1504 2838 4037 5997 7292 8954
1607 2886 4276 6008 7474 8981
1651 2933 4298 6038 7704 9004
1767 3003 4427 6070 7708 9157

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:27/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 258433
2nd Prize Rs.7000/- 82105
3rd Prize Rs.3500/-
14233 25303 36616 47730 58821
69941 71714 82547 82962 93169
4th Prize Rs.200/-
2026 3436 3644 6159 6920 7950 8223
8353 8550 9562
5th Prize Rs.100/-
0349 1154 3322 3359 4489 5155 6081
7576 7913 8904
6th Prize Rs.50/-
0032 1475 3251 4963 6138 7452 9102
0063 1650 3646 5039 6341 7599 9138
0171 1782 3671 5074 6343 7771 9177
0193 1866 3676 5133 6365 7806 9307
0224 1918 3685 5316 6527 8153 9379
0460 2046 3739 5370 6623 8197 9458
0499 2283 4024 5468 6886 8309 9486
0622 2605 4057 5477 6974 8352 9620
0695 2629 4280 5508 6984 8459 9793
0790 2633 4384 5625 7105 8523 9886
0856 2668 4435 5858 7200 8544
1091 2757 4440 5908 7249 8571
1110 2797 4543 5921 7265 8676
1198 2983 4679 6024 7349 8678
1290 3153 4826 6048 7387 8975

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 946707
2nd Prize Rs.7000/- 68970
3rd Prize Rs.3500/-
13834 24419 35217 46131 57253
68652 79338 81236 92389 92983
4th Prize Rs.200/-
0425 1785 1879 2343 2999 4330 6268
9018 9596 9701
5th Prize Rs.100/-
0020 0980 2189 3174 3428 4367 5119
7161 7344 9961
6th Prize Rs.50/-
0280 2140 3822 4851 6190 7058 9295
0359 2144 3832 4884 6240 7251 9340
0483 2206 3940 4993 6417 7444 9349
0807 2523 3985 5026 6465 7571 9359
0879 2641 3993 5059 6500 8125 9449
0880 2657 4031 5204 6618 8180 9513
1128 2751 4040 5308 6661 8181 9524
1139 2793 4053 5477 6666 8283 9777
1238 2896 4078 5513 6755 8301 9917
1360 3198 4120 5711 6780 8660 9998
1412 3382 4149 5761 6839 8806
1575 3611 4645 5860 6899 8817
1656 3659 4742 5864 6941 8838
1697 3706 4774 6095 6952 8953
1831 3780 4783 6109 7024 9271

# అభివృద్ధి, సంక్షేమం

>> రని అన్నారు. భారత ప్రధాని మోడీ పాలనలో అవినీతి రహిత, పారదర్శక జవాబుదారితనంతో కూడిన పాలన ప్రగతి పథంలో భారత దేశం పరిగెడుతుందని పేర్కొన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేళ్ల పాలనలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ స్థానం దిశగా ప్రయాణిస్తుందని అన్నారు. తెలటంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అదేవిధంగా ఉద్యోగుల ప్రయోజనాలతోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతామని అమిత్ షా పేర్కొన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తయిందని, జనవరి 22 రోజున శుభ ముహూర్తం ఏర్పాటుచేసుకొని అయోధ్య రామాలయాన్ని ప్రారంభం చేసుకోబోతున్నామని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలు అయోధ్యలోని శ్రీరాములు వారి దర్శనం ఉచితంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అదేవిధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రదీప్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి, సిలారపు పర్వతాలు, జంగా చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తంగడ రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

# అమలు చూడండి

>> పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏ వర్గానికైనా మేలు జరిగిందా అన్నారు.ప్రాజెక్టు పేరుతో కమీషన్‌లు దండుకున్నారు తప్ప ప్రజలకు కెసిఆర్ చేసిందేమి లేదన్నారు..ప్రజాస్వామ్యంలో ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలన్నారు.పదేళ్ళుగా అటు దేశంలో మోడీ సర్కార్..ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నాయని మోడీ దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి ఒకరికొకరు సహాయం చేసుకుంటున్నారని,ధరణీ పేరుతో మీ భూములను బిఆర్ఎస్ సర్కార్ గుంజుకుందని, దొరల తెలంగాణాలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు.కాంగ్రేస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని భరోసా కల్పించారు. దొరల ప్రభుత్వం కావాలో..ప్రజల ప్రభుత్వం కావాలో తెల్చుకోవాలన్నారు.కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని,అలాగే రాష్ట్రంలో కాంగ్రేస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు పిలుపునిచ్చారు.సమావేశంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతు ఈ కొడంగల్ నాకు అస్థిత్వాన్ని ఇచ్చిందని,పోరాటాన్ని నేర్పిందన్నారు.20 ఏండ్లు రైతులు,విద్యార్థులు, నిరుద్యోగల పక్షాన పోరాడానని, కొడంగల్ గడ్డ నా అడ్డా అంటూ ప్రసంగించారు.మీ బిడ్డ..మీరు నాటిన మొక్క..రాష్ట్రానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిందని,మీరు పెంచిన ఈ చెట్టును నరికేందుకు కేసీఆర్,మోదీ భుజాన గొడ్డలి వేసేందుకు బయలు దేరింద్రన్నారు.కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు..వది వే ఎకరాలు దోచుకుండని అన్నారు.కొడంగల్ సాక్షిగా చెబుతున్నా కేసీఆర్‌కు చర్లపల్లి జైల్లో డబుల్‌బెడ్ రూం ఇల్లు కట్టించడం ఖాయమన్నారు.రాష్ట్రంలో దొరల పాలన పోవాలి..ఇందిరమ్మ రాజ్యం రావాలని పిలుపునిచ్చారు.సభలో జిల్లా కాంగ్రేస్ అద్యక్షులు రామోహన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలతో పాటు అన్ని మండలాల నుంచి కాంగ్రేస్ నాయకులు,రేవంత్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

# రైతుబంధుకు మళ్లీ బ్రేక్

>> పెట్టుబడి సాయం గురించి ప్రస్తావించరాదని, అదే విధంగా ఎన్నికల్లో లబ్ధి పొందేలా వ్యాఖ్యలు చేయరాదని ఎన్నికల సంఘం ముందే షరతులు విధించింది. అయితే రైతు బంధు పథకం నిధుల విడుదలకు సంబంధించి మంత్రులు, కొందరు ప్రజా ప్రతినిధులు ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేయడంతో అనుమతిని ఉపసంహరించుకున్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణలో ప్రస్తుత యాసంగి పంట సీజనుకు సంబంధించి రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం పంపిణీకి కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం రాత్రి అనుమతి ఇచ్చింది. ఈ నెల 28వ తేదీ వరకూ చెల్లింపులు చేపట్టాలని నిబంధనలు విధించింది. 2018 అక్టోబరు 5వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా చెల్లింపులను పూర్తి చేయాలని నిర్దేశించింది. కాగా యాసంగి సీజన్ ఆరంభానికి ముందు తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు నిధులను విడుదల చేస్తోంది. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం యాసంగి సీజన్‌కు రైతు బంధు నిధులను విడుదల చేయ లేదు. అయితే ఇది గతం నుండి కొనసాగుతున్న పథకమని, దీనికి కోడ్ వర్తించదని, యదావిధిగా ఈ పెట్టుబడి సాయాన్ని అందించేందుకు అనుమతించాలని తెలంగాణ ప్రభుత్వం గత నెలలో ఎన్నికల సంఘానికి కోరుతూ లేఖ రాసింది. దాన్ని పరిశీలించిన ఎన్నికల సంఘం మూడు రోజుల క్రితం రైతులకు నిధుల విడుదలకు అనుమతి ఇచ్చింది. ఈ నెల 28వ తేదీ సాయంత్రానికి ప్రచార గడువు ముగుస్తున్నందున, అప్పటి నుండి ఈ నెల 30వ తేదీన పోలింగ్ ముగిసేంత వరకూ నిధులను జమ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి మ.2.05, రోహిణి మ.1.31,
వ.రా.7.13-8.51, దు.ఉ.8.33-9.18
2) రా.10.38-11.29
శుభసమయం ఉ.7.00-7.45, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనులపట్ల మీ శ్రద్ధ తగ్గినట్లు అనిపిస్తుంది. అయినప్పటికీ అదృష్టం అండగా నిలుస్తుంది. వస్తులాభం.

**వృషభం:** ఇతరులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలలో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం:** అనుకూలమైన ఓ సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకుంటారు. ఆశించిన సెలవులు మంజూరవుతాయి.

**కన్య:** ఆదాయ మార్గాలు వృద్ధి చేసుకునే విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. దైవ దర్శనం.

**తుల:** వృత్తి వ్యాపారాభివృద్ధికి దోహద పడే ప్రణాళికలను అమలు పరుస్తారు.

**వృశ్చికం:** మధ్యవర్తిత్వాలు లాభించవు. సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**ధనుస్సు:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభ సూచన. ఒప్పందాలు లాభిస్తాయి.

**మకరం:** నూతన గృహం కొనుగోలు యత్నాలు దాదాపు పూర్తవుతాయి.

**కుంభం:** శాస్త్రసాంకేతిక విషయాలపైన ఆసక్తిని చూపుతారు.

**మీనం:** నేడు జరిపే విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు అనుకూలఫలితాలను ఇస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# పాక్‌లో 2025 ఛాంపియన్ ట్రోఫీ

## భారత్ రాకుంటే పరిహారం చెల్లించాల్సిందే

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసిన పాక్ బోర్డు




**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పాక్‌లో జరిగే 2025 ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌కు సంబంధించి భద్రత, రాజకీయ కారణాలతో తమ దేశ పర్యటనకు భారత్ నిరాకరిస్తే అందుకు పరిహారం చెల్లించాల్సిందేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. 2025లో జరగబోయే ఛాంపియన్స్‌ట్రోఫీ నిర్వహణ హక్కులకు సంబంధించి అగ్రిమెంట్‌ను తమతో చేసుకోవాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) పాకిస్తాన్ క్రికెట్ (పిసిబి) బోర్డు తేల్చిచెప్పింది. ఒక వేళ వివిధ కారణాలను సాకుగా చూపి పాకిస్థాన్‌లో పర్యటించడానికి భారత్ క్రికెట్ జట్టు నిరాకరించినట్లయితే అందుకు తమకు తగు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీకి హోస్ట్‌గా పాకిస్థాన్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గుర్తించింది. కానీ అందుకు సంబంధించిన ఒప్పందాన్ని మాత్రం ఇంకా చేసుకోలేనది సమాచారం. మరోవక్క 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించే విషయమై చర్చించేందుకు అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డుతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ జకా అష్రప్, సిఒఒ సల్మాన్ నసీర్ భేటీ అయ్యారు. భారత్ క్రికెట్ బోర్డు తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించేందుకు మరోసారి నిరాకరించే అకాశాలపై ఇందులో చర్చించారు. దీంతో పాటు ఏ పరిస్థితులో నైనా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఈ క్రికెట్ టోర్నమెంట్‌పై ఏపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేసింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ నిరాకరిస్తే స్వతంత్ర భద్రతా ఏజెన్సీని నియమించాలని సూచించింది. దీంతో పాటు, భారత్ సమా టోర్నీలో పాల్గొనే జట్టు భద్రతా పరిస్థితులను అంచనా వేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం, భద్రతా అధికారులతో ఏజెన్సీ అనుసంధానం చేయగలదని అంతర్జాతీయ క్రికెట్ మండలికి పాక్ బోర్డు తెలిపింది.

గత రెండేళ్లలో ఎలాంటి భత్రా పరమైన సమస్యలు లేకుండానే అనేక అగ్రశేణి జట్లు పాకిస్థాన్‌లో పర్యటించాయని వెల్లడించింది. ఇదే సమయంలో పాకిస్థాన్, భారత్ ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్థాన్‌లో ఆడకుండా భారత్ మళ్లీ వెనక్కి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని పాకిస్థాన క్రికెట్ బోర్డు పదే పదే పేర్కొంది.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిధ్యమిచ్చే హక్కులను పాక్ వదలుకోబోదని స్పష్టం చేసింది. అయితే ఇదే సందర్భంలో పాకిస్థాన్‌లో ఇండియన్ క్రికెట్ టీమ్ పర్యటించే విషయమై భారత్ ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నట్లు సమాచారం. కాగా ఈ ఏడాదాది అగస్టులో పాక్-శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఆసియా కప్‌లో దాయాది దేశానికి వెళ్లేందుకు భారత్ నిరాకరించింది, భారత్ క్రికెట్ జట్టు మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడింది.




## భారత్ పర్యటనకు అఫ్ఘాన్ జట్టు

### షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ పర్యటనకు గాను ఆఫ్ఘాన్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. జనవరి 11వ తేదీ నుండి 17 వరకూ భారత్‌తో ఆఫ్ఘాన్ జట్టు మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ విషయాన్ని ఆఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) నిర్ధారించింది. భారత్, ఆఫ్ఘాన్‌లు ఇప్పటి వరకూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించే మ్యాచ్‌లలో తప్ప నేరుగా తలపడింది ఇప్పటి వరకూ ఏదీ లేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధా లను పెంచుకునేందుకు గాను ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో అనూహ్యమైన ఫలితాలతో ప్రశంసలు పొందిన ఆఫ్ఘానిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారి భారత్ పర్యటనకు రానుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆఫ్ఘానిస్థాన్ భారత్ వేదికగా తలపడుతుండటం ఇదే ప్రథమం. గతంలో ఆఫ్ఘానిస్థాన్ క్రికెట్ జట్టు 2018లో బెంగుళూరు వేదికగా జరిగిన ఏకైక మ్యాచ్ ఆడేందుకు వచ్చింది కానీ వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలను పెంచుకునేందుకు ఈ సీరిస్ ఉపయోగపడుతుందని భారత్, ఆఫ్ఘాన్ క్రికెట్ బోర్డులకు చెందిన ప్రతినిధులు తెలిపారు. వాస్తవానికి ఈ మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఈ ఏడాది జూన్‌లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ముగిసిన తర్వాతే నిర్వహించాలని భావించినా అప్పుడు ఆ నిర్ణయం అమలు చేయడంతో అవాంతరాలు ఏర్పడ్డాయి.



## ఓటమిపాలైన భారత్ బ్యాడ్మింటన్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఆరోటైటిల్ సాధించాలని ఎంతగానో ఆశలు పెట్టుకున్న భారత్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి నిరాశను మిగి ల్చారు. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్- 750 టోర్నీలో సాత్విక్, చిరాగ్ ద్వయం రన్నరప్‌గా నిలిచింది. 71 నిముషాల పాటు హోరా హోరీగాసాగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జంట సాత్విక్, చిరాగ్ 19-21, 21-18, 19-21 స్కోర్‌తో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో ఉన్న చైనా ఆటగాళ్లు లియాంగ్ వై కెంగ్, వాంగ్ చాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. విజేతగా నిలిచిన లియాంగ్, వాంగ్ చాంగ్‌లకు 85,100 డాలర్లు ప్రైజ్‌మనీ, 11 వేల ర్యాంకింగ్ పాయింట్లు, రన్నరప్‌లైన సాత్విక్, చిరాగ్‌లకు 40,250 డాలర్లు ప్రైజ్‌మనీ కింద ప్రకటించారు.

## గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా శుభమన్



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ ప్రమోషన్ కొట్టాడు. వచ్చే ఏడాది 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీలకు గాను గుజరాత్ టైటాన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, ముంబాయికి ట్రేడవడం వల్ల శుభమన్ గిల్‌కు జట్టు సారధ్య బాధ్యతలను గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం అప్పగించింది. రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును నడిపించేందుకు శుభ్‌మన్ గిల్ రెడీ అని గుజరాత్ టైటాన్స్ ట్విట్టర్ వేదికగా సోమవారం పేర్కొంది. ఈ కొత్త జర్నీ స్టార్ట్ చేయనున్న గిల్‌కు శుభాకాంక్షలు అని తెలిపింది. కెప్టెన్‌గా ప్రకటించిన అనంతరం గిల్ స్పందిస్తూ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్ కావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకంతో కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి ధన్యవాదాలు అని చెప్పారు. అంతేకాకుండా రెండు సీజన్లు ఆడిన అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తానని స్పష్టం చేశారు. కాగా శుభ్‌మన్ గిల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌లో 33 ఇన్నింగ్స్‌ల్లోనే 1,373 పరుగులు, 47.34 బంతుల్లో చేశాడు. అందులో 3 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక గత సీజన్‌లోనే 17 మ్యాచ్‌ల్లో గిల్ 890 పరుగులు బాది టోర్నీలోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్‌పై శుభమన్ 60 బంతుల్లో 129 పరుగులు చేసి గుజరాత్ గెలుపులో కీలకంగా మారాడు. అయితే ఇప్పటి వరకూ గుజరాత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ పాండ్య నాటకీయ పరిణామాల మధ్య తన ముంబాయి ఇండియన్స్ జట్టులోకి వెళ్లడం విశేషం. దీంతో శుభ్‌మన్‌ను కెప్టెన్సీ వరించింది. గుజరాత్ టైటన్స్ జట్టు తమ కెప్టెన్ హార్దిక్ పాండ్యను అట్టిపెట్టుకున్నట్లు ప్రకటించినప్పటికీ, తదుపరి కొన్ని గంటల్లోనే సంచలన ప్రకటన చేసింది. హార్దిక్ గుజరాత్ టైటాన్స్‌ను వదిలి పెట్టి ముంబాయిలో చేరనున్నట్లు సమాచారం అందిందని తెలిపింది. 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా, 2023లో రన్నరప్‌గా నిలిపిన కెప్టెన్ మార్దిక్ పాండ్యా రానున్న 2024 సీజన్‌లో ముంబాయి ఇండియన్స్‌కు ఆడేందుకు నిర్ణయించుకుని ఆ దిశగా ఏర్పాట్లు చేసుకున్నాడు అయితే హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్న ముంబాయి, ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను బెంగుళూరుకు ఇచ్చేయడం గమనార్హం.

## ఉగాండా చేతిలో జింబాబ్వే ఓటమి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్, అఫ్ఘానిస్థాన్ వంటి అసోసియేట్ టీములు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వంటి అగ్రశ్రేణి జట్లకు మట్టికరిపించిన జ్ఞాపకాలు మరువక ముందే మరో సంచలనం నమోదైంది. తూర్పు ఆఫ్రికా దేశమైన ఉగండా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ హోదా కలిగిన జింబాబ్వేను ఓడించి ఔరా అనిపించింది. మరోపక్క వచ్చే ఏడాది 2024 అంతర్జాతీయ క్రికెట్ మండలి పురుషుల టీ 20 ప్రపంచ కప్ జరుగనున్న నేపథ్యంలో దీనికి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇందులో భాగంగా ఆఫ్రికన్ రీజియన్ క్వాలిఫయర్స్ పోటీల్లో ఉన్న ఉగండా, జింబాబ్వేను చిత్తు చేసింది. మొదట జింబాబ్వే 138 పరుగులకే కట్టడి చేసిన ఉగండా, అనంతరం లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 39 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 48 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఉగండా బౌలర్లలో భారత సంతతి ఆటగాడు దినేశ్ నక్రానీ తన 4 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు అనంతరం 137 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉగండా మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఉగండా బ్యాటర్లలో అల్పేశ్ రంజానీ 26 బంతుల్లో 40 పరుగులకు 4 ఫోర్లు, 2 సిక్సర్లు, రియాజత్ అలీ షా 28 బంతుల్లో 42 పరుగులతో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రాణించాడు. ఈ టోర్నీలో ఉగండాకు ఇది రెండోవిజయం కావడం విశేషం. తొలి మ్యాచ్‌లో టాంజానియాను ఓడించిన ఉగండా, అనంతరం రెండో మ్యాచ్‌లో నమీబియా చేతిలో ఓటమిపాలైంది. ఆ జట్టు తర్వాతి మ్యాచ్‌లలో నైజీరియా, రువాండా, కెన్యాతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిస్తే ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో చోటు దిక్కించుకునే అవకాశం కలుగనుంది.

## వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలోకి 19 యేళ్ల కుర్రోడు

**ముంబై, నవంబరు 27:** ఒకప్పుడు బిలియనీర్లుగా మారటానికి వ్యాపారులకు అనేక సంవత్సరాలు పట్టేది. కుబేరుడిగా గుర్తింపు తెచ్చుకోవడం కంటే దానిని నిలుపుకోవడం కష్టమని వారు ఇప్పటికీ భావిస్తూనే ఉంటారు. ప్రతి సంవత్సరం ఫోర్బ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల జాబితాను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది యువత వేగంగా సంపద సృష్టించి బిలియనీర్లుగా మారి ఈ జాబితాలోకి వస్తున్నారు. అయితే తాజాగా విడుదలైన లిస్టులో అందరి దృష్టి19యేళ్ల క్లెమెంటే డెల్ వెచియోపై పడింది. ప్రపంచంలో అత్యంత పిన్న వయస్సులో దీనిని అందుకున్న వ్యక్తిగా డెల్ వెచియో నిలిచాడు. క్లెమెంటే తండ్రి ఇటాలియన్ బిలియనీర్ డెల్ వెచియో, అతను ప్రపంచంలోనే అతిపెద్ద కంటి అద్దాల సంస్థ అయిన ఎస్సిలోర్‌లుక్సోటికాకు చైర్మన్‌గా ఉన్నారు. ఆయన 87యేళ్ల వయస్సులో గత యేడాది జూన్‌లో మరణించారు. డెల్ వెచియో నికర సంపద 25.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈయనకు భార్యతో పాటు ఆరుగురు పిల్లలు ఉన్నారు. వీరిలో 2022లోనే ప్రపంచంలో అత్యంత పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా మారిన క్లెమెంటే కూడా ఉన్నాడు. ప్రస్తుతం బిలియనీరుగా గుర్తింపు పొందిన క్లెమెంటే తన తండ్రి లక్సెండర్గ్‌కు చెందిన డెల్ఫిన్ కంపెనీలో 12.5 శాతం వాటాను కలిగి ఉన్నాడు. ఫోర్బ్స్ ప్రకారం క్లెమెంటే డెల్ వెచియో నికర విలువ 4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంత మొత్తంలో సంపదను కలిగి ఉన్నప్పటికీ క్లెమెంటే పూర్తిగా చదువుపైనే దృష్టిపెట్టాడు. సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే అతడికి ఎక్కువ మక్కువ. ఇటలీలో అనేక ఆస్తులు, విలాసవంతమైన రియాల్టీ ప్రాపర్టీలు ఉన్నప్పటికీ క్లెమెంటేలో ప్రొఫైల్ మెయింటెన్ చేస్తుంటాడని తెలుస్తోంది.





## పతనం అంచున చైనా కంపెనీ!

**చైనా, నవంబరు 27:** చైనాలోని అతిపెద్ద ప్రైవేటు ఫైనాన్షియల్ సేవల సంస్థ ఝూంగ్‌ఝీ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్ పై అక్కడి అధికారులు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈ గ్రూపు దాదాపు 139 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోంది. ఈ సంస్థలో పలు నేరాలు జరిగి నట్లు అనుమానిస్తున్నామని అధికారులు వెల్లడిం చారు. కొద్ది రోజుల క్రితమే ఈ సంస్థ దివాలా తీసినట్లు ప్రకటించింది. ఈ సంస్థ మొత్తం 12 వరకు అసెట్, వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీలను నిర్వహిస్తోంది. చైనాలోని రుణాలు, బ్రోకరేజీ, ఇతర రుణ మధ్యవర్తిత్వం సేవలను అందిస్తూ అతిపెద్ద షాడోబ్యాంక్‌గా ఝూంగ్‌ఝీ నిలిచింది. గత వారం ఈ సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లకు లేఖలు రాసింది. సంస్థకు 64 బిలియన్ డాలర్ల అప్పులు ఉన్నాయని, ఇవి ఆస్తులను మించిపోయా యని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా అధికారులు ఈ సంస్థలోని పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇన్వెస్టర్లు దర్యాప్తునకు, ఆధారా ల సేకరణకు పూర్తిగా సహకరించాలని పోలీ సులు విజ్ఞప్తి చేశారు. ఏమి కేసులు పెట్టారో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వాస్తవానికి ఝూంగ్‌ఝీ వ్యవస్థాపకుడు షీ ఝికూన్ 2021లోనే గుండెపోటుతో మరణించాడు. ఆ తర్వాత మేనేజ్‌మెంట్‌లోనీ కీలక వ్యక్తులు సంస్థను వీడారు. దీంతో నిర్వహణ లోపంతో ఈ సంస్థ తీవ్ర ఇబ్బందిపడింది. చైనాలో షాడోబ్యాంకింగ్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఇవి తరచూ దేశంలోని స్థిరాస్తి రంగానికి అవసర మైన రుణాలను వేగంగా సమకూరుస్తుంటా యి. కానీ ఝూంగ్‌ఝీ ఆర్థిక పతనం అంచు కు చేరడంతో ఆ రంగం మొత్తంగా నీలినీడ లు కమ్ముకొన్నాయి. చైనా గత కొన్నేళ్లుగా స్థిరాస్తి రంగంలో నాటకీయ అభివృద్ధి కోసం పరుగులు పెట్టిందని నిపుణులు చెబుతున్నా రు. ఈ క్రమంలో చైనాలోని భారీగా పెట్టుబ డులు పెట్టగలిగే వ్యక్తులకు పెద్దమొత్తంలో రాబడులను ఆశపెట్టి ఈ సంస్థలు సొమ్ముల ను సేకరించాయి. ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ షాడో బ్యాంకింగ్ సం స్థల వృద్ధి పరవళ్లు తొక్కింది. స్థిరాస్తి రంగం రాణించినంత కాలం వీటికి ఇబ్బందిలేకుండా గడిచింది.

## 10 నెలల్లో 110 మంది సిఇఒల రాజీనామా..

**న్యూఢిల్లీ, నవంబరు 27:** కరోనా మహమ్మారి తర్వాత భారత్ కార్పొరేట్ రంగంలోభారీ మార్పులు కొనసాగుతున్నాయి. చాలా కంపెనీల్లో అగ్రనాయకత్వ పాత్రలో ఉన్న వ్యక్తులు తమ బాధ్యతలను వీడుతున్నారు. కొవిడ్ తర్వాత భారత దేశంలోని కంపెనీలు సిఇఒ, ఎండి స్థాయి ఉద్యోగులు నిష్క్రమిస్తున్న ధోరణి గణనీయంగా పెరిగింది. 2023 మొదటి 10 నెలల సమయంలో ఎన్‌ఎస్‌ఇ-లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో పనిచేస్తున్న 110 మంది మేనేజింగ్ డైరెక్టర్లు లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు రాజీనామా చేశారు. 2022లో జనవరి-అక్టోబర్ మధ్య కాలంతో పోలిస్తే అత్యధిక టర్నోవర్ నమోదైంది. 2023లో నమోదైన నిష్క్ర మణల్లో ఎక్కువ భాగం పదవీ విరమణల కంటే అత్యధికంగా రాజీ నామాల వల్ల జరిగినట్లు డేటా వెల్లడిస్తోం ది. అగ్రనాయతకత్వంపై కంపెనీల్లో పెరిగిపోతున్న అంచనాలు, పనితీరులో అసహనం, సంక్లిష్టమైన వ్యాపార వాతావరణం, ప్రతిభ కోసం యుద్ధం వంటి వివిధ ఒత్తిళ్ల కారణంగా అగ్రశ్రేణి రాజీనామాలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. మహమ్మారి సమయంలో తక్కువ అట్రిషన్ అనేది కొవిడ్ తర్వాత మార్పులకు దారితీసింది. పెండెంట్-అప్ అట్రిషన్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మరిన్ని అవకాశాలను సృష్టించడం కంపెనీల సిఇఒ టర్నోవర్ ఇండెక్స్ 2022లో ఐదేళ్ల గరిష్ట రేటు 11.2శాతం నివేదించింది.

## మార్కెట్లలో ఐపిఒ సందడి



**ముంబై, నవంబరు 27:** నవంబరు నెల చివరి వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు కాస్తబిజీబిజీగా ఉండనున్నాయి. దీనికి ప్రధాన కారణం ఐపిఒలు వరుసగా మార్కెట్లలో అరంగేట్రానికి క్యూ కట్టడమే. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఫుల్ జోష్ కొన సాగిస్తున్నారు. ముందుగా ఈవిభాగంలో కలరెంట్స్ తయారీ కంపెనీ దీపక్ కెమ్‌టెక్స్ రూ.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధర రూ.76-80గా కంపెనీ నిర్ణయించింది. ఇది సబ్‌స్క్రిప్షన్ కోసం నవంబరు 29న తెరుచుకుంటోంది. అలాగే ఫోర్జ్‌డ్ కాంపోనెంట్స్ మేకర్ ఎఎంఐసి ఫోర్జింగ్ కూడా ఈ సమయం లో పబ్లిక్ ఇష్యూని ప్రారం భించనుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.34.8 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇందుకోసం ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.12-126గా నిర్ణయించింది. భారతీయ దుస్తులు, ఉపకరణాల కోసం ఆన్‌లైన్ డిజిటల్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ బిజినెస్ అయిన చెన్నైకి చెందిన నెట్ అవెన్యూ టెక్నాలజీస్ రూ.10.25 కోట్ల ఆఫర్ నవంబరు 30న ప్రారంభించబడు తుంది. ఈ క్రమంలో ఐపిఒ కోసం ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.16-18గా నిర్ణయించింది. గ్రాఫిసాడ్స్ ఐపిఒ సైతం బిడ్డింగ్ కోసం నవంబరు 30న తెరుచుకుం టోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.53.4 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ ఒక్కో షేరును రూ.111 స్థిర రేటు వద్ద విక్రయిస్తోంది. కంపెనీ ఒక మార్కెటింగ్స్, అడ్వర్టైజింగ్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఏజెన్సీ. మారినేట్రాన్స్ ఇండియా ఎస్‌ఎంఇ సెగ్మెంట్ వస్తున్న లాజిస్టిక్స్ కంపెనీ ఐపిఒ. ఇది మార్కెట్ల నుంచి రూ.10.92 కోట్లను సమీకరిస్తోంది. పిఇటి బాటిల్స్, ప్రీఫారమ్‌ల తయారీదారు స్వస్తిక్ ప్లాస్కాన్ తన రూ.40.76 కోట్ల ఆఫర్‌ను నవంబరు 29న ముగించనుంది. దీని కోసం ఒక్కో షేరు ధర రూ.80-86గా నిర్ణయించింది. ఇక మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ ఆరోహెడ్ సెపరేషన్ ఇంజినీరింగ్ కంపెనీది. నవంబరు 16-20 మధ్యకాలంలో ఐపిఒ నుంచి స్పందనను పొందింది. ఇక చివరిగా రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ ఐపిఒ నవంబరు 30న ఎన్‌ఎస్‌ఇ ఎమర్జ్‌లో ప్రారంభమవుతుంది. ఇది మార్కెట్ల నుంచి రూ.21 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50


# బిజెపి జెండా... సకల జనులకు అండ...

## 140 సంవత్సరాల “జాతీయ” పార్టీ

- 50 ఏళ్లుగా తెలంగాణ పట్ల వివక్ష చూపుతోంది.
- 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కాల్పుల్లో 369 యువకులను చంపింది.
- 2009 ఉద్యమంలో 1200 తెలంగాణ అమరవీరుల బలిదానాలకు కారణమైంది.
- ఉగ్రవాదం, నక్సలిజంపై ఉదాసీన వైఖరి ప్రదర్శించింది.
- జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది.
- మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి.అంజయ్యను అవమానించి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది.
- మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహా రావు భౌతికకాయాన్ని అగౌరవపర్చింది.
- వరుస స్కాంలతో అంతర్జాతీయంగా భారత ప్రతిష్టను దెబ్బతీసింది.

## తెలంగాణ పక్షం అని చెప్పుకొనే “ప్రాంతీయ” పార్టీ

- మూడేళ్లలోనే కుంగిపోయేలా కాళేశ్వరం బ్యారేజీలు కట్టి లక్షల కోట్ల రూపాయల దోపిడీని రుజువు చేసింది.
- ఉద్యోగార్థులను వంచించింది.
- టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను బయటపెట్టుకుంది.
- టీచర్లను రిక్రూట్ చేయకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించింది.
- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించకుండా పేదలకు ద్రోహం చేసింది.
- దళితులకు దగా: దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. మూడెకరాలు సాగుభూమి ఇవ్వలేదు. దళితబంధులో 30% కమిషన్ నొక్కేసింది.
- ధరణి ద్వారా భారీ భూస్కామ్‌లకు పాల్పడింది.
- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చింది.

పాకిస్తాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులపై అనుమానం వ్యక్తం చేస్తూ రెండు పార్టీలూ భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీశాయి.

**ఈ రెండు పార్టీలను...**
**వాటి అవినీతిని, కుటుంబవాదాన్ని, మైనారిటీ సంతుష్టీకరణను చూశారు.**

# ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే



కమలం పువ్వుకు ఓటేద్దాం
**బిజెపిని గెలిపిద్దాం**



ప్రచురణకర్త- తెలంగాణ బీజేపీ, రాష్ట్ర కార్యాలయం

# తెలంగాణకు మోదీ తరహా ప్రభుత్వం కావాలి

# చేవెళ్లకు పాలమూరు ఎత్తిపోతల నీరు

## 111 జిఒను సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

## ఒకే విడతలో చేవెళ్లకు 'దళతబంధు' నిధులు

## చేవెళ్ల ప్రజా ఆశీర్వాదసభలో సిఎం కెసిఆర్


చేవెళ్లలో ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**చేవెళ్ల, నవంబరు 27, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయిందని, త్వరలో చేవెళ్లకు పాలమూరు ఎత్తిపోతల నుండి నీరును చేవెళ్లకు సరఫరా చేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్యతో కలిసి ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిఎం కెసిఆర్ మాట్లాడుతూ చేవెళ్ల పరిసరా ప్రాంతాల్లో ఉన్న 111 జీఓ సమస్యను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒకే విడతలో దళిత బందు నిధులను మంజూరు చేస్తామన్నారు. రైతులకు రైతు బందును అందించేందుకు గత ఆరు సంవత్సరాల క్రితం ప్రారంబించామని, రైతు బందును అపాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదులు చేశారని, దీంతో ఎన్నికల సంఘం రైతు బందును ఆపి, ఈ నెల 28న రైతుబందు నిధులను విదుదల చేయాలని ఈసి అదేశించిన మళ్లీ కాంగ్రెస్ నేతు పిర్యాదు చేయడంతో రైతుబందు నిధులు ఆగిపోయిందన్నారు. రానుంది బిఆర్ఎస్ ప్రభుత్వమే రాగానే రైతు బందును కోనసాగించుకుందామన్నారు. అధికారంలోకి రావడం ఖాయం రైతుబందను యదావిదిగా కోనసాగిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం కోసమే పనిచేశామని, గత ఎన్నికల్లో మహి ఇచ్చామని, మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి భూములను అమ్ముకునేందుకు వీలుగా 111జీఓను శాశ్వతంగా తీసిస్తామన్నారు. చేవెళ్ల పరిసరా ప్రాంతాల్లో అనేక కంపనీలను ఏర్పాటు చేశామన్నారు. శంకర్‌పల్లి మండలంలో రైల్వే కోచ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాకు రావాల్సిన నీరును మందుగా చేవెళ్లకు వస్తాయని, ప్రజలకు పెన్షన్‌లను 5000వేలకు పెంచుతామన్నారు. రైతు బందుతో నీధులను వృదా చేస్తున్నాడని, కాంగ్రేస్ నేతలు ప్రకటిస్తున్నారని, రైతు బందు ఉండాలంటే చేవెళ్లలో యాదయ్యను గెలిపించాలన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ రావాలంటే యాదయ్య తప్పకుండా గెలిపించాలన్నారు. చేవెళ్లలో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి వస్తుందన్నారు. రైతులకు మెలు జరిగేందుకు ధరణితో భూములు భద్రంగా ఉంచామన్నారు. రైతులపై అధికారం రైతుల బోటన వెలుకు ఇచ్చామన్నారు. కాంగ్రేస్ వస్తే ధరణి తీస్తే రైతుల ఆగమైతామరు. కాంగ్రేస్ నాయకుల మాటలు నమ్మకుండా అలోచించి ఓటు వేయాలన్నారు. ధరణి తీసేస్తే దళారీల రాజ్యం వస్తుందన్నారు. రైతులకు 24 గంటలు విద్యుత్‌ను అందించి రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే అసేన్డ్ భూములకు పట్టాలను అందిస్తామన్నారు. చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్య విచిత్రమైన మనిషి యాదయ్య పని కోసం పట్టుపట్టే మణిషిఅన్నారు. కాలే యాదయ్య నాకు చాలా దగ్గరి మనిషి అని, అయన అడిగితే ఏది కాదనకుండా చేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాలే యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాలే యాదయ్య చీమకు..దోమకు కూడ హాని చేసే మనిషి కాదని, మంచి మంచి మనసున్న కాలే యాదయ్య గురించి మీ అందిరికి తెలుసని, ఇతర పార్టీల నాయకులు ఎలాంటి వారో అలోచించాలన్నారు. నగరానికి చేరువలో గల చేవెళ్లలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే అభివృద్ది సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల ఆనితారెడ్డి, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లిమాలతీ, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

# బిజెపికి ఓటు వేస్తే బిసి అభ్యర్థి సిఎం

## హుజురాబాద్ ప్రజలు ఉపఎన్నికలో ట్రైలర్ చూపారు

## జమ్మికుంట సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా


సోమవారం జమ్మికుంటలో నిర్వహించిన విజయసంకల్ప సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే శాసన సభ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, కుటుంబ పాలనకు, ప్రజాస్వామ్యానికి మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్నికలని, బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారి కుటుంబాలలోని వ్యక్తులు సిఎంలు, పిఎంలు అవుతారని, భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తే బిసి అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతాడని, బిసి సమాజం బిజెపికి పట్టంకట్టాలని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరిగిన సకలజనుల విజయసంకల్ప సభకు హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే అమ్ముడుపోయే పార్టీఅని, అది తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి బి టీంల కాపాడుతుందని హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని, ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టి బిజెపిని గెలిపించాలని అమిత్‌షా కోరారు. కేసిఆర్ ప్రభుత్వం కుటుంబపాలనకే పరిమతమైందని, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నదని అమిత్‌షా దుయ్యబట్టారు. రేపు రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, కేసిఆర్ 10 సంవత్సరాల పాలనపై జరిగిన అవినీతిని విచారణ జరిపించి, బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తామన్నారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నికలో హుజురాబాద్ ప్రజలు కేసిఆర్‌కు ట్రైలర్ మాత్రమే చూపించారని, ఈ నెల 30న జరగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో పూర్తిగా సినిమా చూపిస్తారని అమిత్ షా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కాదని ఆయన అన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి ప్రగతిపథంలో నడుస్తుందని, అమిత్‌షా అన్నారు. రేపు 2024లో జరగబోయే ఎన్నికలలో మరోసారి మోడిని ప్రధానిగా చేసుకుందామని అమిత్‌షా ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే, బిసిని సిఎంను చేస్తాం.. ఎస్సి వర్గీకరణ చేపడతాం.. పెట్రోల్, డిజీల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తాం అంటూ అమిత్‌షా ప్రజలకు భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు ఇస్తున్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసి, ఓబిసి, ఎస్సి, ఎస్టిలకు పంచుతామని అమిత్‌షా అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ బలమైన నాయకుడని, ఆయన గెలిపించవల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. రేపు జరగుతున్న ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు జరుగుతున్న ఎన్నికలని, కేసిఆర్ సర్కార్ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేసిఆర్ భూకబ్జాల కారును గ్యారేజీకి పంపిస్తామని అమిత్‌షా తీవ్రంగా దుయ్యబట్టారు.

# కాంగ్రెస్‌వి జూటా గ్యారంటీలు

## అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ

## కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం అంతా ఒక్కటే

## బిజెపి అధికారంలోకి రాగానే పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గిస్తాం


ఇబ్రహీంపట్నంలో బిజెపి నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

**ఇబ్రహీంపట్నం, నవంబరు 27, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రకటించిన ఒక్క గ్యారంటీ కూడ సరిగ్గ అమలు చేయడంలేదని ఇక తెలంగాణలో ఎలా అమలు చేసార్తని.. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలన్ని జూటా గ్యారంటీలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బిజెపి భారీ రోడ్ షో నిర్వహించింది. ఈ రోడ్ షోలో భాగంగా బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్‌ను గెలిపించాలని అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, మహారాష్ట్ర అర్ని ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి దుర్వే సందీప్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ... తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. హైదరాబద్ నుండి 3వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసోంలో పెట్రోల్ రూ.97 ఉందని తెలంగాణలో మాత్రం అదే పిట్రోల్ రూ.110 ఉందని అపైన రూ.13 కెసిఆర్ ట్యాక్స్ అని..ఆ డబ్బంత కెసిఆర్ జోబులోకి పోతున్నాయని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తరువాత దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసారని విమర్శించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని బిసి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్ని ఒక్కటేనని.. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకే జిందాబాద్ కోడుతున్నాయని ఆరోపించారు. కెసిఆర్ ఇస్తున్న రూ.2100 వరి ధాన్యం మద్దతు ధరను బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత వరి ధాన్యం మద్దతు ధరను రూ.3100 మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు దొంగలేనని అన్నారు.

# ఖమ్మంలో రూ.9.5 కోట్లు స్వాధీనం

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త:** ఎన్నికల వేళ నోట్ల కట్టలు పట్టుబడుతున్న వరుస ఘటనలకు ఖమ్మం వేదికగా మారుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో పట్టుబడిన ఆరున్నర కోట్లు జిల్లాకు చెందిన నేతవే కాగా తాజాగా ఖమ్మంలో మరో 9.5 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశమయింది. ఐటీ, ఎలక్షన్ కమిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు జరిపిన విస్తృత తనిఖీల్లో పాలేరు నియోజకవర్గంలో రెండు ఇళ్లలో రహస్యంగా దాచిన 9.5 కోట్లు పట్టుబడ్డాయి. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీరాంనగర్‌లో 3.5 కోట్లు పోలీసులు స్వాధీనం చేసుకోగా, ముత్తగూడెం గ్రామంలో మరో రూ.6కోట్లు పట్టుబడ్డాయి. ఈ నగదు ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకు చెందినవిగా ప్రచారం జరుగుతుంది. కాగా ఎన్నికలకు మూడు రోజుల ముందు నుండే ప్రధాన పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం కూడా రూ.కోట్లలో డబ్బు నిల్వలు బయటపడుతుండడం సంచలనం రేపుతోంది.

# ఎన్నికల హామీలపై అభ్యర్థుల ప్రమాణాలు

## సొంతంగా మేనిఫెస్టోల విడుదల

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈనెల 30న జరుగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను నమ్మించేందుకు ప్రత్యేకంగా ఎన్నికల ప్రణాళికలు విడుదల చేస్తున్నారు. అంతేకాక బాండ్ పేపర్లపై సంతకాలు చేసి దేవాలయాల్లో ప్రజల సమక్షంలో ప్రమాణాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్రులు కూడా ఈ పద్ధతినే పాటిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి మధిర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఎన్నికల తరువాత అమలు చేస్తానని 100 రూపాయల బాండ్ పేపర్‌పై రాసి నియోజకవర్గంలోని బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఓటర్ల ఎదుట ప్రమాణం చేశారు. అదే విధంగా జగిత్యాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న టి..జీవన్ రెడ్డి కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన తరువాత అమలు చేస్తానని బాండ్ పేపర్‌పై రాసి సంతకం చేసి దేవాలయంలో ప్రమాణం చేశారు. సూర్యాపేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు 50 రూపాయల బాండ్ పేపర్‌పై తానిచ్చిన హామీలను రాసి వాటిని అమలు చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. మరికొన్ని నియోజకవర్గాలలో కూడా అభ్యర్థులు ప్రమాణం చేశారు. ఇక ఎన్నికల ప్రణాళికల విషయానికి వస్తే కామారెడ్డి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకటరమణా రెడ్డి సొంతంగా మేనిఫెస్టోను రూపొందించారు.

# పెన్షనర్ల జెఎసి ప్రకటనతో మాకు సంబంధం లేదు

## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, నవంబరు 27,ప్రభాతవార్త:** పెన్షనర్ల జేఏసీ పేరిట ఇటీవల పలు దినపత్రికలో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు వచ్చిన ప్రకటనతో పెన్షనర్ల కోఆర్డీనేషన్ కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్ర శేఖర్ సోమవారం ఒప్రకటనలో తెలిపారు. తమతోపాటు మరో పదిపెన్షనర్ సంఘాలు అనుబంధ కోఆర్డీనేషన్ కమిటీ ఏర్పడ్డాయని దీనికి భిన్నంగా ఏమాత్రం ఉనికి లేని సభ్యత్వం లేని కొంతమంది వ్యక్తులు పెన్షనర్ల అందరి పక్షాన ఒకపార్టీకి అనుకూలంగా ప్రకటన ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయం

## మంత్రి మహేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

**కొడంగల్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో ఘన విజయంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర సమాచార, పౌరసంభంధాలు గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజలకు నమ్మకం కలిగిందన్నారు. కోస్గిలో నిర్వహించిన ప్రియాంక గాంధీ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. సభకు స్పందన లేదని, తాండూర్, పర్గి, నారాయణ పేట్‌లతోపాటు పక్క రాష్ట్రం కర్నాటక నుంచి జనాలను తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రేస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్దితిలో లేరని, రాష్ట్రంలో కాంగ్రేస్ వచ్చేలేదని తేల్చి చెప్పారు. కొడంగల్‌లో కాంగ్రేస్ పార్టీ ఓటమి భయం పట్టుకుందని, ఓటమి ఖాయం కావడంతో దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. హైద్రాబాద్ మాజీ మేయర్ బాబా ఫసియోద్దిన్‌పై కాంగ్రేస్ నాయకులు దాడులకు పాల్ప డడం సరికాదన్నారు. ప్రజా స్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని హితవు చెప్పారు. నరేందం్ రెడ్డికి ప్రజలో మంచి ఆదరణ లభిస్తున్నదని, రెండవ సారి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో బీఆర్ ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్, కరాటే రాజు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రామాలు ఆడుతోన్న కాంగ్రెస్, బిఆర్ఎస్

## ఈ విషయం ప్రజలకు అర్థమైంది

## కెసిఆర్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా చివరి నిమిషంలో బరిలోకి రేవంత్‌రెడ్డి:

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఇది, కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కలిసి డ్రామాలు ఆడుతూ ప్రజలను నష్టపరుస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రెండు పార్టీల పాలన చూసి తెలంగాణ ప్రజలు ఎలాంటి పొరపాటు లేకుండా ఓటు వినియోగించుకోవాలన్నారు. గత పది సంవత్సరాలుగా మోడి ప్రభుత్వం ఆదర్శంతమైన నీతివంతమైనా పాలనా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందిస్తుంది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలన్నారు. ఊడు పార్టీల పాలనను బేరీజు వేసుకుని తెలంగాణ భవిష్యత్తుకు, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాల్సిందని కోరుతున్నారన్నారు. ఏ మాత్రం పొరపాటు జరిగినా, ఏ మాత్రం నష్టం జరిగినా, తెలంగాణ భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. వీళ్లిస్తున్న ఏ గ్యారంటీలను కూడా అమలు చేయలేరన్నారు. మోసపూరితమైన వాగ్దానాలు చెప్పి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. బిజెపి గెలవకుండా ఉండేందుకు మజ్లీస్ మధ్యవర్తిత్వంతో ఈ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. మోడిని అడ్డుకోవడమే వారి లక్ష్యం అన్నారు. ప్రజలు ఈరెండు పార్టీల నిజస్వరూపాన్ని గమనించి నిష్పక్షికంగా మోడి చేస్తున్న పరిపాలనను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో మార్పు స్పష్టంగా కనబడుతోందని, మోడి గజ్వేల్, కామారెడ్డి సభల్లో ప్రసంగించారన్నారు. అవినీతి, కుటుంబ రాజకీయాలను తెరదించాలంటే కెసిఆర్‌ను ఓడించాలన్నారు. దీనికి అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. యువతలో మంచి ఆదరణ ఉందన్నారు. కెసిఆర్ గెలిచే ప్రసక్తే లేదన్నారు. కెసిఆర్, గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్ల ఓడిపోతున్నాడన్నారు. మా బిజెపి అభ్యర్థులు రెండు చోట్ల మంచి మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. కెసిఆర్‌ను గెలిపిచేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్‌రెడ్డి చివరి నిమిషంలో బరిలో దిగాడన్నారు. నామినేషన్ పర్వం నుంచి నిన్నటి నిర్మల్ సభ వరకూ చూస్తే బిజెపిపై ఎంత దుష్ప్రచారం చేస్తున్నా, అన్ని వర్గాలు బిజెపితోనే ఉన్నాయనేది స్పష్టమవుతుందన్నారు. 30వ తేదిన జరిగే పోలింగ్‌లో బిజెపి ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. ఈ అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు తెరవెనుక ఎన్నికుట్రలు పన్నుతున్నా, వీటిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. పదేళ్లకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో చర్చించకుండా, డబ్బులు, మద్యం పంచడం, అమలు కానీ హామీలివ్వడం ద్వారా గెలుద్దాం అనుకుంటున్నారు. మా మేనిఫెస్టోలో తెలంగాణ సమగ్రాభివృద్ధికి సంబంధించిన వాస్తవ, చేయగలిగే అంశాలను మాత్రమే ప్రస్తావించాం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, వీళ్ల తోకపార్టీ మజ్లీస్ కలిసి బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ చూస్తే కెసిఆర్ ఉపన్యాసాలు చూస్తే ఈరెండు పార్టీలు ఓట్ల కోసం ఏమేం చేస్తున్నాయో అర్థమవుతుందన్నారు. ఒక్క కెసిఆర్ కాదు, వంద మంది రాహుల్‌గాంధీలు వెయ్యిమంది ఓవైసలు వచ్చినా 2024లో మోడి ప్రధాని కాకుండా ఆపలేరు అన్నారు.

# 'రైతుబంధు' ఆపాలని ఎక్కడా చెప్పలేదు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 26,ప్రభాతవార్త:** హరీష్‌రావు మైండ్ బ్లాక్‌అయింది. కెటిఆర్ ఏమో అవగాహన లేకుండా 29 దీక్షా దివస్ చేస్తా అంటూ ప్రకటనలు చేస్తున్నారు రైతుబంధు ఆపాలని మేం ఎక్కడ ఎవరిని పేర్కొనలేదు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరజంన్ అన్నారు. రైతుబంధకు అనుమతి ఇస్తూ నిబంధనలు విధించింది ఎన్నికల ప్రచారంలో వాడుకోవద్దని హరీష్‌రావు మైండ్‌బ్లాక్ అయి దానిని ఎన్నికల అస్త్రంగా వాడుకోబోయాడు ఈ విడియోను ఎన్నికల కమీషన్‌సిఈవోకు తెలిపాం బిఆర్ఎస్ ఫేక్ ప్రచారం చేస్తున్నది మేము ఆ లెటర్‌పై సైబర్ క్రైంకి పిర్యాదు చేస్తాం. రైతుబంధుపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు మేం ఖండిస్తున్నాం. రేపు సాయంత్రం 5నుంచి నిశ్శబ్దం మీరు దీక్షా దివస్ ఎలా చేస్తారు అని ప్రశ్నించారు. కెసిఆర్ ఇటీవల వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల ఫలితాలను సూచిస్తున్నాయి. మా హామీలకు కాంగ్రెస్ అదిష్ఠానం బాధ్యత వహిస్తుందని ఖర్గే తెలిపారు.

రేవంత్‌రెడ్డి రైతువ్యతిరేకంగా లేఖరాయడు : మహేష్‌కుమార్‌గౌడ్

రైతుబంధు ఆపాలని ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో తనకు లబ్ధికలిగేలా చేసుకుంటున్నదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రైతులకు వ్యతిరేకంగా లేఖలు రాయడు. రేవంత్ పేరుతో ఫేక్‌లెటర్ సృష్టించి ప్రచారంచేస్తున్నారు. రైతుబంధుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. మేం అక్టోబర్‌లో ఇవ్వాలని కోరాం. బిజెపి బిఆర్ఎస్ రైతుబంధుపై ఆడుతున్న నాటకం. రైతేరాజు కాంగ్రెస్ నినాదం అని ఆయన గుర్తుచేశారు. మేం అధికారంలోకి రాగానే 15వవేల రూపాయలు ఇస్తాం

**రైతుబంధును పోలింగ్‌తో ముడిపెట్టారు : టిపిసిసి అధికార ప్రతినిధి**

రైతుబంధును పోలింగ్‌కి ముడిపెడుతు మాట్లాడటంతో ఎన్నికల సంఘం సూమోటోగా తీసుకొని ఆపి వేసిందని టిపిసిసి అధికార ప్రతినిధి రామచంద్రారెడ్డి తెలిపారు. రైతుబంధు ఆగిపోవడానికి కాంగ్రెస్‌కు ఏలాంటి సంబంధంలేదని తెలిపారు.

# తెలంగాణ నిజాం నవాబ్ కెసిఆర్

## కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ..

## సిఎం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## సిడబ్ల్యుసి సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి జైరామ్ రమేష్


మీడియాతో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి సభ్యుడు కేంద్ర మాజీమంత్రి జైరామ్‌రమేష్

**వికారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణను గతంలో ఏడుగురు నవాబులు పాలించారని, ఇప్పుడు 8వ నిజాం నవాబుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మెంబర్, కేంద్ర మాజీ మంత్రి జైరామ్ రమేష్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నవాబులు హైదరాబాద్ ౦ గడిగా చేసుకుని పాలిస్తే.. ఇప్పుడు కేసీఆర్ గద్వాల్ లో ఫామ్ హౌస్ ౦ గడిగ మలుచుకుని నవాబు పాలన సాగిస్తున్నారని అన్నారు. నవంబర్ 30 తర్వాత కేసీఆర్ గడి కూలిపోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, దాదాపు 60 సీట్లకు పైబడి తెలంగాణలో తమ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇతర పార్టీల అవసరం లేకుండా సంపూర్ణ మెజారిటీతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం నాలుగు చక్రాల వాహనంపై ఊరేగుతున్నారని, ఎన్నికల్లో ఒక్కొక్క చక్రం ఊడి బీఆర్ఎస్ పార్టీ కూలుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్, కవితలతో కలిసి వాహన ఏర్పాటు చేశారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతులేని అవినీతి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి కుంభకోణంలో జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శాశ్వత అభివృద్ధి పథకాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన విధంగా విడతల వారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ మినహా ఏ శాఖలో ఇప్పటివరకు కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, రత్నారెడ్డి, నర్సింహులు, రాజశేఖర్ రెడ్డి జాఫర్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట



# తుది ఘట్టానికి చేరుకున్న శాసనసభ పోరు..!!

- నేటితో ముగియనున్న ప్రచారార్భాటాలు..
- నేటి సాయంత్రానికి అంతా గప్ చుప్..
- గెలుపుపై అభ్యర్థులు ఎవరికివారే ధీమా..
- దేవరకద్ర అసెంబ్లీకి నువ్వా..? నేనా..??

అన్నట్టుగా బీఆర్ఎస్,కాంగ్రెసులు..



**భూత్పూర్,నవంబర్ 27,ప్రభాతవార్త :** అసెంబ్లీ పోరు తుదిఘట్టానికి చేరుకుంది.మరో మూడ్రోజుల్లో జరిగే ఎమ్మెల్యే ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రచారం నేటితో ముగియనుండడంతో అభ్యర్థుల ప్రచార హోరు జోరు విపరీతమైంది. ఆయా పార్టీలు, అభ్యర్థులు,ముఖ్యనేతలు,కార్యకర్తలు తెల్లారింది మొదలు రాత్రి పదిగంటల వరకు మైకులు,డీజెల పాటలతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా హోరాహోరి పోరు సాగిస్తున్నారు.ప్రతి గల్లీలో ఎన్నికల కోలాహలమే కన్పిస్తోంది.ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు తండోపతండాలుగా వెళ్తూ ఓటర్లను అభ్యర్థించడం కన్పించింది.ఆయా పార్టీ అభ్యర్థులతో భారీ ఊరేగింపులు,ర్యాలీలు,ప్రదర్శనలు నిర్వహిస్తు పార్టీలు,ఆయా పార్టీ అధినేతలను స్తుతిస్తూ డీజే గీతాలు చెవులు గిల్లుమనిపిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు.స్థానికంగా ఉండే నేతలు కార్యకర్తల్ని ప్రోగేసుకుని ప్రచార రంగంలో అడుగేస్తున్నారు.ప్రచారానికి ఇంకా ఒక రోజే ముగిలి ఉండడంతో నేతలు ఒకరి తర్వాత ఇంకొకరు ఇంటింటి ప్రచారం చేస్తు ఓటర్లను బెంబేలెత్తిస్తూ తబ్బిబ్బు చేస్తున్నారు.ప్రచారంలో అధికార పార్టీ బీఆర్ఎస్,ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌లు ముందడుగులో ఉండగా జాతీయ పార్టీ బీజేపీ మాత్రం కాస్త వెనకంజలో ఉన్నట్టు తెలుస్తోంది.అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గడచిన నెల రోజుల నుంచి వరుస క్రమంలో ప్రతి గ్రామం,తండాలు,పట్టణాలు తిరుగేస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. నియోజకవర్గంలో నాలుగైదు రౌండ్లుగా ఎమ్మెల్యే ఆల ప్రచారం నిర్వహించారు.రైతు బంధు,రైతు బీమాతో రైతులు,ఫించన్లు,కల్యాణలక్ష్మి,పాదీముబారక్,ఆసరా, కేసీఆర్ కిట్ల ప్రధానాస్త్రాలతో మహిళలు,వృద్ధులు,వికలాంగులే ప్రధానంగా తమకు ఓటు బ్యాంకని పేర్కొంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆల ముందడుగు వేస్తున్నారు.ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అధికార పార్టీ అభ్యర్తికేం తీసిపోనట్టుగా అంతే స్థాయిలో తిరుగుతున్నారు,నిరుద్యోగులు,యువతతో పాటు కరడుగట్టిన కాంగ్రెస్‌వాదులతో కాంగ్రెస్ అధిష్టానం ప్రతిపాదించిన ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అభ్యర్థి జీఎంఆర్ ప్రధానంగా తన ప్రచార అస్త్రాలుగా మలచుకుని ప్రచారం సాగిస్తున్నారు.ఊరూరా యువతను సమకూర్చుకుని ముందుకు వెళ్తున్నారు.ఎన్నికల్లో ప్రధానంగా ద్విముఖ పోటీగానే బీఆర్ఎస్,కాంగ్రెస్‌లనే ప్రధానంగా చెబుతున్నారు.నియోజకవర్గంలో నువ్వా..? నేనా..? అన్నట్టు ప్రచారం సాగిస్తున్నారు.ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే ఉంటుందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఇక డబుల్ ఇంజన్ సర్కార్ తెవాలని ధృద సంకల్పంతో ఎన్నికల బరిలో ఉన్న జాతీయ పార్టీ బీజేపి మాత్రం భూత్పూర్‌లో చెప్పుకోతగ్గ ప్రచారం నిర్వహించడం లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్యతమౌతోంది.ఇంతవరకు పార్టీ అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డిని గుర్తించని ఓటర్లు భూత్పూర్ మండలంలో ఉన్నారని సామాన్యులతో పాటు పలువురు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.ఏదేమైనా మరో రెండ్రోజుల్లో ఎన్నికలు,మరో ఐదు రోజుల్లో ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో అభ్యర్థుల అభ్యర్థనలు,ప్రచారాలు తుది దశకు చేరుకున్నాయని చెప్పక తప్పదు.ప్రచారార్భాటాలు,ఒకరిపైనొకరు దుమ్మెత్తి పోసుకోవడాలకు తాత్కాలికంగా స్వస్తి పలికి మౌన ప్రచారాలకు సిద్ధమౌతున్నారు.ఓటరు స్లిప్పుల పంపిణీ పేరిట చప్ చాప్‌గా ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్‌లతో పాటు ఓటర్లనాకర్శంచేందుకు కానుకలు సమర్పించే పనిలో అభ్యర్థులు,వారి మద్దతుదారులు పకడ్బంధీగా పథకాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరొస్తే వారికి జైకొట్టే ఓటర్లు బ్యాలెట్ పత్రం వరకు వెళ్లి ఎవరికి బటన్ నొక్కుతారోనన్న భయాందోళనలు పార్టీలు,అభ్యర్థుల్లో నెలకొంది.అభ్యర్థులు తమ అదృష్టాల్ని పరీక్షించుకునేందుకు మరో ఐదు రోజులు ఆదివారం వరకు ఆగాల్సిందే..

## ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 27 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం నారాయణపేటలోని దత్త బృందావన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ సింగారంలో రిసెప్షన్ కేంద్రానికి తనిఖీ చేసి అవసరమైన టేబుల్స్, చైర్స్, టెంట్స్, బారికేడ్స్ ఇతర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఏఓ నర్సింగరావు తదితరులు ఉన్నారు.



పోలింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

## పదేళ్లైనా తెలంగాణ ప్రజల కలలు..

# కలలుగానే మిగిలిపోయాయి..



సభలో మాట్లాడుతున్న ప్రియాంకగాంధీ

**ప్రజాసమస్యలపై అవగాహన లేని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలి**

**కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ**

**గద్వాల ప్రతినిధి నవంబర్ 27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యలపై అవగాహన లేదని, ప్రభుత్వం నుంచి మీకు ఏమైనా సాయం అందుతోందా? ప్రజా సమస్యలు ప్రభుత్వం వినట్లేదని, కనీసం మీ సమస్యలు వినటానికి కూడా ప్రభుత్వం తెలంగాణలో గద్దె దింపాలని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. మా కాంగ్రెస్ పార్టీ గద్వాల్ అభ్యర్థి సరితకు మద్దతుగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలో నిర్వహించిన విజయభేరి సభకు ప్రియాంక గాంధీ హజరయ్యారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గద్వాలలో కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రియాంకగాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంకగాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం త్యాగాలు చేసిన ఎంతో మంది కన్న కలలు.. కలలుగానే మిగిలిపోయాయని వారందరిని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది తమ ప్రాణాలని త్యాగం చేశారు. తెలంగాణ ఏర్పడితే తమ బతుకులు బాగాపడుతాయని రైతులకు మేలు జరుగుతుందని యువతకు ఉద్యోగాలొస్తాయని తెలంగాణ సంక్షేమం జరుగుతుందని అందరూ కలలు కన్నారు. కానీ పదేళ్ల నిరీక్షణ తరువాత కూడా తెలంగాణలో అభివృద్ధి జరగకపోవడం చాలా బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ నాయకుల బుద్ధి మారిపోయింది. తెలంగాణ ఏర్పడిన ప్రారంభంలో కేసిఆర్ వస్తే అభివృద్ధి జరుగుతుందని అందరు అనుకున్నారు. కానీ పదేళ్ల పాలనలో కేసిఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ప్రజలకు అర్థమైపోయిందన్నారు. తెలంగాణలో ఇసుక మాఫియా, మద్యం మాఫియా, ల్యాండ్ మాఫియా రాజ్యమేలుతుందని ప్రతి ప్రాజెక్టులో అవినీతి జరుగుతుందని, ప్రతి పథకంలో బిఆర్ఎస్ నాయకులు కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ యువత ఎక్కువ శాతం నిరుదోగులే ఉన్నారని, పేదవాళ్లు ఎంతో కష్టపడి తమ పిల్లలను – మిగతా4లో..







# బిజేపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం..!



దేవరకద్రలో ప్రసంగిస్తున్న అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ



పాల్గోన్న ప్రజలు

- అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ
- పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డిని అత్యదిక మెజార్టీలో గెలిపించాలి
- బిజెపి అధికారంలోకి వస్తే అవినీతరహిత సమాజం ఏర్పాటు
- రాష్ట్రంలో బీఆర్ఎస్,కాంగ్రేస్,యంఐయం ఒకటే జట్టు
- బిజెపి విజయ సంకల్పసభలో అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ

**దేవరకద్ర,నవంబరు 27 ప్రభాతవార్త:** బిజెపి అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అవుతుందని అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ అన్నారు.తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి రావడం చాలా అవసరమని అయన అన్నారు.తెలంగాణ ఎన్నికల ప్రచారం కార్యక్రమం సందర్భంగా దేవరకద్రలో సోమవారం బిజెపి విజయ సంకల్పసభ నిర్వహించింది. ఈ సభకు అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక విధ్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన సభలో అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ ప్రసంగించారు.అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బిజేపికి పట్టం కట్టాలన్నారు.దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డిని గెలిపిస్తే దేవరకద్రలో వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటే చేస్తామన్నారు. దీనికి బిజేపి పూర్తి హామి ఇస్తుందన్నారు.ఇంతవరకు ఉన్న ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను విస్మరించారని ఆయన ఆరోపించారు.బిజేపి అధికారంలోకి వస్తే దానిని తిప్పి కొడుతామన్నారు.ఈ రోజు కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీలు ఇస్తామని చెబుతుందన్నారు.ఆ గ్యారంటీలను ఓ దేశ ప్రధానిగా నరేంద్రమోది ఇవ్వవచ్చు కాని అక్కడక్కడ తిరిగే వాళ్లు ఎట్ల గా గ్యారంటీలు ఇస్తారని ఆయన ఎద్దేవ చేశారు.ఈ విషయంలో కాంగ్రేస్ ఇచ్చే మోసపూరిత గ్యారంటీలను ప్రజలు నమ్మవద్దన్నారు.కర్ణాటకలో ఇంతవరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రేస్ ఇచ్చిన గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడ నెరవేర్చలేదన్నారు.దీంతో అక్కడ ప్రజలు చాలా ఇబ్బందుల పాలవున్నారన్నారు.రాహుల్‌గాంధీకి వాళ్ళ తల్లి సోనియమ్మనే గ్యారంటీ ఇవ్వలేకపోతుంది.. అలాంటప్పుడు వేరే వాళ్ళకు వారు ఎలా గ్యారంటీ ఇస్తారన్నారు.తెలంగాణలో బీఆంఎస్,కాంగ్రేస్,యంఐయం ఒకటేనన్నారు.పైకి వేరే విధంగా కనిపించినప్పటికి వారంతా ఒకటే జట్టని ఆయన ఆరోపించారు.కావున ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు ప్రధాని నరేంద్ర మోది నాయకత్వాని అందరూ బలపర్చాలన్నారు.రజాకార్ల పార్టీని ఇంటికి సాగనంపాలన్నారు.తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి కావాలంటే బిజేపికి ఓట్లు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అలాగే పెట్రోలు దర వంద రూపాయల లోపు ఉండాలంటే బిజేపికి గెలిపించాలని అన్నారు.అంతేగాకుండా రైతులకు రూ.3100 మద్దతు ధర కావాలన్న,ఏడాదిలో నాల్గు ఉచిత సిలిండర్లు,తెలంగాణలో అవినీతి రహిత ప్రభుత్వం రావాలన్న,నిరుదో్యగులకు ఉద్యోగాలు రావాలన్న కమంలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపాంచాలని హిమాంత బిస్వ శర్మ కోరారు.

**కొండ ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలి..**

దేవరకద్రలో సోమవారం జరిగిన బిజేపి విజయ సంకల్పసభలో దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలని అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ ప్రజల చేత పదేపదే అనిపించారు.ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మను కొండ ప్రశాంత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.అలాగే చిన్నచింతకుంట మండల పార్టీ నాయకులు కూడ ఆయనకు కురుమూర్తిస్వామి చిత్రపటాన్ని అందజేశారు.అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిస్వ శర్మ చేసిన హిందీ ప్రసంగానికి ఓ నాయకుడు దానిని తెలుగులో అనవదించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ బిజేపి అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డితో పాటు పార్టీ కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,దేవరకద్రబాలన్న,జిల్లానాయకులు నారాయణరెడ్డి.నంబిరాజు,రమేశ్,నారాయణరెడ్డి,రాజు,అంజి,మణిదీప్,అరుణ్‌కుమార్‌లతో పాటు ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.40లక్షలతో దొరికిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

**ఎన్నికల కమిషనర్‌కు పట్టించిన కాంగ్రెస్ ప్రజాపంథా నాయకులు**

**డబ్బుతో గెలవాలని చూస్తున్న బిఆర్ఎస్ నాయకులు**



డబ్బులతో దొరికిపోయిన టిఆర్ఎస్ నాయకులు

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామ సమీపంలో ఆ సమీప గ్రామాలకు డబ్బులు పంచడానికి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డంగా ప్రతిపక్ష పార్టీలకు దొరికిపోయారు. శివారులో దొరికిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వామి డా. మధుసూదన్, ఎంపిపి అమ్మకోల శ్రీనివాస్‌రెడ్డి, డబ్బు కట్టలతో వస్తున్నారనే పక్కా సమాచారంతో కొంతమంది కోటకొండ యువకులు ప్రతిపక్ష నాయకులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. డబ్బులు పంచే కార్యక్రమంలో కొల్లంపల్లి సర్పంచ్, కొల్లంపల్లి తండా నాయక్ సర్పంచ్ కోటకొండ శివారులో డబ్బులు పంచడానికి తీసుకోస్తే రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం ఎంపిపి అమ్మకోల శ్రీనివాస్‌రెడ్డి, డా. మధుసూదన్‌రెడ్డి వారిని ఎన్నికల కమిషనర్‌కు పట్టించడం జరిగిందని తెలిపారు. డబ్బుల కట్టలతో వస్తున్న విడియోను కొంతమంది సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. ఈ విడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. కొంతమంది ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే డబ్బుమదమెక్కి లక్షల రూపాయలను పంచి ఓటును కొనుగోలు చేసి అధికారం చేయించుకోవాలని ప్రజలందరు ఆలోచించి ఓటుకు నోటు అమ్ముకోకుండా స్వచ్ఛందంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజేందర్‌రెడ్డికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు రైతుబంధు అందకుండా చేసిన కాంగ్రెస్..

**రైతుబంధును అడ్డుకోగలదేమో... డిసెంబరు 3 తర్వాత బిఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేదు**

**కాంగ్రెస్ పార్టీ కుట్రల పై నిప్పులు చెరిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి.నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 27,ప్రభాతవార్త :** రైతులకు రైతుబంధు అందకుండా చేసిన కాంగ్రెస్..డిసెంబరు 3 తర్వాత బిఆర్ఎస్ గెలుపును మాత్రం అడ్డుకోలేదని వ్యవసాయ శాఖా మంత్రి.నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2.5 కోట్ల రైతు కుటుంబాల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం ఆడిందని,రాజకీయ లబ్ది తప్ప కాంనరగెస్ పార్టీకి ఏమీ పట్టవన్నారు. నాడు తెలంగాణను ఎండబెట్టి సర్వనాశనం చేసిందని,నేడు తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. తాత్కాలికంగా కాంగ్రెస్ రైతుబంధును అడ్డుకోలేదన్నారు.నిస్సిగ్గుఆ కాంగ్రెస్ రాజకీయాల కోసం అవరోధాలు సృష్టిస్తున్నదని,వ్యవసాయరంగాన్ని నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలోనే తొలిసారి రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.కోటి50లక్షల ఎకరాలకు 11విడతలుగా రైతుబంధు అమలుచేస్తున్నామని,తెలంగాణలో వ్యవసాయం స్థిరపడ్డది..బలపడ్డదన్నారు.ఎన్నికల కోసం రైతులు వ్యవసాయం అపలేరు..రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు..కాంగ్రెస్‌లో ఒకనేత రైతుబంధు ఎందుకు అంటారు.. మరొకరు 24 గంటల కరెంటు ఎందుకు అంటారని..కాంగ్రెస్ నాయకుల మాటల్లో తెలంగాణ వ్యవసాయం మీత,తెలంగాణ రైతుల మీద కక్ష్య కనిపిస్తున్నదని వాపోయారు.కాంగ్రెస్ నేతలు పథ కాలను ఆపగలరేమో కానీ ప్రజలు ఎన్నుకునే కేసీఆర్ ప్రభుత్వాన్ని అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు.

## పోలింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..

**విసిలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 27 ప్రభాతవార్త :** ఈనెల 30న నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్ సందర్భం గా పోలింగ్ రోజు, ముందు రోజున చేయవలసిన పనులపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రా ష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు.సోమవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహ ణపై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు నిర్వహించే విధులలో సెక్టోరల్ అధికారులు చాలా ముఖ్యమైన వారని అందువల్ల వారికి సంబంధించిన ఫోన్ నంబర్లు ప్రిసైడింగ్ అధికారుల నంబర్లను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని, సెక్టోరల్ అధికారులతో ముందే ప్రత్యక్షంగా మాట్లాడడమే కాకుండా వారికి తెలిసి ఉండాలన్నారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారులు కీలకపాత్ర వహిస్తారని, అందువల్ల దీనిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో పోలింగ్ శాతంలో తేడాలు రావద్దని, ముఖ్యంగా చివరగా ఇచ్చే పోలింగ్ శాతంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాలతో పాటు,డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో సౌకర్యాలపై జిల్లా ఎన్నికల – మిగతా4లో..




విసిలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

## అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి...

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్




వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు చేస్తున్న అధికారి వికాస్‌రాజ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 27 ప్రభాతవార్త:** నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవీఎం, డిస్టిబ్యూషన్ రిసీవింగ్ సెంటర్ల ఏర్పాట్లపై సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సెక్టోరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఒక్కో కంట్రోల్ రూమ్ – మిగతా4లో..

## కెసిఆర్ అవినీతి సొమ్మును బుల్డోజర్‌తో వెలికితీస్తం..

**మక్తల్ బిజెపి అభ్యర్థి జలంధర్ రెడ్డికి మద్దతుగా అమర్చితలో భారీ రోడ్ షో**

**మక్తల్ గడ్డ పై కాషాయం జెండా ఎగరవేస్తాం**

**గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే,రాజాసింగ్**



అమరచింత కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**అమరచింత,నవంబర్ 27,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో దోచుకున్న అవినీతి సొమ్మును బుల్డోజర్ తో వెలికి తీసి జైలుకు పంపిస్తామని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే,రాజాసింగ్ అన్నారు.సోమవారం అమరచింత లో మక్తల్ బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డికి మద్దతుగా పట్టణంలో బీసీ కాలనీ,బస్టాండ్ మెయిన్ రోడ్డు,తిరుమల వీధి,సుభాష్ నగర్, జి ఎస్ నగర్ లో భారీ రోడ్ షో నిర్వహించారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల గేటు ముందర ఏర్పాటుచేసిన కార్నర్ సభలో రాజాసింగ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో 2014 ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుని ముఖ్యమంత్రి చేస్తానని,దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసిన ఇప్పటివరకు మాట నిలుపుకోలేదని అలాంటి ముఖ్యమంత్రిని దళితులు బుద్ధి చెప్పాలని,దళిత చిరవంచ కోరిక ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కమిటీ చిట్టెం రామ్మోహన్ రెడ్డి మతాలపు అభివృద్ధి చేయకుండా ఇసుక దందా,వైన్ మాఫియా,పర్సంటేజ్ ల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని ఓడించడానికి కాంగ్రెస్,టిఆర్ఎస్,ఎంఐఎం లోపకారిగా ఒప్పందం చేసుకున్నాయని తోడుదొంగ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.దేశం,రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న డబుల్ ఇంజన్ సర్కారు ఉండాలని మక్తల్ అభివృద్ధి కోసం బిజెపి పార్టీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డిని ఆదరించి మక్తల్ గడ్డ పై కాషాయం జెండా ఎగర వెయ్యాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర కోలార్ ఎంపీ,మునిస్వామి,బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య,బిజెపి పార్టీ ఇంచార్జ్,మ హంకాళి శ్రీనివాసులు,బిజెపి నాయకులు,మేరువ రాజు,బిజెపి పట్టణ అధ్యక్షులు,క్యామ భాస్కర్,నరాల నారాయణ, వెంకటేశ్వర్లు,మరాఠీ అశోక్ కుమార్,దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



అమరచింత కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి...

మొదటి పేజీ తరువాయి భాగం..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లో నిబంధనలకు అనుగుణంగా అన్నిఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సీతారామారావు, నాగర్‌క ర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్రామిరెడ్డి, అచ్చంపేట రిటర్నింగ్‌అధికారి గోపిరామ్,నోడల్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## పదేళ్లైనా తెలంగాణ ప్రజల కలలు ... కలలుగానే మిగిలిపోయాయి..!

మొదటి పేజీ తరువాయి భాగం..

చదవిస్తున్నారని, కానీ వారి పిల్లలకు ఉద్యోగాలు రావడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఫామ్‌హౌజ్ నుంచి పాలన సాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వస్తే ప్రజల మధ్య నుంచి పాలన సాగుతుందని, ఇళ్లు కట్టుకోవడానికి రుణాలు ఇస్తామని, మహిళలకు ప్రతి నెల 2500 ఇస్తామని, తెలంగాణలో ఎక్కడికి ప్రయాణించాలన్నా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కర్ణాటక, ఛత్తీస్‌గడ్, రాజస్థాన్‌లో ఆరు గ్యారంటీలను అమలు పరిచినట్లు తెలంగాణలో కూడా అమలు చేస్తామని సభాముఖంగా తెలియపరిచారు. కాంగ్రెస్ వస్తే ఉద్యోగాలు వస్తాయని, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిందని సూచించారు. బిఆర్ఎస్ ధరణి పోర్టల్ పెట్టి పేద ప్రజల భూములు అక్రమిస్తుందని కాంగ్రెస్ పార్టీ గెలుస్తే పేదలకు భూములిస్తామని, ఇళ్లు లేని వారికి రూ.5 లక్షలు ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రైతుకి ఎకరాకు ప్రతి సంవత్సరం రూ.15000 ఇస్తామని రైతులకు కనీస మద్దతు ధర అందిస్తామని, 200 యూనిట్ల ఉచితం కరెంటు, ఆదివాసీలకు పోడు భూముల పట్టాలు ఇస్తామని తదితర ఆరుగ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చి చూడండి తెలంగాణలో అభివృద్ధి సాధించి చూపిస్తామని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## పోలింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..



విసిలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి. రవినాయక్

అధికారులు దృష్టి పెట్టాలని, కమ్యూని కేషన్ ప్లాన్, ఓటర్లకు సౌకర్యాలు చేయవలసిన, చేయకూడదని పనులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన కోరారు. పోలింగ్ రోజున , ముందురోజు ఏదైనా ఎన్నికల కు సంబంధించి తప్పు సమాచారం వచ్చినట్లయితే వెంటనే సరైన సమా చారం ఇచ్చే విధంగా ఫిర్యాదుల పరిష్కారం, సోషల్ మీడియా విభాగాలు పనిచేయాలని ఆయన సూచించారు. ఈవిడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్,లోకేష్‌లు మాట్లాడుతూ ఈవిఎంల థర్డ్ ఎండమైజేషన్, మాక్ పోలింగ్, మరిన్ని ఎన్నికల ప్రవర్తన నియమావళి బృందాలను ఏర్పాటు చేయడం, ఫిర్యాదులు జాప్యం లేకుండా తక్షణమే పరిష్కరించడం పోస్టల్ బ్యాలెట్ తయారీ, డిస్ట్రి బ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ పార్టీల ఏర్పాటు తదితర అంశాలపై వివిధ సూచనలను ఇచ్చారు. జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర రిటర్నింగ్ అధికారులు అనిల్‌కుమార్, ఎస్. మోహన్‌రావు, ఎన్. నటరాజ్ తదితరులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు ..

**ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**



విసిలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి. రవినాయక్

**వనపర్తి ,నవంబర్ 27,ప్రభాతవార్త :** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవియం డిస్ట్రి బ్యూషన్, రోసీవింగ్ సెంటర్ల ఏర్పాటు పై సోమవారం ఉదయం రాష్ట్రప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిట ర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవా ల్సిన చర్యలుపై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ వివరిస్తూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీక్టరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం కంట్రోల్ రూం ఏర్పాటునిబంధనలకు అనుగుణంగా అన్నిఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాట్లు తెలియజేశారు. వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతిరావు నోడల్ అధికారులు తదితరులు వి.సి.లో పాల్గొన్నారు.

### రిసెప్షన్,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన : జిల్లా కలెక్టర్

**వనపర్తి,నవంబర్ 27,ప్రభాతవార్త :** రిసెప్షన్,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్లను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్షించారు. సోమవారం వనపర్తి మండపం చిట్యాలలోని వ్యవసాయ మార్కెట్ గోదాములో ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు సెక్టోరియల్ అధికారులకు,ప్రొసీడింగ్ అధికారులకు. సహాయక ప్రొసీడింగ్ అధికారులకు రిసెప్షన్,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో కావలసిన ఏర్పాట్లును చెయాలన్నారు. సెంటర్లో బరికెట్ల ఏర్పాటు,విద్యుత్ సరఫర,టేబుల్లు,కౌంటర్ల ఏర్పాటు,వాహనాల పార్కింగ్,వాహనాల రవాణా సజావుగా జరగాలన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి భోజన సదుపాయం ఏర్పాట్లుచేయాలన్నారు. సిబ్బందికి కావలసిన మౌలిక సదుపాయాలు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా వనపర్తిలో రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు నోడల్ అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల ఏర్పాట్లను సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

# మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం..!

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు



కళ్యాణమహోత్సవంలో స్వామి వారికి దండం పెడుతున్న భక్తులు



అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్

**దేవరకద్ర,నవంబరు 27 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భ గుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మధ్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరా జు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ పకడ్బందీగా

# నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి..

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



విసిసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్




విసిలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**గద్వాల ప్రతినిధి నవంబర్ 27 ప్రభాతవార్త:** జిల్లాలో అసెంబ్లీలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహన్, చీర్ల శ్రీనివాస్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగు నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగు ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగులో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయం గద్వాల్, అలంపూర్, అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5 గంటలకు, ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగు సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యే శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో గద్వాల్, అలంపూర్, రిటర్నింగ్ అధికారులు సిఅపూర్వ చౌహన్, ఆర్‌డిఓ చంద్రకళ, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు ఫ్రీ అండ్ పెయిడ్ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది..

**నాయకులు, ప్రజలందరు సహకరించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 27 ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలు ఫ్రీ అండ్ పెయిర్ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ప్రజలంతా స్వేచ్ఛగా, ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నారాయణపేట, మక్తల్, కొడంగల్ నియోజకవర్గాలలో కేంద్ర సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు నిస్పక్షపాతంగా ఫ్రీ అండ్ పెయిర్‌గా నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరికైనా ఎలాంటి సమాచారం తెలిపిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లాకు 06 కేంద్ర సాయుధ బలగాల కంపెనీలు, ఇతర రాష్ట్రాల నుంచి 675ఫోర్స్, జిల్లా పోలీసులు 540, 02 టిఎస్ఎస్‌పి ప్లటున్స్ మొత్తం 1950 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో మొత్తం 553 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, 90 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, పోలింగ్ బూత్‌లను 61 రూట్లుగా విభజించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయా రూట్లలో పకడ్బందీగా పోలీస్ బందోబస్తుతో పాటు పోలీస్ అధికారులతో రూట్ మొబైల్స్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని స్ట్రైకింగ్ ఫోర్స్ నిరంతర పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నేడు సాయంత్రం 5 గం.లలోపు అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ముగించాలని ఐదు తర్వాత ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నేడు సాయంత్రం 5 గం.ల నుండి ఎన్నికల వరకు 72 గంటలు డ్రైడేగా కలెక్టర్ ప్రకటించడం జరిగిందని జిల్లా పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ఎవరైనా మద్యం, నగదు, ఇతర వస్తువులు సరఫరా చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా జరిగేందుకు జిల్లా ప్రజలంతా సహకరించాని ఎస్పీ తెలిపారు.

## ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఆర్మ్డ్ పోలీస్ బలగాల అధికారులు,సిబ్బందితో బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

**వనపర్తి,నవంబర్ 27,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ నందు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ అధికారులతో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,ఐపిఎస్ బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహించారు. నవంబర్ 30వ తేదీ న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో బలగాలు వనపర్తి జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్లకు భయాందోళనలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా చేయడంలో భరోసా కల్పించడం లో భాగంగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్, మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ అత్యవసర పరిస్థితి సమయంలో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్ఎస్‌టి టీమ్స్ డ్యూటీలు, నకాబంది విధుల గురించి వారికి వివరించారు, కీలకమైన పాయింట్‌ల వద్ద ఫోర్స్ పిబ్బందిని ఉంచడం జరుగుతుందని అన్నారు. 7 కంపెనీలు ఒక్క ఒక్క కంపెనీలో 100 మంది సిబ్బంది ఉంటారు మొత్తం 700 మంది బలగల ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని వారితో కలిసి పనిచేయాలని వనపర్తి అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ వత్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. అదేవిధంగా వనపర్తి ఆనంద రెడ్డిని వనపర్తి సీఐ శ్రీ మహేశ్వర్, కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి ని ఆత్మకూరు సిఐ శ్రీ రత్న రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు అధికారులకు పరిచయం చేశారు. ఈ సమావేశంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజావత్, వనపర్తి డిఎస్పి శ్రీఆనంద రెడ్డి, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, శ్రీ పర్వేజ్ ఆలం, శ్రీదినేష్ యాదవ్, సీఐ లు వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు సిబ్బంది పాల్గొన్నారు.

## కానాయపల్లిలో పూజ కార్యక్రమం..



**కొత్తకోట,నవంబర్ 27,ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గంగాధర్ నివాసంలో సోమవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ రావుల సుదర్శన్ రెడ్డి, నారోత్తం రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి నర్సింహ, కొత్త నర్సింహ, వడ్డే రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో విజయకేతనం ఎగరవేసిన గాడ్స్ ఆన్ వారియర్స్..



బహుమతులు సాధించిన విద్యార్థులు

**కొత్తకోట,నవంబర్ 27,ప్రభాతవార్త :** ఈ నెల 26,27 తేదీలలో జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన 19 వ జాతీయస్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు కొత్తకోట గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు వెండి పథకాలు సాధించాలని క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ సబీ తెలిపారు. ఈ గెలుపొందిన విద్యార్థులందరూ ఇటీవల జరిగిన జాతీయ అంతర్జాతీయ స్థాయిలతో ఎన్నో పథకాలు సాధించి కొత్తకోట పట్టణానికి మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. వీరిలో అండర్ 07 విభాగంలో లక్ష్మీ కాంత్ రెడ్డి గౌతమ్ యాదవ్, వెంకట్, ఎండి రిహాన్, బంగారు పతకం, అండర్ 11 సంవత్సరాల విభాగంలో, ఎండి హర్షద్, ఎం విజయ్ కుమార్, అక్షిత, బంగారం పథకం, అండర్ 09 బాలికల విభాగంలో, యోగేశ్వరి, మేఘన, బంగారు పథకం, అన్విత వెండి పదతకం, అండర్ 12 సంవత్సరాల విభాగంలో, సాయి చరణ్, కార్తికేయ, శేఖర్ శేఖర్, వెంకటేశ్వర రెడ్డి, అభినవ్, అభిజిత్, బంగారు పతకాలు, వల్లభ, అదిత్య, తరుణ్, వెండి అండర్ 14 సంవత్సరాల విభాగ, నందన్, సాత్విక్ గౌడ్, భాను ప్రకాష్ గౌడ్, సోహెల్, బంగారు పథకాలు సాధించారు. ఈ విద్యార్థులను క్లబ్బు సభ్యులందరూ కూడా ప్రత్యేకంగా అభినందించారు. క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ ఖాద్రీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్స్ ఎండి జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, ఇంతియాజ్ లను ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించడం జరిగింది.

# కురుమన్న కొండకు పోటెత్తిన భక్తజనం

- గోవింద నామస్మరణతో పులకించిన శ్రీకురుమూర్తి క్షేత్రం
- కార్తీక దీపాలు వెలిగించి పరవశించిన భక్తులు
- యాత్రికులతో కిక్కిరిసిన వ్యాపార సముదాయాలు

**చిన్నచింతకుంట,నవంబరు 27 ప్రభాతవార్త:** శ్రీకురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీక పౌర్ణమి సోమవారం సందర్భంగా శ్రీకురుమూర్తి క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ట్రాక్టర్లు, ఆటోలు, ఎడ్లబండ్లు, ద్విచక్ర వాహనాలపై శ్రీకురుమూర్తి స్వామి కొండకు తరలివచ్చారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు బారులు తీరి శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. పల్లె భక్తజనం స్వామివారికి కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు, పరమాన్నంతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు.

**కార్తీక దీపాలు వెలిగించి పరవశించిన భక్తజనం...** కార్తీక పౌర్ణమి సోమవారం కావడంతో స్వామివారి దర్శనానికి వచ్చిన మహిళా భక్తులు కార్తీక దీపాలనువెలిగించి, భక్తి శ్రద్ధలతోస్వామిని దర్శించుకున్నారు.కొండ దిగువ నరాజగోపురం ముందుకార్తీకదీపాలను జడ్పీచైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి వెలిగించి స్వామిని దర్శించుకున్నారు.జాతర మైదానంలో భక్తులతో నిండిపోయింది.భక్తుల గోవింద నామస్మరణతో కురుమూర్తి గిరులుపులకరించాయి.ఆపద మొక్కులరేడు కురుమూర్తిరాయుడని భక్తులు కొలుస్తారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**వ్యాపార సముదాయాలు యాత్రికులతో సందడి:** శ్రీకురుమూర్తి స్వామి జాతరకు వచ్చిన భక్తజనం స్వామిని దర్శించుకున్న అనంతరం జాతర మైదానంలో వెలసిన వ్యాపార సముదాయాలు యాత్రికులతో సందడిగా మారాయి. మిఠాయి దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాలు, రంగుల రాట్నాల వద్ద యాత్రికులతో కిక్కిరిసిపోయాయి.





స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

## గొర్రెల కాపరులను పరామర్శించిన కేసిరెడ్డి



గొర్రెల కాపరులకు ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

**భూత్పూర్,నవంబర్ 27,ప్రభాతవార్త:** వరి ధ్యానం బుక్కి మద్దిగట్లలో దాదాపు 15గొర్రెలు ప్రాణాలు కోల్పోయాయి.మరో యాభై గొర్రెలు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. విషయం తెల్సుకున్న కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని గొర్రెలను కోల్పోయిన గొర్రెల కాపరులైన పల్లె చెన్నయ్య,ఖానాపురం వడయ్య,పల్లె బాలప్పలను కలిసి విషయం తెల్సుకున్నారు.తన వంతు సహాయంగా వారికి రు.10వేల ఆర్థిక సహాయం అందించారు.తగిన ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని కేసిరెడ్డి గొర్రెల కాపరులకు హామి ఇచ్చారు.కేసిరెడ్డి వెంట కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంత్‌రెడ్డి ఉన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



వీధులతో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

**వీపనగండ్ల,నవంబర్ 27,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం కేంద్ర పోలీసు బలగాలు ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులలో మండలం ఎస్సై రవిప్రకాష్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవి ప్రకాష్ మాట్లాడుతూ..ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అదే విధంగా శాంతి భద్రతలకు ఎవరు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు అనేది ఒక తీసుకుంటామని వారు అన్నారు.ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు అనేది ఒక వజ్రాయుధమని ప్రజలు ఒక్కరూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో విధిగా ఓటును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన డాన్స్ విద్యార్థులు



అవార్డును అందుకుంటున్న బన్నీ మాస్టర్

**కొత్తకోట,నవంబర్ 27,ప్రభాతవార్త:** హైదరాబాదులో బిహెచ్ఐఎల్ మార్గదర్శి హైస్కూల్ విద్యుత్ నగర్ స్కూల్ గ్రౌండ్‌లో జానపద నృత్య నీరాజనం లార్జెస్ట్ ఫోక్ డాన్స్ కార్యక్రమంలో కొత్తకోటకు చెందిన బన్నీ మాస్టర్ గ్రూప్ విద్యార్థులు పాల్గొన్నారు.అందులో కీర్తి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ బిందు లేమా దాదాపు గా 1000 మందితో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అఫీషియల్ అటెంప్ట్ చెయ్యడం జరిగిందని బన్నీ మాస్టర్ తెలిపారు.ఒకేసారి వెయ్యి మంది ఒకే పాటకు ఒకే విధంగా 6.38 సెకండ్లు వెయ్యి మంది ఈ నృత్యంలో పాల్గొన్నట్లు తెలిపారు.అందులో కొత్తకోటకు చెందిన బన్నీ మాస్టర్ గ్రూపు ఏకైక టీంగా ఎంపికయ్యారని తెలిపారు.కొత్తకోట నుంచి సెలక్ట్ అవడం జరిగింది.అందుకుగాను ఎక్స్లెన్సీ బుక్ ఆఫ్ వర్డల్ రికార్డు గ్రహీతగా బన్నీ మాస్టర్,చిన్నారులను సత్కరించారు.అనంతరం మెమోంటో అవార్డులను అందుకున్నారు.

## విద్యతోనే సమాజం జాగృతమవుతోంది

**కల్వకుర్తి, నవంబర్27 ప్రభాతవార్త:** విద్యతోనే సమాజం జాగృతమవుతుందని ఎన్నారై కృష్ణారెడ్డి, వ్యాపారవేత్త గోవర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం తర్నికల్ ఉన్నత పాఠశాలకు రూ.10వేల విలువల చేసే పాఠ్య పుస్తకాలు, రూ.18 వేలు విలువ చేసే వైర్‌లైస్ మెక్‌సెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రామకృష్ణ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం అందించాలన్నారు. పుస్తకాలు భవితకు సోపానాలన్నారు. పుస్త కాలు, మైక్‌సెట్‌ల దాతలు మాట్లాడుతూ విద్యద్వారానే గుర్తింపు లభి స్తుందన్నారు. తాము గ్రామ పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. పాఠశాలకు పుస్తకాలు, మైక్‌సెట్‌ను బహుకరించిన దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.



పాఠశాలకు పుస్తకాలు, మెక్‌సెట్ బహుకరిస్తున్న దృశ్యం

## భక్తి శ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతాలు



సత్యనారాయణ స్వామివ్రతాల్లో పాల్గొన్న భక్తులు

**బిజినేపల్లి,నవంబరు27 ప్రభాతవార్త:** పాలెం శ్రీ లక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దంపతులు పెద్ద సంఖ్యలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య సత్యనారాయణస్వామి వ్రతాలు ఆలయ ప్రాంగాణంలో భక్తి భావంతో పాల్గొన్నారు. అనంతరం భక్తులు వెంకటేశ్వరస్వామి, అలివేలు మంగమ్మలను దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు ప్రమిదలను వెలిగించి స్వామి వారిని కొలుచుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ జున్న శేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు జయంత్, చక్రపాణి శుక్ల ఆలయ సిబ్బంది శివకుమార్ బాబు, భక్తులు జగదీష్, భానూరి కిరణ్ ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి,నవంబరు 27 ప్రభాతవార్త:** గంగారం సీతారామస్వామి ఆలయంలో మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామంలోని పెద్ద చెరువులోకి మార్కండే రిజర్వాయర్ ద్వారా కృష్ణా జలాలు రావడంతో ఆ నీటితో ఆలయంలోని స్వామి అమ్మ వార్లకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మర్రి జనార్ధన్‌రెడ్డికి ఆహ్వానం పలికారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య కృష్ణా జలాలతో అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూసిన గంగారం గ్రామస్తుల సాగునీటి కల నెరవేరిందని మర్రి అన్నారు. కార్యక్రమంలో జక్కా రఘునందన్‌రెడ్డి, గంగనమోని కిరణ్ శ్రీనివాస్‌గౌడ్, పులెందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,రవిశర్మ, లింబ్యానాయక్, రాజవర్ధన్‌రెడ్డి, మామూద్‌ఖాన్ పాల్గొన్నారు.

## కార్తీక దీపాల నడుమ బుద్ధాపురం శ్రీరామలింగేశ్వరుడు

### -భూత్పూర్ శివాలయంలో దీపాలతో మహిళా భక్తుల సందడి



శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు

**భూత్పూర్,నవంబర్ 27,ప్రభాతవార్త:** పరమశివుడితో పాటు శ్రీమహావిష్ణుకు ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసంలో శివకేశవులను ఆరాధించడం ఎంతో పుణ్యప్రదమని హైందవుల ప్రగాఢ విశ్వాసం.చెంబెడి నీటితో అభిషేకించి ఓం నమఃశ్శివాయ అంటే చాలు పరవశించిపోయే పరమేష్టికి కార్తీక మాసం ఎంతో ఇష్టమైందని చెబుతారు.కార్తీక సోమవార మంటే చాలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి.తెల్లవారముందే తలంటు స్నానాలు ముగించుకుని ఉపవాసాలతో ఇంట్లోని గుమ్మం,తులసీకోటల వద్ద దీపాలు వెలిగించి శివాలయాలకు చేరుకుంటారు.ఈ సారి అధికమాసం రావడంతో కార్తీక పౌర్ణమి ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆరంభమై సోమవారం వరకు ఉండడంతో ఆదివారంతో పాటు సోమవారం కూడా భూత్పూర్‌లో కొలువుదీరిన ఎనిమిది శతాబ్దాల చరిత్రను సంతరించుకున్న శ్రీరామలింగేశ్వరాలయంలో భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంది.సోమవారం రాత్రిశివాలయం మహిళా భక్తుల దీపారాధనతో విరాజిల్లిందనే చెప్పాలి.మహిళలు, బాలికలు పోటీపడి రామలింగేశ్వరాలయ ప్రాంగణంలోదీపాలు వెలిగించి తమ భక్తిని చాటారు.ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఐటీ సోదాల కలకలం

**నారాయణపేట ఎమ్మెల్యే అనుచరుడి ఇంట్లో ఐటీ సోదాలు**

**ఉలిక్కిపడ్డ నారాయణపేట**

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు27 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరోసారి ఐటి తనిఖీలు కలకలం రేపాయి. నారాయణపేట జిల్లాలో ఆదాయపన్నుశాఖ అధికారులు సోమవారం తెల్లవారుజామునుంచి దాడులు నిర్వహిస్తున్నారు.నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి ఇంట్లో సోదా లు జరిపారు. అదేవిధంగా బంగారం వ్యాపారి హరినారాయణ భట్టాడ్, వ్యాపారి బన్సీ లాల్ లాహోటి నివాసాల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో వివిధ ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను తదితరులను వారు తనిఖీ చేసినట్లు తెలుస్తుంది. అధికారికంగా ఐటి అధికారులు పూర్తి వివరాలు తెలియజేస్తే తప్ప వివరాలు బయటకు వచ్చే పరిస్థితి లేదు.



సోదాలు నిర్వహిస్తున్న ఐటి అధికారులు

## బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారాను నిశితంగా పర్యవేక్షించాలి

- నారాయణపేట జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కోయ శ్రీహర్ష



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు27 ప్రభాతవార్త:** ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలను సందర్భంగా పోలింగ్‌కు ముందు 48గంటల సైలెన్స్ పీరియడ్‌లో రాజకీయపరమైన ఎస్ ఎం ఎస్, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధా రణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ 48గంటల ముందు అనగా 28.11. 2023 సాయంత్రం 5 గం.ల నుండి 30.11.2023 సాయంత్రం 5 గం.ల వరకు సైలెన్స్ పీరియడ్‌లో రాజకీయ పరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారాలను ఎన్నికల కమిషన్ నిలుపుదల చేయవలసిందిగా ఆదేశించిందని అందులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోటీలో అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్ఎంఎస్,బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని తెలిపారు. అభ్యంతరమైన ఎస్ఎంఎస్‌లను పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్షస్మృతి (ఐపిసి) ప్రజా ప్రతినిధ్యం చట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ఆదేశాల మేరకుపంపిన వారిపై చర్యలుతీసుకోవడం జరుగుతుందని,అదేవిధంగా ఎస్ఎంఎస్‌లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవడంజరుగుతుందని తెలిపారు.పోల్ ముగియడానికి నిర్ణయించిన 48 గంటల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గలఎస్ఎంఎస్ ప్రచారాలను నిషేధించాలని, అభ్యర్థులువారి ఏజెంట్లు ఈఆదేశాలపై అప్రమత్తంగా ఉంటూతేది 28.11. 2023 సాయంత్రం5గం.లనుండి 30.11.2023 సాయంత్రం 5 గం.ల పోల్ ముగిసే వరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని పేర్కొన్నారు.

## పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవినాయక్



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 27 ప్రభాతవార్త:** ఈనెల 30న నిర్వహించే శాసనసభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో మరోసారి ఫర్నీచర్, వెబ్ కాస్టింగ్, ఇతర సౌకర్యాలు వంటివి చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పోలింగ్ ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఓలు,మున్సిపల్ కమిషనర్లు తదితరులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాల లోపల, బయట శానిటేషన్ చేయించాలని, శుభ్రంగా ఉంచాలని, మరోసారి పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు, వీల్‌చైర్లు తనిఖీ చేసుకోవాలని, తప్పనిసరిగా టాయిలెట్లు, తాగునీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లలోపు ఎలాంటి రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లు లేకుండా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు, ఓటర్లకు, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అన్నిచోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు చెప్పారు. రిటర్నింగ్ అధికారులు అనిల్‌కుమార్, మోహన్‌రావు, నటరాజ్‌తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, డిపిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, జడ్పీ సీఈఓ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఇంటిపై ప్రభుత్వ సోదాలు నశించాలి



ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిపై సోదాలు చేయడంతో అందుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల,నవంబరు 27 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికల్లో అలంపూర్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన సంపత్‌కుమార్ ఇంటిపై ఆదివారం అర్ధరాత్రి విజిలెన్స్ పోలీసులు సోదాలు చేయడం దుర్మార్గమని ఇంటిలో అభ్యర్థి లేకున్నా ఇంటిపై దాడులు నిర్వహించి సోదాలు చేయడం ప్రభుత్వ కక్ష సధింపు చర్యలను ఆపాలని అధికార పార్టీ అభ్యర్థి ఇంటిపై సోదాలు ఎందుకు చేయడం లేదని ప్రభుత్వం ఇంటిపై సోదాలు చేయించడం కక్ష సాధింపు ధోరణి కనిపిస్తుందని ఒక్క రూపాయి కూడా పట్టుకోలేదని ఇలాంటి సోదాలపై ప్రభుత్వ తీరు నశించాలని కాంగ్రెస్‌నాయకులు రవి,నీలి శ్రీనివాసులు, మధునాయుడు, వెంకటేష్‌యాదవ్, సోమనాద్రిల ఖండించారు.సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఆదివారం రాత్రి శాంతి నగర్‌లోని అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ఇంటిపై విజిలెన్స్‌లో పోలీసులు జరిపిన సోదాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార బిఆరెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఇంటిపై సోదాలు చేయడంతో అదే విధంగా అభ్యర్థి ఇంట్లో లేకపోవడంతో ఆయన సతీమణి స్పృహ తప్పి పడిపోవడం జరిగిందని తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి సోదాలు చేయడం దుర్మార్గమని ప్రభుత్వ తీరు నశించాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అలంపూర్‌లో భారీ మెజార్టీతో గెలవబోతుందని కక్ష సాధింపుతో ప్రభుత్వం కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిపై సోదాలు చేయించిందనివారు ఆరోపించారు.నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రుక్మానందరెడ్డి, తిమ్మారెడ్డి,నారాయణ నాయుడు, వెంకటేష్,ఈదన్న నాయుడు, బజారన్న, మహిళ అధ్యక్షురాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేపడతాం..!

- ఇంట్లో ఇద్దరికీ పెన్షన్: అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ
- దేవరకద్రలో సకల జనుల సౌభాగ్య విజయసంకల్ప సభ

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని, వచ్చిన వెంటనే రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రిని చేయడంతోపాటు ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎస్సీ వర్గీకరణ చేపడతామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో సకల జనుల సౌభాగ్య విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇంట్లో ఇద్దరికి పెన్షన్ అందజేస్తామని, వరి పంటకు గిట్టుబాటు ధర రూ.3100 కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాషాయం జెండాలతో కళకళలాడుతూ దేవరకద్ర గడ్డ మీద ఎగరబోయేది బిజెపి పార్టీ కమలం పువ్వు జెండానే ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సకల జనుల సౌభాగ్య విజయ సంకల్ప సభకు విచ్చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మకు ఘన స్వాగతం పలికారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ మాట్లాడుతూ బిజెపి పార్టీ దేవరకద్ర నియోజకవర్గంలో గెలవగానే దేవరకద్ర పట్టణంలో మూతపడిన రైల్వేగేటు తెరిపిస్తామన్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జనరల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు100 పడకల ఆసుపత్రి, దేవరకద్ర నియోజకవర్గంలో ఉన్న యువతకు ఖచ్చితంగా ఉపాధి కల్పిస్తామన్నారు. కేంద్రం నుండి ప్రత్యేక నిధులతో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఈ ఎన్నికల్లో నవంబర్ 30వ తేదీ రోజున జరగబోయే పోలింగ్‌లో ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ కమలం పువ్వు గురునతకు ఓటేసి కొండా ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలని దేవరకద్ర నియోజకవర్గ ప్రజానీకాన్ని కోరారు. సభలో బిజెపి పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అధ్యక్షుడు డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, జిల్లా నాయకులు నంబిరాజు, దేవరకద్ర బాలన్న, రవిందర్‌రెడ్డితోపాటు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేశారు.



మాట్లాడుతున్న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ



**PUBLIC NOTICE**

The General Public are hereby notified that my client is intending to purchase to purchase the under mentioned property From **Shri. Arvind Vannala**, son, of **Sriramulu Vannala,** resident of # C-1, Manjeera Residency, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500033, Telangana State, India, and has paid advance sale consideration:

**SCHEDULE OF PROPERTY**

All that the open land bearing: **Land Full Address, Area in Acres/ Square Yards :** SY # 390,393/A2, admeasuring **Ac 2.00 Gts.** Situated at Bhattupalli Road, Ursu Village, Warangal. SY # 357/3, admeasuring **Ac.1.23 Gts.** Situated at Bhattupalli Road, Warangal. SY #99E, Plot No.14, admeasuring **563 Sq. Yards.** Situated at Prakashreddy pet, Hanamkonda. SY #.935 admeasuring **1922 Sq. Yards.** Situated at padmakshi Road, Hanamkonda. SY #952/3, admeasuring **834 Sq. Yards.** Situated at padmakshi road, Hanamkonda. SY #13,14,89,90 admeasuring **Ac. 43.06 Gts.** Situated at Kothamolgara, Pathamolgara, Buthpur Mandal Mahabubnagar Dist. SY.NO.61,62,64 admeasuring **Ac 18.38 Gts,** Situated at Patha Molgara, Buthpur Mandal, Mahabubnagar. SY.NO.531,532 admeasuring **Ac 11.23 Gts,** Situated at CHATANPALLY VILLAGE, SHADNAGAR MANDAL, RANGAREDDY DIST. SY.NO. 531, 532 admeasuring **Ac 2.21 Gts,** Situated at CHATANPALLY VILLAGE, SHADNAGAR MANDAL RANGAREDDY DIST.

Any person/persons having any objection for the sale transaction may contact the undersigned with relevant documents within one week from today. Any objection made thereafter will not binding my clients.

**Sd/- Dasari Prem Sagar**
**Advocate**
Road No 4, Advocates Colony, Hanumakonda.
**Cell : 9849261500**

## వాహనాల తనిఖీల్లో 201.61 లీటర్ల లిక్కర్ సీజ్

● జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 27 ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నారాయణపేట జిల్లా పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీల్లో 201.61 లీటర్ల లిక్కర్ పట్టుకుని విచారించగా వాటి విలువ రూ. 2.02,330 ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ వివరించారు. నారాయణపేటలో 34.560 లీటర్ల లిక్కర్ వాటి విలువ రూ.38వేలు, మద్దూరులో 49.5 లీటర్ల లిక్కర్ వాటి విలువ రూ. 54,450, మరికల్‌లో 36.55 లీటర్ల లిక్కర్ వాటి విలువ రూ. 29.280, మక్తల్‌లో 81లీటర్ల లిక్కర్ పట్టుబడగా వాటి విలువ రూ. 80,600లు మొత్తం 201.60 లీటర్ల లిక్కర్ వాటి విలువ 2,02,330 ఉంటుందని మద్యం సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## నేటితో ముగియనున్న ప్రచారార్భాటాలు

**భూత్పూర్, నవంబర్ 27, ప్రభాతవార్త :** అసెంబ్లీ పో రు తుదిఘట్టానికి చేరుకుంది. మరో మూడ్రోజుల్లో జ రిగే ఎమ్మెల్యే ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రచారం నేటితో ముగియనుండడంతో అభ్యర్థుల ప్ర చార హోరు జోరు విపరీతమైంది. ఆయా పార్టీలు, అభ్యర్థులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు తెల్లారింది మొదలు రాత్రి పదిగంటల వరకు మైకులు, డీజెల పాటలతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా హోరాహోరి పోరు సాగిస్తున్నారు. ప్రతి గల్లీలో ఎన్ని కల కోలాహలమే కన్పిస్తోంది. ఆయా పార్టీల నాయు కులు, కార్యకర్తలు తండోపతండాలుగా వెళ్తూ ఓటర్లను అభ్యర్థించడం కన్నించింది. ఆయా పార్టీ అభ్యర్థులతో భారీ ఊరేగింపులు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహిస్తు పార్టీలు, ఆయా పార్టీ అధినేతలను స్తుతి స్తూ డీజే గీతాలు చెవులు గిల్లుమనిపిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. స్థానికంగా ఉండే నేత లు కార్యకర్తల్ని ప్రోగేసుకుని ప్రచార రంగంలో అడుగేస్తున్నారు. ప్రచారానికి ఇంకా ఒక రోజే ముగిలి ఉండడంతో నేతలు ఒకరి తర్వాత ఇంకొకరు ఇంటింటి ప్రచారం చేస్తు ఓటర్లను బెంబేలెత్తిస్తూ తబ్బి బ్బు చేస్తున్నారు. ప్రచారంలో అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌లు ముందడుగులో ఉండగా జాతీయ పార్టీ బీజేపీ మాత్రం కాస్త వెనకంజలో ఉన్నట్టు తెలుస్తోంది. అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గడచిన నెల రోజుల నుంచి వరుస క్రమంలో ప్రతి గ్రామం, తండాలు, పట్టణాలు తిరుగేస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. నియోజకవర్గంలో నా లుగైదు రౌండ్లుగా ఎమ్మెల్యే ఆల ప్రచారం నిర్వహించారు. రైతు బంధు, రైతు బీమాతో రైతులు, ఫించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, కేసీఆర్ కిట్ల ప్రధానాస్త్రాలతో మహిళలు, వృద్ధులు, వికలాంగులే ప్రధానంగా తమకు ఓటు బ్యాంకని పేర్కొంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆల ముందడుగు వేస్తున్నారు. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అధికార పార్టీ అభ్యర్తికేం తీసిపోనట్టుగా అంతే స్థాయిలో తిరుగుతున్నారు, నిరుద్యోగులు, యువతతో పాటు కరడుగట్టిన కాంగ్రెస్‌వాదులతో కాంగ్రెస్ అధిష్టానం ప్రతిపాదించిన ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అభ్యర్థి జీఎంఆర్ ప్రధానంగా తన ప్రచార అస్త్రాలుగా మలచుకుని ప్రచారం సాగిస్తున్నారు. ఊరూరా యువతను సమకూర్చుకుని ముం దుకు వెళ్తున్నారు. ఎన్నికల్లో ప్రధానంగా ద్విముఖ పోటీగానే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లనే ప్రధానంగా చెబు తున్నారు. నియోజకవర్గంలో నువ్వా..? నేనా..? అన్నట్టు ప్రచారం సాగిస్తున్నారు. ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే ఉంటుందని పలువరు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక డబుల్ ఇంజన్ సర్కార్ తెవాలని ధృఢ సంకల్పంతో ఎన్నికల బరిలో ఉన్న జాతీయ పార్టీ బీజేపి మాత్రం భూత్పూర్ లో చెప్పుకోతగ్గ ప్రచారం నిర్వహించడం లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యకృతమౌతోంది. ఇంతవరకు పార్టీ అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డిని గుర్తించని ఓటర్లు భూత్పూర్ మండలంలో ఉన్నారని సామాన్యు లతో పాటు పలువురు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఏదేమైనా మరో రెండ్రోజుల్లో ఎన్నిక లు, మరో ఐదు రోజుల్లో ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో అభ్యర్థుల అభ్యర్థనలు, ప్రచారాలు తుదిదశకు చేరుకున్నాయనిచెప్పక తప్పదు. ప్రచారార్భాటాలు, ఒకరిపై నొకరు దుమ్మెత్తి పోసుకోవడాలకు తాత్కాలికంగా స్వస్తి పలికి మౌన ప్రచారాలకు సిద్ధమౌతున్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పేరిట చుప్ చాప్‌గా ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్‌లతో పాటు ఓటర్లనాకర్శంచేందుకు కానుకలు సమ ర్పించే పనిలో అభ్యర్థులు, వారి మద్దతుదారులు పకడ్బంధీగా పథకాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరొస్తే వారికి జైకొట్టే ఓటర్లు బ్యాలెట్ పత్రంవరకు వెళ్లిఎవరికి బటన్ నొక్కుతారోనన్న భయాందోళనలు పార్టీలు, అభ్యర్థుల్లో నెలకొంది. అభ్యర్థులు తమ అదృష్టాల్ని పరీక్షించుకునేందుకు మరో ఐదు రోజులు ఆదివారం వరకు ఆగాల్సిందే..

## ఓటు హక్కు వినియోగించుకోండి

**వీపనగండ్ల, నవంబర్ 27, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం కేంద్ర పోలీసు బలగాలు ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులలో మండలం ఎస్సై రవిప్రకాష్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అదే విధంగా శాంతి భద్రతలకు ఎవరు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు అనేది ఒక తీసుకుంటామని వారు అన్నారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు అనేది ఒక వజ్రాయుధమని ప్రజలు ఒక్కరూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో విధిగా ఓటును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పాఠశాలకు పుస్తకాలు, మెక్‌సెట్ వితరణ

**కల్వకుర్తి, నవంబర్27 ప్రభాతవార్త:** విద్యతోనే సమాజం జాగృతమవుతుందని ఎన్నారై కృష్ణారెడ్డి, వ్యా పారవేత్త గోవర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం తర్నికల్ ఉన్నత పాఠశాలకు రూ.10వేల విలువల చేసే పాఠ్య పుస్తకాలు, రూ.18 వేలువిలువ చేసే వైర్‌లైస్ మెక్‌సెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రామకృష్ణ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం అందించాలన్నారు. పుస్త కాలు భవితకు సోపానాల న్నారు. పుస్త కాలు, మైక్‌సెట్‌ల దాతలు మాట్లాడుతూ విద్యద్వారానే గుర్తింపు లభిస్తుందన్నారు. తాము గ్రామ పాఠశాల, విద్యార్థుల విద్యాభి వృద్ధికి తోడ్పడుతామన్నారు. పాఠశాలకు పుస్తకాలు, మైక్‌సెట్‌ను బహుకరించినదాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## శివాలయంలో దీపాలతో భక్తుల సందడి

**భూత్పూర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** పరమశివుడితో పాటు శ్రీమహావిష్ణుకు ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసంలో శివకేశవులను ఆరాధించడం ఎంతో పుణ్యప్రదమని హైంద వుల ప్రగాఢ విశ్వాసం చెంబెడి నీటితో అభిషేకించి ఋఒం నమ:శ్శివాయఁ అంటే చాలు పరవశించిపోయే పరమేష్టికి కార్తీక మాసం ఎంతో ఇష్టమైందని చెబుతారు. కార్తీక సోమవార మంటేచాలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. తెల్లవారముందే తలంటు స్నానాలు ముగించుకుని ఉపవాసాలతో ఇంట్లోని గుమ్మం, తులసీకోటల వద్ద దీపాలు వెలిగించి శివాలయాలకు చేరుకుంటారు. ఈ సారి అధికమాసం రావడంతో కార్తీక పౌర్ణమి ఆదివారం మధ్యాహ్నాం నుంచి ఆరంభమై సోమవారం వరకు ఉండడంతో ఆదివారంతో పాటు సోమవారం కూడా భూత్పూర్‌లో కొలువుదీరిన ఎనిమిది శతాబ్దాల చరిత్రను సంతరించుకున్న శ్రీరామలింగేశ్వరాలయంలో భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంది. సోమవారం రాత్రిశివాలయం మహిళా భక్తుల దీపారాధనతో విరాజిల్లిందనే చెప్పాలి. మహిళలు, బాలికలు పోటీపడి రామలింగేశ్వరాలయ ప్రాంగణంలోదీపాలు వెలిగించి తమ భక్తినిచాటారు. ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## కానాయపల్లిలో పూజ కార్యక్రమం

**కొత్తకోట, నవంబర్ 27, ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానా యపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గంగాధర్ నివాసంలో సోమవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు మాజీ జడ్పీటీసీ కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్, గ్రామ సర్పంచ్ రావులసుదర్శన్‌రెడ్డి, నారోత్తం రెడ్డిలు హాజం య్యారు. ముందుగా పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి నర్సింహ, కొత్త నర్సింహ, వడ్డే రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కక్ష సాధింపుతో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిపై ఐటి సోదాలు

- కర్ణాటకలో గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుంది
- తెలంగాణలో కూడా 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం
- అలంపూర్ ఇంఛార్జి, కర్ణాటక మంత్రి సుధాకర్‌రావు
- కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిపై చేసిన దాడులను తీవ్రంగా ఖండించిన కర్ణాటక మంత్రి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర మంత్రి విద్యాసాగర్‌రావు

**ఇటిక్యాల, నవంబరు 27 ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీ ఘోరంగా ఓడిపోతుందని అందుకే అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటిపై అర్థరాత్రి పోలీసులచే ఐటి సోదాలు దాడులు చేయించిందని ఇలాంటి దాడులు ప్రభుత్వం కక్ష సాధింపుతో చేపట్టిందని ఈ దాడులను తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అలంపూర్ ఇంఛార్జి కర్ణాటక విద్యాశాఖ మంత్రి సుధాకర్ రావు, ఎమ్మెల్యేలు అబ్రహాం, గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపి మల్లురవిలు తీవ్రంగా ఖండించారు. శాంతినగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ఇంటిపై పోలీసులు ఐటీ సోదాలు చేయడంతో సోమవారం ఆ దాడులను ఖండిస్తూ కర్ణాటక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సుధాకర్‌రావు సుధాకర్‌రావు సోమవారం శాంతినగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం అర్థరాత్రి అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సంపత్‌కుమార్ ఇంటిపై శాంతినగర్‌లో పోలీసులు వచ్చి ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్లమని చెప్పి వారి ఐడెంటి కార్డులు చూపించకుండా స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారని అలాగే ఆ సమయంలో మహిళా పోలీసులు కూడా లేకుండా పోయారని అభ్యర్థి లేని సమయంలో పోలీసులు భయ భ్రాంతులకు గురి చేయగా ఆయన సతీమణి భయపడితీవ్ర అస్వస్థతకు గురయ్యారని వారు మండిపడ్డారు. సోదాలు చేస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి రాగా వెంటనే పారిపోయారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అలంపూర్‌లో ఓటమిని అంగీకరించి ఇలాంటి సోదాలు దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కెసిఆర్ పాలనలో పదేళ్లుగా ప్రజలు విసిగిపోయారని అందుకే ఓటమిని అంగీకరించి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఇళ్లపై సోదాలు, దాడులు నిర్వహిస్తుందన్నారు. దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని కార్యకర్తలు ఎవరు భయపడవద్దని ధైర్యం చెప్పారు. అదేవిధంగా దేశంలో కాంగ్రెస్ పార్టీ ఇలాంటివి ఎన్నో చూసిందని బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుండాలు వచ్చారని వచ్చిన అధికారులు కూడా సివిల్ డ్రస్సులో వచ్చి ఇంటిపై అలజడి సృష్టించారని ఈ ఘటనలో అభ్యర్థి సతీమణి తీవ్ర అస్వస్థతకు గురయ్యారని ఆమె చికిత్సను పొందుతున్నారని వివరించారు. ఇలాంటివి మంచివి కాదని ప్రతి ఒక్కరూ ఖండించాలని బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజలు తరిమికొట్టాలని మరో మూడు రోజుల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార సభలలో కెసిఆర్ కర్ణాటక రాష్ట్రంపై అసత్య ప్రచారాలు చేస్తూ 5 గ్యారంటీ పథకాలు అమలు చేయడం లేదని తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కానీ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీ పథకాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య అమలు చేస్తున్నారని అంతేకాక ఉచితంగా మహిళలు కర్ణాటక రాష్ట్రంలో బస్సులలో ప్రయాణిస్తున్నారని ఇప్పటివరకు 1 కోటి 40లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణించారని గుర్తుచేశారు. సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

- ఫామ్‌హౌస్ పాలన మనకొద్దు
- కెసిఆర్ పాలనలో అంతా అవినీతియమే
- కేంద్ర విదేశాంగ మంత్రి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి మురళీధరన్



హాజరైన ప్రజలు



మాట్లాడుతున్న మంత్రి మురళీధరన్

**ఇటిక్యాల, నవంబరు 27 ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఫామ్‌హౌస్ పాలన మనకొద్దని కెసిఆర్ ప్రభుత్వంలో అంతా అవినీతి పాలన కొనసాగుతుందని కేంద్ర విదేశాంగ మంత్రి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి మురళీధరన్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల కేంద్రంలోని శాంతినగర్ మున్సిపాలిటీలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో కేంద్ర మంత్రి మురళీధరన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన అభివృద్ధికి నోచుకోకుండా అవినీతికి బంధుప్రీతికి పాల్పడుతూ ప్రజలను వదిలేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వాన్ని కెసిఆర్‌ను ఈ ఎన్నికల్లో ఫామ్ హౌస్‌కే పరిమితం చేయాలని తెలంగాణ ప్రజలను ముఖ్యంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ వచ్చారని నిరుద్యోగులను నిండా ముంచిందని మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మర్చారని ఎద్దేవా చేశారు. ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చింది కెసిఆర్ కుటుంబ పాలన కొరకు కాదు 1200 మంది విద్యార్థులు బలిదానం చేసుకుంటే వచ్చిన తెలంగాణను కెసిఆర్ కుటుంబ పాలనకే పరిమితం చేశారు. అలాగే కాళేశ్వరం పేరుతో 1లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రజల సొమ్ము దోచుకున్నారని అలంపూర్ నియోజకవర్గానికి కుర్చీ వేసుకుని నీళ్ల పారిస్తామని జులకల్, వల్లూరు, మల్లమ్మకుంట, 3 రిజర్వాయర్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారని అందుకే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. శాంతినగర్‌లో జరిగిన బిజెపి విజయసంకల్ప సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మున్సిపాలిటీ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయండి

**ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎక్కడ ఇబ్బందులు రావద్దు : మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్**



లెక్కింపు కేంద్రంలో ఏర్పాటును పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు27 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలలో భాగంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్‌లో ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన బారికేడింగ్, టేబుళ్లు, అదేవిధంగా కౌంటింగ్ కేంద్రంవెలుపల నుండి లోపలికి అభ్యర్థులు, వారి ఏజెంట్లు కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వచ్చేందుకు చేసిన ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇంకా ఏమైనా పనులుమిగిలిపోయినట్లయితే తక్షణమే పూర్తి చేయాల్సిందిగాఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ రాజ్‌ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌నరెందర్‌రెడ్డి, డిప్యూటి ఇంజనీర్ విష్ణు ఉన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి

- మూడో తేది బీఆర్ఎస్ హస్తికలు కృష్ణలో కలపాల్సిందే
- భూత్పూర్‌లో తీన్మార్ మల్లన్న



భూత్పూర్‌లో ప్రసంగిస్తున్న తీన్మార్ మల్లన్న

**భూత్పూర్, నవంబర్27, ప్రభాతవార్త:** తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, డిసెంబర్ మూడో తేదీన బీఆర్ఎస్ హస్తికలను కృష్ణానదిలో కలిపేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, రాజకీయ విశ్లేషకుడు తీన్మార్ మల్లన్న ఎద్దేవా చేశారు. సోమవారం రాత్రి భూత్పూర్ జాతీయ రహదారి-44లో కాంగ్రెస్ నిర్వహించిన రోడ్‌షోలో మల్లన్న పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఊరూరా తరలివస్తున్న అశేష జనాల్ని, యువతను చూస్తుంటే ఇది ప్రచారంలా లేదని కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలా కన్పిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారం చేపట్టిన మరుక్షణమే అమలు చేస్తారని, తీన్మార్ మల్లన్న దగ్గరుండి అమలు చేయిస్తారని హామి ఇచ్చారు. గడచిన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, ఇక్కడి ఎమ్మెల్యే దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విమర్శించారు. తాను పర్యటించిన ప్రతీచోట కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ముఖ్యంగాయువకులు తండోపతండాలుగాహాజరౌతున్నారని, ఇది కాంగ్రెస్ విజయానికి నాంధి అని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయఢంకా మోగించేది ఖాయమని మల్లన్న జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్), రాష్ట్ర నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జైదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

-వాసవీమాత అలయంలో ఘనంగా జ్వాలాతోరణం పూజ



దేవరకద్రలో జ్వాలాతోరణానికి పూజ చేస్తున్న భక్తులు

**దేవరకద్ర, నవంబరు 27 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం రాత్రి కార్తీకపౌర్ణమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మండలంలోని ఆయా గ్రామాలలో కార్తీకపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ కార్తీక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలలో జ్యోతిలను వెలగించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాలలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**వాసవీమాత అలయంలో ఘనంగా జ్వాలాతోరణం పూజ...**

దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం రాత్రి జ్వాలాతోరణం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత ఏడాది వాసవిమాత అలయంలో జ్వాలాతోరణం పూజా వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ముందు పూజల అనంతరం అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో జ్వాలాతోరణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ముగ్గురు వ్యక్తుల సస్పెన్షన్

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రచారం చేసిన ముగ్గురు వ్యక్తులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. నారాయణపేట, దామరగిద్ద మండలం ఆంధ్రప్రభ విలేఖరిగా పని చేస్తున్న నారాయణ ఎన్నికల ప్రచారంలో పాలొని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించి జిల్లా కలెక్టర్ ఆయన అక్రిడిటేషన్ కార్డు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సీఆర్పీ విధులు నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించిన రాములు క్యాతంపల్లిచౌకధరదుకాణం డీలర్‌నారాయణ సస్పెండ్‌చేస్తున్నట్లు తెలిపారు.

## మహబూబ్‌నగర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎన్నికల అధికారుల తనిఖీలు



మహబూబ్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు27 ప్రభాతవార్త:** జిల్లాలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా ఎన్నికల పరిశీలకుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డా కుందన్‌యాదవ్ భగీరథ కాలనీలోని ఆర్ఎస్ బాంలో మద్యం, బీరు తదితర స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. సంబంధిత ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. అనంతరం మహబూబ్‌నగర్, భూత్పూర్ రహదారిలో సాయిబాబా దేవాలయం వద్ద స్టాటస్టిక్స్ సర్వేలెన్సు బృందంతో వాహనాలను తనిఖీ చేశారు.

## ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

**వనపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సం బంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవియం డిస్ట్రి బ్యూషన్, రోసీవింగ్ సెంటర్ల ఏర్పాటు పై సోమ వారం ఉదయం రాష్ట్రప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిట ర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవా ల్సిన చర్యలుపై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ వివరిస్తూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీక్టరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం కంట్రోల్ రూం ఏర్పాటునిబంధనలకు అనుగుణంగా అన్నిఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాట్లు తెలియజేశారు. వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతిరావు నోడల్ అధికారులు తదితరులు వి.సి.లో పాల్గొన్నారు.

## రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త:** రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్లను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్షించారు. సోమవారం వనపర్తి మండపం చిట్యాలలోని వ్యవసాయ మార్కెట్ గోదాములో ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు సెక్టోరియల్ అధి కారులకు, ప్రొసీడింగ్ అధికారులకు. సహాయక ప్రొసీడింగ్ అధికారులకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంట ర్లో కావలసిన ఏర్పాట్లును చెయాలన్నారు. సెంటర్లో బరికెట్ల ఏర్పాటు, విద్యుత్ సరఫర, టేబుల్లు, కౌంటర్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, వాహనాల రవాణా సజావుగా జరగాలన్నారు. ఎన్నికలలో విధు లు నిర్వహిస్తున్న సిబ్బందికి భోజన సదుపాయం ఏర్పాట్లుచేయాలన్నారు. సిబ్బందికి కావలసిన మౌ లిక సదుపాయాలు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా వనపర్తిలో రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# ఆలేరు నియోజకవర్గంలో విజయం ఎవరిదో!

**కాంగ్రెస్ కంచుకోటలో చక్రం తిప్పిన టిడిపి**
**తెలంగాణ ఆవిర్భావం అనంతరం రెండు సార్లు టీఆర్ఎస్ పాగా**

**రాజాపేట ఆలేరు నియోజకవర్గం - ప్రభాతవార్త**

వీర వనిత ఆరుట్ల కమలాదేవి ప్రాతినిధ్యం వహించిన రంగ స్థలం ఆలేరు. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఆలేరు లో కొంతకాలం టిడిపి చక్రం తిప్పితే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వరుసగా రెండుసార్లు బీఆర్ఎస్ పాగా వేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకైక మహిళ ఎమ్మెల్యేగా గొంగిడి సునీత కొనసాగుతువస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత బిడ్డగా భావిస్తూ మూడోసారి కూడా గొంగిడి సునీతను బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దించగా, కాంగ్రెస్ నుండి మొదటి లిస్టులో అభ్యర్థిగా ఎంపికైన బీర్ల ఐలయ్య పోటీలో ఉన్నారు. బీజేపీ నుండి పడాల శ్రీనివాసులు రంగంలో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తు ఉన్నారు. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం 21 మంది అభ్యర్థులుపోటీలో ఉండగా ముగ్గురు అభ్యర్థుల మధ్యనే పోటీ కొనసాగుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ కొనసాగుతోంది. చేరికలు, మందలింపులు, బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ బీఆర్ఎస్‌లో కొనసాగుతూ సునీతకు మద్దతు తెలుపుతుండగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు మద్దతిస్తున్నారు.



జిల్లాలో గల ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఉమ్మడి జిల్లాకు సరిహద్దు నియోజక వర్గంగా ఉన్న ఈ నియోజకవర్గం 2004 ఎన్నికల నాటికి ఎస్సీ రిజర్వ్ స్థానం నుండి జనరల్ కేటగిరిలోకి మారింది. నల్లగొండ, సిద్దిపేట, మేడ్చల్, జనగామ, సూర్యాపేట, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులో ఉన్న ఈ నియోజకవర్గంలో ఆలేరు, యాదగిరిగుట్ట, రాజాపేట, తుర్కపల్లి, మోటకొండూర్, బొమ్మలరామారం, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఉన్నాయి. భౌగోళిక విస్తీర్ణంలోను, ఓటర్ల సంఖ్యాపరంగా ఆలేరు అతిపెద్ద నియోజకవర్గం. 1952 నుండి 2018 వరకు 16 సార్లు జరిగిన ఎన్నికల్లో పీడీఎఫ్ రెండు సార్లు, కాంగ్రెస్ ఐదు సార్లు, టీడీపీ మూడు సార్లు, బీఆర్ఎస్ నాలుగు సార్లు, ఇండిపెండెంట్ ఒకసారి విజయం సాధించారు. విలక్షణమైన, వివక్షతతో కూడిన తీర్పు నివ్వడంలో ఇక్కడి ఓటర్లది ప్రతిసారి ప్రత్యేకత ఉంటుంది. నియోజకవర్గంలో 2023 నాటికి 2,27,738 మంది ఓటర్లు కాగా, ఇందులో 1,14,388 మంది పురుషులు, 1,13,332 మంది మహిళలు, ఇతరులు 18 మంది నమోదయ్యారు. 2018 నాటికి మొత్తం ఓట్లు 2,06,389 కాగా ఇందులో పురుషులు 1,03,926, స్త్రీలు 1,02,444, ఇతరులు 19 మంది ఉన్నారు. 2014 నాటికి మొత్తం ఓట్లు 1,99,203, స్త్రీలు, 1,00,516, పురుషులు 98,675, ఇతరులు 12 మంది ఉన్నారు.

**నియోజకవర్గ చరిత్ర**

1952లో ఏర్పాటైన నియోజకవర్గం జనరల్ కేటగిరి నుండి 1978లో ఎస్సీ రిజర్వ్ అనంతరం ఈ నియోజకవర్గం 2009లో జనరల్ కేటగిరిలోకి మార్పబడింది. రిజర్వ్ నియోజకవర్గంగా ఉన్నప్పుడు ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, తుర్కపల్లి మండలాలు పూర్తిగా భువనగిరి, బొమ్మలరామారం, వలిగొండ, గుండాల మండలాలు పాక్షికంగా ఈ నియోజక వర్గంలో ఉండేవి. నియోజకవర్గాల పునర్విభజన సమయంలో పూర్తిగా నియోజకవర్గం నుండి గుండాల, ఆత్మకూరు మండలాలు భువనగిరి నియోజక వర్గంలో ఉన్న బొమ్మలరామారం, వలిగొండలోని గ్రామాలు ఆలేరులో కలిపారు. భువనగిరిలోని గ్రామాలు ఈ నియోజకవర్గంలోకే వెళ్లాయి.

**ప్రత్యేకతను నిలుపుకున్న నియోజకవర్గం**

ఆలేరు నియోజకవర్గం పూర్తిగా ప్రత్యేక పరిస్థితులను కలిగిన నియోజకవర్గం. చారిత్రక ఆలయాల సంపద, తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యం ఇక్కడి ప్రత్యేకత. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం కొలనుపాక జైన దేవాలయం, శ్రీసోమేశ్వరాలయం దేవాలయాలు ఇక్కడి ప్రత్యేకత. నిజాం గుండెల్లో నిద్దుర పోయిన తెలంగాణ సాయుధ పోరాట సేనానులు ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి దంపతులు, రేణికుంట రామిరెడ్డి, కుర్రాం రామిరెడ్డి మరెందరో వీరులగన్న భూమి ఆలేరు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆరు సార్లు ఎమ్మెల్యే విజయం సాధించిన మోత్కుపల్లి నర్సింహులు ఈ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించారు. పాడిపంటలకు నెలవు. పాడి పంటలకు ఆలేరు నియోజకవర్గం ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆయకట్టు రైతులతో సమానంగా వరిధాన్యం పండించే రైతులు ఇక్కడే ఉన్నారు. పత్తి పంట సాగు జిల్లాలో అత్యధికంగా జరుగుతోంది. దేవాదుల, బునాదిగాని కాలువాలతో పాటు రైతులు బోరు బావులు, విద్యుత్ పై ఆధారపడి సాగు చేస్తున్నారు. పాడి పరిశ్రమ, నేత, గీత, వృత్తులు ప్రధానం.



ఇక్కడి నుండి పనుల కోసం హైద్రాబాద్ వెళ్ళే వారి సంఖ్య అధికం. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన కాళేశ్వరం ప్రాజెక్టులో గంధమల్ల రిజర్వాయర్ పూర్తి అయితే నియోజకవర్గంలోని రైతాంగానికి సాగు నీటికి డోకా ఉండదు.

**ఎమ్మెల్యేలుగా ఆరుట్ల దంపతులు**

తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఆరుట్ల దంపతులు ముందుండి నడిపించారు. సాయుధ పోరాట నేపథ్యం ఉన్న వీరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో భార్యాభర్తలిద్దరిని ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నారు. ఆరుట్ల కమలాదేవి ఆలేరు నుండి మూడు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. ఈమె భర్త ఆరుట్ల రామచంద్రారెడ్డి మెదక్ జిల్లా రామాయంపేట, భువనగిరి నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. మోత్కూపల్లి నర్సింహులు ఈ నియోజకవర్గంలో వరుసగా 5 సార్లు గెలు పొందారు. తెలుగుదేశం ఆవిర్భావంతో తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలిచిన మోత్కుపల్లి ఎన్‌టీఆర్ మంత్రి వర్గంలో గనుల, భూగర్భజల వనరులు, సాంఘిక సంక్షేమ, విద్యుత్, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇండిపెండెంట్‌గా కాంగ్రెస్ నుండి ఒకసారి పోటీ చేసి విజయం సాదించారు.



**మహిళా ఎమ్మెల్యేలను ఆదరించిన ఆలేరు**

ఆలేరులో ఐదు సార్లు మహిళా ఎమ్మెల్యేలను గెలిపించిన ఓటర్లు తీర్పు చారిత్రాత్మకం. 25సంవత్సరాలు ఆలేరుకు మహిళా ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారు. తొలిసారి ఎన్నికల్లో 1952 నుండి వరుసగా మూడు సార్లు ఆరుట్ల కమలాదేవిని గెలిపించారు. మళ్లీ 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి గొంగిడి సునీతను గెలిపించారు. ఎస్సీ రిజర్వ్ స్థానంలో ఐదు సార్లు మోత్కుపల్లి నర్సింహులును, రెండు సార్లు డా.కే.నగేష్‌ను గెలిపించారు. చల్లూరు పోషయ్య, బూడిద భిక్షమయ్యగౌడ్‌లను ఒక్కోసారి గెలిపించిన ప్రజలు, పొన్నారెడ్డి రెండు సార్లు గెలిపించారు. గత 2014 సంవత్సరంలో టీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతకు 91, 737 ఓట్లు రాగా సమీప అభ్యర్థి కాగ్రెస్ పార్టీకి చెందిన బూడిద భిక్షమయ్య గౌడ్‌కు 60,260 ఓట్లు వచ్చాయి. దీంతో 31, 477 ఓట్ల మెజార్టీతో గొంగిడి సునీత గెలుపొందింది. 2018 సంవత్సరంలో టీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతకు 94,870 ఓట్లు రాగా సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన బూడిద భిక్షమయ్యగౌడ్‌కు 61,784ఓట్లు వచ్చాయి. దీంతో 33,086 మెజార్టీతో గొంగిడి సునీత గెలుపొందారు. 2023 సంవత్సరం ఎన్నికల జాబితాను అధికారులు విడుదల చేసిన ప్రకారం నియోజకవర్గంలో 8 గంటలాలతో 309 బూతులు ఉండగా 2,33,266 ఓట్లు ఉండగా పరుషులు 1,16,708 ఓట్లు, మహిళలు 1,16,539 ఓట్లు, ఇతరులు 19 ఓట్లు ఉన్నాయి. కాగా ప్రభుత్వ పథకాలు, స్థానిక సమస్యలు, వర్గాలు, కులాలు, ప్రాంతాలు, వ్యక్తిగత విషయాలు ఇతర అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపనున్నాయి.

| | | |
|---|---|---|
| 1.ఆరుట్ల కమలాదేవి | పీడీఎఫ్ | 1952 |
| 2.ఆరుట్ల కమలాదేవి | పీడీఎఫ్ | 1957 |
| 3.ఆరుట్ల కమలాదేవి | సీపీఐ | 1962 |
| 4.అనిరెడ్డి పున్నారెడ్డి | కాంగ్రెస్ | 1967 |
| 5.అనిరెడ్డి పున్నారెడ్డి | కాంగ్రెస్ | 1972 |
| ఎస్సీ రిజర్వ్ | | |
| 6.చల్లూరు పోచయ్య | కాంగ్రెస్ | 1978 |
| 7.మోత్కూపల్లి నర్సింహులు | టీడీపీ | 1983 |
| 8.మోత్కూపల్లి నర్సింహులు | టీడీపీ | 1985 |
| 9.మోత్కూపల్లి నర్సింహులు | ఇండి | 1989 |
| 10.మోత్కూపల్లి నర్సింహులు | టీడీపీ | 1994 |
| 11.మోత్కూపల్లి నర్సింహులు | కాంగ్రెస్ | 1999 |
| 12.డా.కే.నగేష్ | టీఆర్ఎస్ | 2004 |
| 13.డా.కే.నగేష్ | టీఆర్ఎస్ | 2008 |
| 14.బూడిద భిక్షమయ్యగౌడ్ | కాంగ్రెస్ | 2009 |
| 15.గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి | టీఆర్ఎస్ | 2014 |
| 16. గొంగడి సునీతా మహేందర్‌రెడ్డి | టిఆర్ఎస్ | 2018 |

# రాజధాని ఢిల్లీని మరిపిస్తున్న హైదరాబాద్

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఒక్కసారిగా హైదరాబాద్ వివిఐపిల తాకిడితో సతమతం అవుతోంది. తెలంగాణ ఎన్నికల పోలింగ్ సమీపించడం, ఇతర రాష్ట్రాల్లో పోలింగ్ ముగియడంతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అగ్ర నేతలు ఢిల్లీ నుంచి తెలంగాణకు తరలివస్తున్నారు. దేశ ప్రధాన మంత్రి నరేందర్ మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, గడ్కరీ, కిషన్‌రెడ్డి, యుపి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌దాస్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు అనేక మంది నేతలు తెలంగాణకు తరలివచ్చారు. విఐపిలు అందరూ హైదరాబాద్ కేంద్రంగా చేసుకుని జిల్లాలకు వెళ్లి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు నేతలు ప్రచారం కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్లు ఏర్పాటు చేసుకున్నారు. దీనితో బేగంపేట విమానాశ్రయం బిజీబిజీగా మారింది. ఉదయం ఇక్కడ నుంచి బయలుదేరి ప్రచారం ముగించుకుని మళ్లీ తిరిగి ఇక్కడకు వస్తున్నారు. మధ్యలో వాతావరణం సహకరించకపోవడంతో ఒకటి రెండు రోజులు హెలికాప్టర్ల ప్రయాణీకునికి అనుమతిరాలేదు. దీనితో నేతలు హడావిడిగా రోడ్డుమార్గాన సభలకు హాజరు కావడానికి వెళ్లారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి ఎన్నికల ప్రచారానికి అన్ని పార్టీలు కలిపి సుమారు ఏడెనిమిది హెలికాప్టర్లను ఉపయోగించారు. ఢిల్లీ నుంచి ఇక్కడకు రావడానికి ప్రైవేటు విమానాలను ఉపయోగించుకున్నారు. ఈసారి ఎన్నికల గెలుపోటములు అంతుచిక్కనిదిగా ఉండటంతో అన్ని పార్టీలనేతలు తెలంగాణ ఎన్నికలపై దృష్టిసారించారు. రెండు విడతలు బిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఎదురయ్యే వ్యతిరేకతను ఉపయోగించుకుని అధికారంలోకి రావాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలుతీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నాయి. అయితే ఢిల్లీనుంచి వచ్చిన పార్టీలు మనపై అధిపత్యం చెలాయించడం తెలంగాణప్రజలు సహకరించరన్న సెంటిమెంట్ కోణంతో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోంది. మొత్తం మీద తెలంగాణ ఎన్నికలుఅన్ని పార్టీల అధినేతలను రాష్ట్రంలో పర్యటించే విధంగా చేసింది. ఈ నెల 30న పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్‌మూడవ తేదీనజరిగేఓట్ల లెక్కింపులో అభ్యర్థుల జాతకాలు వెల్లడైతాయి.

**ప్రధాని సహా కేంద్రమంత్రులు మకాం**
**కర్ణాటక నుంచి వివిఐపిల రాక**
**కాంగ్రెస్ అగ్రనేతల పర్యటనలు**




# ఇంద్రపురి పట్టుకోసం

## హోరాహోరీగా త్రిముఖ పోటీ

**హైదరాబాద్- నవంబర్ 25 ప్రభాతవార్త**

నిజామాబాద్ పట్టణం పూర్వకాలం ఇంద్రపురిగా పిలుచుకునేవారు. ముస్లిం రాజుల ఆధిపత్యంలో ఇంద్రపురి పేరును నిజామాబాద్‌గా మార్చారు. నిజామాబాద్‌ను అక్కడి పూర్వీకులు ఇప్పటికి ఇందూరుగానే పిలుస్తూ వుంటారు. నిజామా బాద్ అర్బన్ నియోజకవర్గం 2009 సంవత్సరం శాసనసభ నియోజక వర్గాల పునర్వ్యవస్థీ కరణలో భాగంగా నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్‌గా విభజించబడ్డాయి. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 60 డివిజన్లు వుంటాయి. పూర్తి నిజామాబాద్ నగరం విస్తరించి ఈ నియోజకవర్గం వుంటుంది. 1952లో నియోజకవర్గం ఏర్పాటైంది. ఇప్పటికి 16సార్లు ఈ సెగ్మంట్లలో ఎన్నికలు జరిగితే ఆరుసార్లు కాంగ్రెస్ మూడు సార్లు స్వతంత్రులు, మరో మూడు సార్లు టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. రెండు సార్లు బిజెపి అభ్యర్థి విజయం సాధించారు. రెండుసార్లు టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఐదులక్షల జనాభా వుంటుంది. 2లక్షల 86వేల మంది ఓటర్లు ఈ నియోజకవర్గంలో ఉన్నారు. ఇక్కడ మహిళా ఓటర్లు అధికంగావున్నారు. లక్షా 47వేలమంది మహిళలు, లక్షా 39వేల మందిపురుష ఓటర్లు వున్నారు. 2005లో నిజామాబాద్‌కు కార్పొరేషన్ హోదా వచ్చింది.సమీపగ్రామాలను కలిపి నిజామాబాద్ అర్బన్ డెవల్‌పెంట్ అథారిటిని ఏర్పాటుచేశారు. 1974 మాస్టర్ ప్లాన్ వుండటంతో క్రమరహితంగా నగరం విస్తరించి ఉండటంతో వర్షం పడితే నగర ప్రజలు నరకం చవిచూస్తూ వుంటారు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రసమితి పాలనలో ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నగరంలో మౌళిక వసతుల కల్పనకుకృషిచేశారు. అయితే విస్తరించిన నగర పరిమాణంకు నిధులు ఎంత కేటాయించినా అరకొరగానే వున్నాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్ అసంపూర్తిగా వుండి డ్రైనేజి సమస్య మరింత జఠిలం అయింది. కొత్తగా ఇంటిగ్రేడ్ కలెక్టరేట్, ఐటిహబ్, మినిట్యాంక్ బండ్, అర్బన్‌పార్కులు, వైకుంఠదామాలు ఏర్పాటు చేసి నిజామాబాద్‌లో కొంత అభివృద్ధిని చూపగలిగాడు స్థానిక ఎమ్మెల్యే గణేష్ గుప్తా.






**త్రిముఖ పోటీతో ఉత్కంఠత**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. బిఆర్ఎస్ నుంచి మూడో పర్యాయం ఎన్నిక అవడానికి గణేష్ గుప్త కష్టపడుతున్నారు. బిజెపి అభ్యర్థి ధన్‌పాల్ సూర్య నారాయణ తొలిసారి చట్ట సభల్లోకి ప్రవేశించడానికి ప్రయత్నం ముమ్మరంగాచేస్తున్నారు. కామారెడ్డిలో కెసిఆర్ పోటికి నిలవడంతో కాంగ్రెస్ నాయకడు మహ్మద్ షబ్బీర్ అలీ ఇక్కడ నుంచి పోటీ చేయడానికి వలస వచ్చారు. నిజామాబాద్ అర్బన్‌పై ఆశలు పెంచుకున్న స్థానిక నేతలు షబ్బీర్ అలీరాక నీరుగారి పోయారు. మహ్మద్ షబ్బీర్ అలీకి మైనార్టీలలో మంచి పట్టు ఉంది. కాంగ్రెస్ ధర్మపురి సంజయ్, ఆకులలిత తాహెర్ బిన్‌హందాన్ పోటీ చేయాలని ఆశించారు. ప్రస్తుతం 21 మంది నిజామాబాద్ ఎన్నికల బరిలో వున్నారు. మున్నూరు కాపులు, పద్మశాలి, ముస్లిం ఓటర్లు ఈ నియోజకవర్గంలో అత్యధికంగా వుంటారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో హిందు ముస్లిం వివాదాలు తరుచుగా జరుగుతూ వుండేవి.గత పదేళ్లలో ప్రశాంతంగా ఉంది. రెండు వర్గాల ఓటర్లు ఎవరి వర్గంకు వారుఓటు వేసుకొనే ధోరణి ఇక్కడి ఓటర్లలో 2009 తరువాత అధికంగా పెరిగింది. ఇందులో భాగంగా ఎండల లక్ష్మీనారాయణ బిజెపి నుంచి గెలుపొందారు. సాధారణ ఎన్నికలతోపాటు స్థానిక ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థులు రెండవ స్థానంలో నిలవడం దీనికి నిదర్శనం. 1989లో డి.శ్రీనివాస్ మున్నూరుకాపు, ముస్లిం ఓటుతో తొలిసారి విజయం సాధించి అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో కీలకనేతగా అంచెలంచలుగా ఎదిగారు. అయితే 2009లో అనూహ్యంగా ఎండల లక్ష్మీనారాయణ చేతిలో ఓడి పోయారు. ఈ ఓటమి నిజామాబాద్ జిల్లాలోనే కాంగ్రెస్ అస్థిత్వాన్ని బలహీనపరిచింది. బిఆర్ఎస్ బిజెపి పుంజుకోవడానికి కీలకమైన మలుపు తిప్పింది. నిజామాబాద్ అర్బన్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారంముస్లింలు 41శాతం, దళి తులు ఏడు శాతం, గిరిజనలు 2శాతం, బిసిలు 43 శాతం, రెడ్లు, బ్రాహ్మణులు, వైశ్యులు, కమ్మలు ఏడు శాతం వుంటారని అంచనా. బిఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్త 2018లో కాంగ్రెస్ అభ్యర్థి తామేర్ బిన్‌హుందాన్‌ప 25841 ఓట్ల మెజార్టీతో గెలిచి నారు. 2014లో మజ్లీస్ అభ్యర్థిపై 31శాతం ఓట్లతో గణేష్ గెలుపొందారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో 28 కార్పొరేటర్లు బిజెపి గెలుచుకొంది. బిఆర్ఎస్ 13,మజ్లీస్ 16కార్పొరేటర్లు గెలినారు. బిఆర్ఎస్ మజ్లీస్ పొత్తుతో మేయర్‌పీఠం ఎక్కారు.

| నిజామాబాద్ ఓటర్ల | |
|---|---|
| మొత్తం ఓటర్లు : | 2,86,836 |
| మహిళా ఓటర్లు : | 147571 |
| పురుష ఓటర్లు : | 139163 |
| సర్వీసు ఓటర్లు : | 70 |
| ట్రాన్స్‌జెండర్లు : | 32 |




# ఓటు ఒక చోట..సీటు మరో చోట

## సీఎం సహా కీలక నేతలదీ అదే పరిస్థితి

## తమ ఓటు తమకే వేసుకోలేని బడా నాయకులు

**హైదరాబాద్ - ప్రభాతవార్త**

వీరంతా ప్రముఖ నేతలు. గెలుపు దాదాపు ఖరారైన వారు, వేల ఓట్ల మెజార్టీతో గెలిచే వారు, ఇతరులను ఓటు వేయాలని అడిగే ఈ నేతలు విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తమకు, తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రచారం చేసే ఈ నేతలే తమ సొంత ఓటును తమకే వేసుకోలేక పోతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రితో సహా వివిధ పార్టీల బడా నేతలకు ఓటు వేసే అవకాశం కనిపించడం లేదు. ఓటు ఒక చోటా, సీటు మరో చోటాతో ఉండటంతో చాలా మంది సీనియర్ నేతలు తమ ఓటు తామకే వేసుకోలేకపోయే పరిస్థితి ఎదురవుతోంది. వారికి ఓటు ఉన్న స్థానాలకు బయట వేరే స్థానాల్లో పోటీ చేయడం వల్ల ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఇంకో ఆరుగురు మంత్రులదీ ఇదే పరిస్థితి. వీరితో పాటు, బిజెపి అభ్యర్థులు ఈటల రాజేందర్, అరవింద్‌తో సహా కనీసం 59 మంది ముఖ్యనేతలు ఇటువంటి స్థితిలోనే ఉన్నారు. వీరంతా వారు పోటీ చేస్తున్న చోట్ల తమ గుర్తుకు ఓటు వేసుకునే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. సీఎం కేసీఆర్‌కు సిద్ధిపేట్‌లోని చింతమడక గ్రామంలో ఓటు ఉంది. కానీ ఆయన రాష్ట్రంలోని గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేస్తున్నారు. ఈ రెండు స్థానాల్లోనూ ఎక్కడా ఆయనకు ఓటు లేదు. మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు పోటీ చేసేది సిరిసిల్లా అసెంబ్లీ నియోజకవర్గం. అయితే ఓటు మాత్రం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఓటు కొడంగల్ లో ఉండగా, ఆయన కామారెడ్డిలో పోటీ చేస్తున్నారు. అలాగే బిజెపి నేత ఈటల రాజేందర్ హుజూరాబాద్‌లో తన ఓటు ఉండగా, ఈ స్థానంతో పాటు, ఆయన గజ్వేల్ నియోజకవర్గంలోనూ ఎన్నికల బరిలోకి దిగారు. ఇక ధర్మపురి అరవింద్‌కు నిజామాబాద్‌లో ఓటు ఉండగా, ఆయన మాత్రం కోరుట్ల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఓటు అయితే వర్ధనపేట్‌లో ఉండగా, పాలకుర్తి నుండి పోటీ చేస్తున్నారు. మరో మంత్రి మల్లారెడ్డి తన ఓటు సికింద్రాబాద్‌లో ఉండగా, మేడ్చల్ నుండి బరిలో దిగారు. అలాగే మంత్రి శ్రీనివాస యాదవ్‌కు సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ఓటు ఉండగా, సనత్‌నగర్‌లోను, మల్కాగిరిలో రెండు చోట్లా పోటీ చేస్తున్నారు, ఇంకో మంత్రి సబితాఇంద్రారెడ్డికి చేవెళ్లలో ఓటు ఉంది. కానీ ఆమె మహేశ్వరం నుండి ఎన్నికల బరిలోకి దిగారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఖైరాతాబాద్‌లో ఓటు ఉన్నా, జనగామలో పోటీ చేస్తున్నారు, ఎంఐఎం పార్టీ కీలక నేత అక్బరుద్దీనన ఓవైసీకి ఖైరతాబాద్‌లో ఓటు ఉండగా, ఆయన జనగామ, చాంద్రాయణగుట్టలో రెండు చోట్లా పోటీలోకి దిగారు. ఇక కాంగ్రెస్ నేత ఉత్మకుమార్‌రెడ్డికి కోదాడలో ఓటు ఉండగా, హుజూర్‌నగర్ నుండి పోటీ చేస్తున్నారు, మరో నేత కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డికి నకిరేకల్‌లో ఓటు ఉండగా, మునుగోడు నుండి, గడ్డం వివేక్‌కు మంచిర్యాలలో ఓటు ఉండగా, చెన్నూరు నుండి, మధుయాష్కీగౌడ్‌కు నిజామాబాద్‌లో ఓటు ఉండగా, ఎల్బీ నగర్ నుండి పోటీ చేస్తున్నారు. అదేవిధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నుండి పోటీలో ఉండగా, ఆయన ఓటు మాత్రం సత్తుపల్లిలో ఉంది, కొండా సురేఖకు పరకాలలో ఓటు ఉండగా, వరంగల్ ఈస్ట్ నుండి, కడియం శ్రీహరికి వరంగల్ వెస్ట్‌లో ఓటు ఉండగా, స్టేషన్‌ఘనపూర నుండి ఎన్నికల బరిలో నిలబడ్డారు. ఇదే విధంగా పలువురు నేతలకు ఓటు ఒక చోట, పోటీ మరోక చోట చేయడంతో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాలు తక్కువగా ఉండటం విశేషం.




# రాజకీయాల్లో మహిళలు

**హైదరాబాద్-నవంబరు 27 ప్రభాతవార్త**

రాజకీయాల పట్ల మహిళలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. వీరిలో ప్రధానంగా విద్యాధికులే కావడం గమనార్హం. అందుకు తగినట్లుగా రాజకీయ పార్టీలు సైతం మహిళలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యం లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి ప్రధాన పార్టీలు మూడింటి నుండి 33 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యధికంగా బిజెపి, జనసేన కూటమి నుండి 14మంది మహిళలు ఎన్నికల బరిలో దిగారు. వీరిలో 13 మంది బిజెపి నుండి, ఒకరు జనసేన నుండి పోటీ చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ నుండి 11 మంది, బిఆర్ఎస్ నుండి 8 మంది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. వీరందరిలో ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అనుభవంఉన్న వారు కాగా, మరికొందరు కొత్తగా రాజకీయాల్లోకి దిగినవారు ఉన్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానం నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ మహిళలకే టికెట్‌లు ఇచ్చాయి. మరో ఎస్సీ నియోజకవర్గం ములుగులోనూ బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి మహిళా అభ్యర్థులే పోటీలో ఉన్నారు. పోటీల్లో నిలిచిన కొందరు మహిళల గురించి తెలుసుకుంటే ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని జగిత్యాల నియోజకవర్గంలో బిజెపి నుండి పోటీ చేస్తున్న 32 ఏళ్ల డెంటిస్ట్ బోగ శ్రావణికి రాజకీయ నేపథ్యం ఉంది. బిఆర్ఎస్‌లో ఉంటూ జగిత్యాల మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా గెలిచి మున్సిపల్ చైర్‌పర్సన్ అయ్యారు. అయితే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై వివిధ ఆరోపణలు చేస్తూ ఈ ఏడాది ప్రారంభంలో బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరారు. ఈ ఎన్నికల్లో బిజెపి అధిష్టానవర్గం ఆమెకు టికెట్ ఇవ్వడంతో ఎన్నికల బరిలోకి దిగారు. అలాగే గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 40 ఏళ్ల సరిత మైక్రోబయాలజీలో బిఎస్సీ చేశారు. ఇప్పటికే రాజకీయ అనుభవం ఉన్నా, శాసనసభకు పోటీ చేయడం ఇదే తొలిసారి. కొద్ది నెలల కిందట బిఆర్ఎస్‌లో ఉన్న ఆమె గద్వాల జిల్లాలో జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి తొలి ప్రయత్నంలోనే గెలిచి, అనూహ్య పరిణామాల నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అయ్యారు. అయితే ఈ ఎన్నికలకు కొద్ది నెలలకు ముందు జూలైలో కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి టికెట్ దక్కించుకుని పోటీలో నిలిచారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుండి బిఆర్ఎస్ పార్టీ 36 ఏళ్ల లాస్య నందితను పోటీలో నిలిపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే సాయన్న మరణించడంతో ఆయన కుమార్తె లాస్య నందితకు ఉపార్టీ అవకాశం ఇచ్చింది. ఇంతకుముందు ఒకసారి జిహెచ్‌ఎంసి కార్పొరేటర్‌గా గెలవగా, ఇంకో ప్రయత్నంలో ఓటమి పాలయ్యారు. ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్న ఈమె హైదరాబాద్‌లో పుట్టిపెరగడం, కార్పొరేటర్‌గా పనిచేయడంతో నియోజకవర్గంలో చాలా మందికి పరిచితురాలే. ఇదే స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా 43 ఏళ్ల జీవీ వెన్నెల పోటీ చేస్తున్నారు. ఈమె ఇటీవల మరణించిన విప్లవ గాయకుడు గద్దర్ కుమార్తె. పీహెచ్‌డీ చేసి, విద్యా సంస్థను నడుపుతున్న ఈమెకు ప్రత్యక్ష రాజకీయాల్లో అనుభవం లేదు. ప్రత్యక్ష ఎన్నికలోలన పోటీ చేయడం కూడా ఇదే తొలిసారి. అదేవిధంగా సిరిసిల్లలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న 43 ఏళ్ల రాణి రుద్రమ గతంలోనూ ఎన్నికల్లో పోటీ చేశారు. జర్నలిస్ట్‌గా పనిచేసిన ఆమె తదుపరి రాజకీయాల్లోకి వచ్చి, యువ తెలంగాణ అనే పార్టీని ఏర్పాటు చేశారు. తదుపరి బిజెపి పట్ల ఆకర్షితురాలై అందులో చేరారు. ఎంసిఎ, ఎంసీజే చేసిన ఈమె ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ములుగు ఎస్టీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మావోయిస్ట్ నేపథ్యం కలిగిన ధనసరి అనసూయ (సీతక్క)పై బిఆర్ఎస్ తరపున నాగ్యజ్యోతి పోటీ చేస్తోంది. ఈమె తల్లిదండ్రులు ఇద్దరూ మావోయిస్ట్ పార్టీలో పనిచేశారు. ఎమ్మెసీ బోటనీ చేసిన ఈమె 2019లో తొలిసారి సర్పంచిగా గెలిచి రాజకీయాల్లో అడుగుపెట్టిన జ్యోతి తాడ్వాయి జెడ్పీటీసీగా, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. తుపరి అక్కడ జెడ్పీ చైర్మన్ మృతి చెందడంతో ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ సనత్‌నగర్ నుండి మంత్రి శ్రీనివాసయాదవ్‌పై కాంగ్రెస్ అభ్యర్థిగా 52 ఏళ్ల కోట నీలిమ పోటీలో ఉన్నారు. పొలిటికల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసిన నీలిమ చాలా కాలంగా పార్టీలో పని చేస్తున్నారు. పాలకుర్తి నుండి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేస్తున్న 26 ఏళ్ల మామిడాల యశస్విరెడ్డి బిటెక్ చేశారు. రాజకీయ అనుభవం లేకపోయినా తొలిసారి ఎన్నికల బరిలో ఉన్నారు. ఈమె భర్త అమెరికాలో ఉంటున్నారు. కాగా భూపాలపల్లి నుండి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న 42 ఏళ్ల చందుపట్ల కీర్తిరెడ్డి కుటుంబం సుదర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్నారు. ఫిజియో థెరపీలో బ్యాచిలర్స్ డిగ్రీ చేసిన కీర్తిరెడ్డి 2018 ఎన్నికల్లో బిజెపి నుండి ఇక్కడ పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ పొడిగింపు?

## సజావుగా సాగిన బందీల విడుదల



**జెరూసలేం, నవంబరు 27:** హమాస్-ఇజ్రాయెల్ మధ్య మరికొంత కాలం కాల్పుల విరమణ కొనసాగే అవకాశాలున్నాయి. ఆదివారంరాత్రి హమాస్ నుంచి కాల్పుల విరమణ పొడిగింపు ప్రతిపాదన రాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా కొంత సానుకూలంగానే స్పందించారు. తొలుత అంగీకరించిన నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కాలాన్ని మరింత పొడిగించాలని ఆదివారం రాత్రి హమాస్ కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. తాత్కాలిక కాల్పుల విరమణ మరికొంతకాలం పొడిగించాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న మరింత మంది పాలస్తీనీయులను విడిపించడం కోసం దీనిని కోరుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే కుదుర్చుకున్న సంధి గడువు సోమవారం రాత్రితో ముగియనున్నది. ఇప్పటికే ఖతార్, పశ్చిమ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అక్టోబరు 7న హమాస్ కిడ్నాప్ చేసిన వారిలో దాదాపు 50 మంది మహిళలు, పిల్లలను వదిలిపెట్టగా ఇక ఇజ్రాయెల్ జైళ్లలోని 150 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాల్సి ఉంది. కాగా ఆదివారంనాటికి 39 మందిని హమాస్, 117 మంది ఇజ్రాయెల్ విడుదల చేసినట్టయింది. ఇక ఈ ఒప్పందాన్ని మరికొంత కాలం కొనసాగించాలంటే హమాస్ ప్రతిరోజు 10 ఇజ్రాయెలీలను విడిచిపెట్టాల్సి ఉంది. ప్రతి ఒక్క బందీకి బదులుగా ముగ్గురు పాలస్తీనా వాస్తులను ఇజ్రాయెల్ విడిచిపెట్టాల్సి ఉంటుంది.

అంతకుముందు హమాస్ ప్రతినిధి ఒకరు ఓ ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ తమ గ్రూపు కాల్పుల విరమణను మరో రెండు నుంచి నాలుగు రోజులు పొడిగించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన హమాస్ మరో 40 మంది వరకు బందీలను విడుదల చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఇటీవల మాట్లాడుతూ సంధి కొనసాగడం, ఆగిపోవడం అనేది కేవలం హమాస్‌పై ఆధారపడి ఉందని ఇజ్రాయెల్‌పై కాదని పేర్కొన్నారు. ఈ సంధితో హమాస్ బలపడుతుందని తెలిసినా కానీ, బందీల సురక్షిత కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారని పేర్కొన్నారు. మరోవైపు హమాస్ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ విడియో సందేశం విడుదల చేశారు. తాను సంధి పొడిగింపునకు సానుకూలంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు వెల్లడించానని తెలిపారు. ఒక్కసారి సంధి ముగిశాక ఐడిఎఫ్ భూతల ఆపరేషన్ పునఃప్రారంభమవుతుందన్నారు. ఇక హమాస్‌ను గాజాలో నామరూపాల్లేకుండా చేస్తామని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము విజయం సాధిస్తామన్నారు.

# స్టూడెంట్ వీసాకు అమెరికా కొత్త నిబంధనలు

## దరఖాస్తుల దుర్వినియోగాన్ని అరికట్టడానికే మార్పులు




**న్యూఢిల్లీ, నవంబరు 27:** అమెరికాలో చదువులకు వీసా కోసం దరఖాస్తు చేసుకునే భారత విద్యార్థులకు ముఖ్య గమనిక. విద్యార్థి వీసాల దరఖాస్తులకు యుఎస్ ఎంబసీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ మార్పులు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఎఫ్, ఎం, జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ మార్పులను గుర్తుంచుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ వీసాల అకడెమిక్, ఒకేషనల్, ఎక్స్ఛేంజ్ స్టూడెంట్స్ కోసం జారీ చేస్తుంటారు. వీసా దరఖాస్తుల్లో మోసాలు, అపాయింట్‌మెంట్ సిస్టమ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యుఎస్ ఎంబసీ తెలిపింది.

**కొత్త నిబంధనలు ఇలా..** ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ క్రియేషన్, వీసా అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకునేప్పుడు సొంత పాస్‌పోర్టు సమాచారాన్నే వినియోగించాలి. తప్పుడు పాస్‌పోర్టు నంబరు ఇస్తే ఆ దరఖాస్తులను వీసా అప్లికేషన్ సెంటర్ల వద్ద తిరస్కరిస్తారు. అలాంటి వారి అపాయింట్‌మెంట్లను రద్దు చేస్తారు. వారు వీసా ఫీజులను కూడా కోల్పోవాల్సి ఉంటుంది. తప్పుడు పాస్‌పోర్టు నంబరుతో ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్నవారు మళ్లీ సరైన నంబరుతో కొత్త ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలి. అప్పుడు అపాయింట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. ఇందుకోసం మళ్లీ వీసా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. పాత పాస్‌పోర్టు పోవడం లేదా చోరీకి గురైతే కొత్త పాస్‌పోర్టు తీసుకున్నవారు, కొత్తగా పాస్‌పోర్టును పునరుద్ధరించుకున్న వారు పాత పాస్‌పోర్టుకు సంబంధించిన ఫొటోకాపీ లేదా ఇతర డాక్యుమెంటేషన్లను అందించాలి. అప్పుడే వారి అపాయింట్‌మెంట్‌ను ప్రాసెస్ చేసేందుకు అనుమతి లభిస్తుంది.

ఎఫ్, ఎం వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ ధ్రువీకరించిన స్కూల్ లేదా ప్రోగ్రామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇక జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా విదేశాంగశాఖ అనుమతి ఉన్న సంస్థ నుంచి స్పాన్సర్‌షిప్‌ను పొందాలి. స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్న విద్యార్థులు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం సూచించింది. ఈ యేడాది అమెరికా ఎంబసీ రికార్డు స్థాయిలో భారతీయుల వీసాలను ప్రాసెస్ చేసిన విషయం తెలిసిందే.

# లెస్బోస్ ద్వీపం సమీపంలో మునిగిపోయిన కార్గోషిప్

## 14 మంది గల్లంతు



**ఇస్తాంబుల్, నవంబరు 27:** 'టైటానిక్' సినిమాలో ఆ భారీ నౌక ఎలా మునిగిందో అందరూ చూసే ఉంటారు. అది ఒక మంచుకొండను ఢీకొని సముద్రంలో మునిగింది. సరిగ్గా అలాంటి సీన్ మరోసారి పునరావృతమైంది. కాకపోతే ఇక్కడ మునిగింది కార్గో షిప్. అప్పటివరకూ తన ప్రయాణాన్ని సజావుగా కొనసాగించిన ఆ నౌక ఒక్కసారిగా బోల్తా పడి మునిగిపోయింది. బలమైన ఈదురు గాలుల కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు తేలింది. లెస్బోస్ ద్వీపం సమీపంలో ఈ ఘటన జరిగింది. ఆ వివరాల్లోకి వెళితే ఉప్పుతో లోడ్ చేయబడిన ఈ కార్గో షిప్ ఈజిప్ట్‌లోని దేఖీలా నుంచి ఇస్తాంబుల్‌కు బయలుదేరింది. ఇది ప్రభుత్వానికి చెందిన ఓడ. ఇందులో మొత్తం 14 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఇద్దరు సిరియన్ పౌరులు, నలుగురు భారతీయులు, ఎనిమిది మంది ఈజిప్షియన్లు ఉన్నారు. ఈ నౌక ఎక్కడైతే మునిగిందో అక్కడ ఈదురు గాలుల వేగం 'బ్యూఫోర్టు స్కేల్‌లో' 9-10కి చేరుకోవడంతో శనివారమే గ్రీస్‌లోని అనేక ప్రాంతాల్లో నౌకలు పోర్టులకే పోర్టులకే పరిమితమయ్యాయి. కానీ ఈ కార్గోషిప్ మాత్రం వాతావరణ పరిస్థితుల్ని లెక్క చేయకుండా తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున లెస్‌బోస్‌కు నైరుతి దిశలో 4.5 నాటికల్ మైళ్ల (8.3 కి.మీ.) దిగువకు ఈ కార్గో షిప్ పడిపోయింది. దీంతో అందులోని 14 మంది సిబ్బంది గల్లంతయ్యారు.

ఈ కార్గోషిప్ మునిగిన విషయం తెలిసి ఐదు కార్గోషిప్‌లు,మూడు కోస్ట్‌గార్డ్ నౌకలు, వైమానిక దళం, నేవీ హెలికాప్టర్‌లతోపాటు నేవీ ఫ్రిగేట్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఇదిలా ఉండగా ఆలివర్ తుఫాన్ అడ్రియాటిక్ సముద్రం నుంచి గ్రీస్‌వైపు కదులుతున్నందున వాతావరణ శాఖ 'పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని' శనివారమే హెచ్చరికలు జారీ చేసింది. బహుశా ఈ హెచ్చరికల్ని సీరియస్‌గా తీసుకొని ఉంటే.. ఆ కార్గో షిప్ మునిగిపోకుండా సురక్షింతంగా ఉండేది.

# సాయుధ తిరుగుబాటు అంచున సియారా లియోన్

## దేశవ్యాప్తంగా కర్ఫ్యూ..!



**సియేర్రా లియోన్,నవంబరు 27 :** మరో ఆఫ్రికా దేశం సాయుధ తిరుగుబాటు అంచుకు చేరింది. ఆదివారం సియర్రా లియోన్‌లో అరాచకం చోటు చేసుకుంది. ఇప్పటికే తిరుగుబాట్లతో సతమతమవుతున్న ఆఫ్రికా ఖండం ఇప్పుడు మరో ప్రభుత్వం కూల్చివేతను చవిచూసేందుకు సిద్ధమైంది. తాజాగా సియారా లియోన్ ఆదివారం గుర్తుతెలియని సాయుధులు మిలటరీ బ్యారక్స్‌పై దాడి చేసి ఆయధాలను అపహరించారు. అంతేకాదు. పలు జైళ్లపై దాడులు చేసి భారీ సంఖ్యలో ఖైదీలను విడిపించుకుంటూన్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని సివిక్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధ్రువీకరించారు. సాయుధులు ఫ్రీ టౌన్ పడెంబా రోడ్‌లోని జైలును కూడా బద్దలు కొట్టారని వెల్లడించారు. 'ఈ పరిస్థితిని తప్పించేందుకు మా దళాలు ఎదురు దాడులు చేస్తున్నాయి. సాయుధులు కొందరు ఖైదీలను అదుపులోకి తీసుకుంటుండగా మిగిలిన వారిని వదిలేస్తున్నారు' అని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈపరిణామాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షుడు జులియస్ మాదా బయో ఈ ఘటనలను బ్యారెక్స్ వద్ద భద్రతా ఉల్లంఘనలుగా అభివర్ణించారు. గుర్తుతెలియని దుండగులు సైనిక ఆయుధాగారాన్ని స్వాధీనం చేసుకోవడానికి యత్నించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పశ్చిమాఫ్రికా ఆర్థిక సమూహం ఆందోళన వ్యక్తం చేసింది. 'సియోర్రా లియోన్‌లో ఆయుధగారాన్ని ఆక్రమించుకుని శాంతిని భగ్నం చేయడానికి యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. అక్కడి ప్రభుత్వంలో రాజ్యాంగవ్యతిరేకంగా జరిగే ఏ మార్పును మేము సహించ్చం' అని పేర్కొంది. మరోవైపు దేశ సైనికులు భారీ ఆయుధాలతో ఫ్రీ టౌన్ నగరానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలు వెలువరించాయి. దాడి చేసిన వారిలో చాలా మందిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు ఆ దేశధ్యక్షుడు ప్రకటించారు. ఆఫ్రికాలోని సాహిల్ ప్రాంతంలో ఇప్పటికే బుర్కినా ఫాసో, మాలి, చాడ్, సూడాన్ సైనిక పాలనలోకి జారిపోయారు. ఇటీవల నైగర్ పూర్తిగా సైనిక పాలకుల చేతిలోకి వెళ్లిపోయింది. ఇక ఈ ఏడాది జూన్‌లో సియర్రా లియోన్‌లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు బయో తిరిగి ఎన్నికయ్యారు.

ఈఎన్నికలో పారదర్శకత లోపించింది. అంతర్జాతీయ పరిశీలకు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక అమె రికా, ఐరాపా సమాఖ్య, తిరుగుబాట్లు జరిగే కొద్ది రష్యా, వాగ్నర్ గ్రూపు ప్రాబల్యం గణీయంగా పెరుగుతోంది. పశ్చిమ దేశాల ఆందోళనకు ఇదే ప్రధమ కారణం.

# సరిహద్దుల్లో టెన్షన్.. సైన్యాన్ని దించిన కిమ్!



**ప్యాంగాంగ్,నవంబరు 27 :** ఉత్తర కొరియా తన సరిహద్దుల్లో గస్తీ కేంద్రాలను పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ కొరియా ఆరోపించింది. ఉత్తర కొరియా తన నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టిన వేళ ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. 2018నాటి ఓ ఒప్పందం ప్రకారం సరిహద్దులో తొలగించిన గస్తీ కేంద్రాలను ఉత్తర కొరియా పునరుద్ధరిస్తున్నట్లు సియోల్ ఆరోపించింది. సైన్యంతోపాటు భారీ ఎత్తున ఆయుధాలనూ మోహరించినట్లు పేర్కొంది. సైనిక ఘర్షణలను తగ్గించేందుకు గాను 2018 నాటి ఓ ఒప్పందం ప్రకారం ఇరుదేశాలు గతంలో తమ సరిహద్దుల్లో 11 చొప్పునో గార్డు పోస్టులను తొలగించాయి. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా 2018 నాటి ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపేస్తున్నట్లు దక్షిణ కొరియా ఇటీవల ప్రకటించింది. దీన్ని కనీసం రక్షణ చర్యగా పేర్కొంటూ తమ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని నోఫ్లై జోన్‌లో ఎగురుతాయని తెలిపింది. దీన్ని ఉత్తర కొరియా తప్పుపట్టింది. ఇకపై ఆ ఒప్పందానికి తామూ కట్టుబడి ఉండబోమని తెలిపింది. ఈ క్రమంలో సరిహద్దుల్లో గస్తీ కేంద్రాల పునరుద్ధరణ, కందకాల నిర్మాణం వంటి పనులను గుర్తించినట్లు ద.కొరియా సైన్యం మీడియాకు తెలిపింది. ఉత్తర కొరియా అక్కడ సైన్యాన్ని, భారీ ఆయుధాలను మోహరించినట్లు గుర్తించినట్లు చెప్పింది. ఈ పరిణామల నడుమ సరిహద్దుల్లో ఉత్తర కొరియా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు అధ్యక్షకార్యాలయం తెలిపింది. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగాన్ని దోఇన కొరియా, అమెరికా తదితరదేశాలు తీవ్రంగా ఖండించిన విషయం తెలుసిందే. దీన్ని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు.



# గుజరాత్‌లో వడగండ్ల వాన..పిడుగుపాటుకు 20మంది మృతి

**గాంధీనగర్,నవంబరు 27:** గుజరాత్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పలు చొట్ల పిడుగులుపడి 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అకాల వర్షాలతో గుజరాత్ రాష్ట్రం అతులాకుతలమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చొట్ల ఆదివారం వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. ఇక పలు ప్రాంతాల్లో పిడుగులు పడి 20మంది మృతిచెందినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ అధికారులు సోమవారం వెల్లడించారు. గుజరాత్ మొత్తం 252 తాలుకాలో 234చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. సూరత్, సురేంద్రనగర్, ఖేడా, తాపి, భరూచ్‌లో16గంటల్లో రికార్డుస్థాయిలో 50-117మి.మీ వర్షపాతం నమోదైంది. రాజ్‌కోట్, మోర్బీ జిల్లాల్లో కొన్ని వడగండ్లు కురిశాయి. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. సౌరాష్ట్ర ప్రాంతంలో ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. దాహోద్ జిల్లాలో పిడుగు పాటుకు నలుగురు, భరూచ్‌లో ముగ్గురు, తాపిలో ఇద్దరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్, అమ్రేలీ, సూరత్, సురేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పిడుగులు పడి మరో11 మంది మరణించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో పలువురు మృతి చెందడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. అటు రాజస్థాన్, మహారాష్ట్రలోనూ నిన్నటి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య అరేబియా సముద్రంలో తుఫాను ఏర్పడే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో గుజరాత్, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం కూడా వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

# ఉత్తరకాశీ టన్నెల్..31 మీటర్ల వర్టికల్ డ్రిల్లింగ్ పూర్తి

**డెహ్రాడూన్, నవంబర్ 27:** ఉత్తరకాశీలోని సిల్క్యారా సొరంగంలో ప్రస్తుతం నిలువుగా డ్రిల్లింగ్ జరుగుతోంది. ఇప్పటి వరకు 31 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరిగినట్లు అధికారులు చెప్పారు. సుమారు 86 మీటర్ల కింద 41 మంది కార్మికులు చిక్కుకుని ఉన్నారు. ఆ కార్మికులను రక్షించేందుకు వర్టికల్ డ్రిల్లింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. 800, 900 మిల్లిమీటర్లు లేదా 1.2 మీటర్ల వెడల్పు ఉన్న పైప్‌లైన్ వేసేందుకు డ్రిల్లింగ్ జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో వాతావరణం అనుకూలంగా లేదు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు, స్నోఫాల్ ఉంది, నవంబర్ 27వ తేదీన వర్ష సూచన ఉన్నట్లు వెదర్‌శాఖ వార్నింగ్ ఇచ్చింది. దాదాపు 100 గంటల్లో 86 మీటర్ల లోతు డ్రిల్లింగ్ చేయనున్నట్లు రోడ్లశాఖ అదనపు కార్యదర్శి అహ్మద్ తెలిపారు. ఒకవేళ ఎటువంటి ఆటంకం ఎదురుకాకుంటే అనుకున్న సమయానికి డ్రిల్లింగ్ పూర్తి అవుతుందన్నారు. అయితే ఏదో ఒక దశలో మాత్రం డ్రిల్లింగ్ మెషీన్ నీడిల్‌ను మార్చాల్సి ఉంటుందన్నారు. మాన్యువల్ డ్రిల్లింగ్ పైప్‌లో ఏర్పడే శిథిలాల్ని తొలగిచేందుకు ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ ద్వారా తొలగించనున్నారు. భారతీయ ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూపుకు చెందిన ఇంజినీర్ల బృందం డ్రిల్లింగ్ పనులు పర్యవేక్షి స్తుంది. ఈ బృందంలో ఆరు మంది స్పెషలిస్టులు ఉన్నారు.



# గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ సహకారం అవసరం

## సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**హైదరాబాద్, నవంబరు 27ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిని న్యాయం అందించేందుకు గ్లోబల్ సౌత్‌లోని దేశాల మధ్య న్యాయపరంగా సహకారం అవసరమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ)జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. యాక్సెస్ టూ ఎయిడ్ అనే అంశంపై సోమవారం ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సౌత్ దేశాల న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, న్యాయాధికారుల అంతర్జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. జాతీయ న్యాయసేవల సంస్థ, ఇంటర్నేషనల్ లీగల్ ఎయిడ్ ఫౌండేషన్, యూనిసెఫ్, యూఎన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సంయుక్తంగా ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయ సహాయం అందించే విషయంలో గ్లోబల్‌నార్త్ గుత్తాధిపత్యం కనిపిస్తోందన్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు అతీతంగా గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ అవసరాలు విస్తరించేందుకు ఈ సదస్సు తోడ్పడుతుందని చెప్పారు. అందువల్ల ఈ సదస్సు తొలి అడుగుగా చరిత్రాత్మకం కానుందన్నారు. ఈ సదస్సు ద్వారా 69 దేశాల మధ్య న్యాయవ్యవస్థల మధ్య పరస్పర సహకారాన్ని అందించేందుకు తోడ్పడుతుందని చంద్రచూడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు నేను గ్యారంటీ

## మాజీ ఎంపి విజయశాంతి

**మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారు**

**బిసిలకు సీట్లు ఇవ్వరుకాని సిఎంను ఎలా చేస్తారని బిజెపిపై ఫైర్**

**ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో**

**కాంగ్రెస్‌కే ఓటు వేయలని రోడ్‌షోకు వచ్చిన ప్రజలతో అమ్మవారిపై ప్రమాణం చేయించిన విజయశాంతి**



సోమవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యేల నేను గ్యారంటీ అని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో ఆర్డీనేటర్ విజయశాంతి ప్రజలకు హామీనిచ్చారు. అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి తాను గ్యారంటిగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించి రోడ్ షోలో విజయశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కులాలలు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నవారిని ప్రజలు గమనించాలన్నారు. బిసిలకు సీట్లు ఇవ్వని బిజెపి బిసి సిఎం చేస్తామని చెప్పాడం హాస్యస్పదంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు అదోగతి పాలయ్యారని విమర్శించారు. పేదల బ్రతుకులు మార్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్‌కు రెండు సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమర్శించారు. తెలంగాణలో బాగుపడింది కెసిఆర్ కుటుంబం ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రమేనని అన్నారు. కెసిఆర్, మోడీ మధ్య రహస్య ఒప్పందం ఉందని లేకపోతే కవితను లిక్కర్ స్కాంలో ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపిని ఘోరంగా ఓడించాలని ప్రజలకు విజయశాంతి పిలుపునిచ్చారు. **కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఆరు గ్యారంటీలకు తాను గ్యారంటీగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసి మరీ ప్రజలకు హామినిచ్చారు. అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ. 500లకే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, అదేవిదంగా ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5క్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.చేయూత పథకం ద్వార నెలకు రూ.4వేల పింఛన్, ఆరోగ్య శ్రీ ద్వార రూ.10లక్షల వరకు వైద్యం, గృహజ్యోతి పథకం ద్వార ప్రతి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వన్నుట్లు చెప్పారు.రైతు భరోస ద్వార రైతులకు రూ.15వేలు పంట పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం, వరి పంటకు ప్రతి క్వింటాకు రూ.5వందలు బోనస్ ఇవ్వన్నుట్లు చెప్పారు.యువవికాసం పథకం ద్వార విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోస, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు హామీనిచ్చారు. ఇబ్రహీంపట్నంలో రోడ్లన్ని అద్వానంగా ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.మంచిరెడ్డి కిషన్ రెడ్డి భూ బకాసూరుడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్‌రెడ్డి రంగారెడ్డి , విజయశాంతి సమక్షం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మేతరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రోడ్ షోలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి చిలుక మదుసూధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి,మల్‌రెడ్డి రామ్ రెడ్డి, కప్పరి లక్ష్మయ్య, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అకుల ఆనంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 900 అక్రమ అబార్షన్లు చేసిన డాక్టర్ అరెస్ట్



**బెంగళూరు, నవంబర్ 27:** అక్రమరీతిలో అబార్షన్లు చేసిన ఓ డాక్టర్‌ను, ల్యాబ్ టెక్నీషియన్‌ను కర్ణాటక పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్ల నుంచి ఆ డాక్టర్ సుమారు 900 మందికి అక్రమంగా అబార్షన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్ చందన్ బల్లాల్‌తో పాటు టెక్నీషియన్ నిసార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైసూర్ జిల్లాలో ఉన్న ఆసుపత్రిలో పేషెంట్ నుంచి 30 వేలు తీసుకుని అబార్షన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వారమే ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో హాస్పిటల్ మేనేజర్ మీనా, రెసెప్షనిస్ట్ రిజ్మాఖాన్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. అబార్షన్ల రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులు రిలీజ్ చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.